
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, MAHABUBNAGAR, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53 పేజీలు : 10+4 వెల : 6.50


రేపు 'షార్'నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

రూ. 45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

5లో

## ఎంపిగా రాహుల్ గాంధీపై

# అనర్హత వేటు

## లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటన

**పరువు నష్టం కేసులో ముందురోజు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు**

**దానిపై చర్య తీసుకున్న లోక్‌సభ**

**కేరళలోని వాయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్**

**ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రగా అభివర్ణించిన కాంగ్రెస్**

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపై అనర్హతవేటు పడింది. గుజరాత్‌లోని సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష జరిమానా విధిస్తూ ముందురోజు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాహుల్‌పై లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఉత్పల్‌కుమార్‌సింగ్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసారు. క్రిమినల్ పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని పరిశీలించిన అనంతరం ఈనిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారని గుజరాత్‌లోని బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ సూరత్ కోర్టులో దాఖలుచేసిన పరువునష్టంకేసులో కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసిన కోర్టు అప్పీలుకుకూడా అవకాశం కల్పించింది. ఈలోపే లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఈ ఉత్తర్వులు జారీచేయడం పార్టీకి పెద్ద షాక్ తగిలింది. దాదాపునాలుగేళ్ల తర్వాత వెలువరించిన ఈతీర్పుపై ఇపుడు అప్పీలుచేయాల్సి ఉంటుంది. అయితే ఈలోపే వెనువెంటనే అనర్హత వేటు వర్తిస్తుందన్న ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్లను అనుసరించి లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీచేసింది. ≫2



### ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి రోజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** రాహుల్‌గాంధీపై అనర్హత వేటుపై బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పందించారు. రాహుల్‌పై అనర్హత వేటు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని, రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ దురహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్టని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజ్యాంగబద్ద సంస్థలను దుర్విని యోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌ను సైతం తమ హేయమైన చర్యల కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయమని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజాస్వా మ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురిం చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై లోక్‌సభకు రాకుండా అనర్హత వేటు వేయడంతో మోడీ పాలన ఎమర్జెన్సీని మించి పోతుందని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను వేధిం చడం పరిపాటిగా మారిపోయిందని, నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నాయకు లపై అనర్హత వేటువేసి మోడీ పత ≫2



### ఎలాంటి మూల్యం చెల్లించడానికైనా సిద్ధమే: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 24:** పార్లమెంటు సభ్యుడిగా రాహుల్‌పై అనర్హత వేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు స్పందిస్తూ ఎలాంటి పోరాటానికైనా తాను సిద్ధమేనని అన్నారు. భారత ప్రజల కోసమే తాను పోరాడుతున్నానని, ఇందుకు ఎలాంటి మూల్యం చెల్లించేందుకైనా తాను సిద్ధమేనని రాహుల్‌చేసిన ట్వీట్ వైరల్ అయింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోనివాయనాడు స్థానాన్ని కూడా ఖాళీ అయినట్లు ప్రకటించింది. ఎన్నికల సంఘం ఇపుడు ఈస్థానం కోసం ప్రత్యేక ఎన్నికను నిర్వహించేందుకు సిద్ధం అవు తోంది. అంతే కాకుండా రాహుల్ నెల ≫2

## మూడంచెల పోరాటం

### ఎఐసిసి అత్యవసర సమావేశంలో నిర్ణయం

**సమావేశానికి హాజరైన ఖర్గే, సోనియా, ప్రియాంక, చిదంబరం, తదితర అగ్రనేతలు**

**న్యూఢిల్లీ,మార్చి 24:** సూరత్‌కోర్టు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో అనర్హత వేటుకు గురయిన రాహుల్‌గాంధీ భవిష్యత్తు కార్యాచరణకోసం ఎఐసిసి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఎఐసిసి మాజీ అద్యక్షురాలు సోనియా గాంధీతోపాటు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, ఇతర సీనియర్లు పాల్గొన్నారు. రాహుల్ అనర్హతవేటు అప్రజాస్వామికమని ఒపక్క విపక్షాలు సైతం రాహుల్‌కు మద్దతుగా ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌కు ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ నేతలు



### మాది ప్రజాస్వామ్యంకోసం రక్తం ధారపోసిన కుటుంబం: ప్రియాంక

**న్యూఢిల్లీ, మార్చి 24:** వాయనాడు ఎంపి లోక్‌సభ సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయంపై ఆయన సోదరి కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా మండి పడ్డారు. దేశ ప్రజాస్వామ్యం కోసం తమ కుటుంబం రక్తాన్ని ధారబోసిందని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని నేడు మోడీ సర్కారు అణిచివేస్తోందని మోడీ ఒకనియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీజీ అమరవీరుడైన ఓ ప్రధాని కుమారుడిని దేశద్రోహి అంటూ మీవాళ్లు విమర్శించారు. రాహుల్‌లాంటి నిజమైన దేశభక్తుడు ఈ కుంభకోణాలగురించి ప్రశ్నించారు. తరతరాలుగా నిజం కోసం పోరాడుతోంది. అదే రక్తం మా నరనరాల్లోప్రవహిస్తోందని ఆమె పేర్కొన్నారు.

## బిజెపి మహాధర్నాకు షరతులతో

# హైకోర్టు అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి24:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఈ ప్రశ్నాపత్రాల లీకేజీలో అధికార పార్టీ నేతల హస్తం ఉందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఒకవైపు కాంగ్రెస్ సిబిఐ లలేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారంనాడు నిరుద్యోగ మార్చ్ పేరుతో నిరసనలకు పిలుపునివ్వగా ఎక్కడికక్కడ నాయకులను పోలీసులు నిర్బంధించారు.మరోవైపు బిజెపి శనివారం పేపర్ లీకేజీ వ్యవహారంపై మహాధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ ధర్నాకు మొదట పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలో ధర్నాకు అనుమతి కోరుతూ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. టిఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇందిరాపార్కు వద్ద బిజెపి శనివారం చేపట్టనున్న మహాధర్నాకు అనుమతి కోసం బిజెపి వేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు... షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. ధర్నాలో 500 మందికి మించరాదని బిజెపికి హైకోర్టు షరతు విధించింది. అదే విధంగా ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశించింది. ధర్నాకు హాజరయ్యే నేతల వివరాలు రాత్రి 9 గంటల వరకు పోలీసులకు ఇవ్వాలని సూచించింది. అలాగే ధర్నాకు పోలీసుల అనుమతి నిరాకరణ సహేతుకంగా లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. మహాధర్నాకు తగిన భద్రత కల్పించాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు పంపింది. ధర్నాచౌక్ వద్ద అనుమతివ్వకపోతే జనం ధర్నాలు ఎక్కడ చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిరసన తెలపడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొంది.




## ఓ లాడ్జి కేంద్రంగా

# 'లీకేజీ' గోల్‌మాల్

### కొత్తగా అరెస్టయిన ముగ్గురు నిందితుల రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో కొత్తగా అరెస్టయిన షమీం, సురేష్, రమేష్ అనే నిందితుల రిమాండు రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా వున్న టిఎస్‌పిఎస్‌సి సిస్టం అడ్మినిస్ట్రేటర్ (ఇతను అవుట్ సోర్సింగ్ ఉద్యోగి), కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్రవీణ్ (ఇతను జూనియర్ అసిస్టంట్)లను సిట్ విచారించగా వెలుగు చూసిన ఆధారాల మేరకు కొత్తగా షమీం, సురేష్, రమేష్‌లను అరెస్టు చేయ డం తెలిసిందే. ఇందులో షమీం టిఎస్‌పిఎస్‌సిలో గ్రూప్-2 అధికారిగా విధులు నిర్వహిస్తుండగా రమేష్ అవుట్ సోర్సింగ్ పద్దతిన డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వీరితో పాటు సురేష్ గతంలో టిఎస్‌పిఎస్‌సిలో అవుట్ సోర్సింగ్ పద్దతిన పనిచేసి మానేశాడు. ఈ ముగ్గురు ఇటీవల టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో 125 వరకు మార్కులు సాధించడం సంచలనం రేపింది. గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద మార్కులకు పైగా సాధిం చిన వారిలో 15 మంది వరకు టిఎస్‌పిఎస్‌సిలో వివిధ హోదాలో పనిచేస్తున్న వారే కావడం గమనార్హం.

దీనిపై మీడియాలో వార్తలురావడంతో ఈ అంశంపై దృష్టి సారించిన సిట్ అధికారులు మొదట షమీం, రమేష్, సురేష్‌లను విచారించగా తాము గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని రాజశేఖర్ నుంచి ముందుగానే తీసుకున్నామని, అనంతరం దీనిని బాగాచదవి 125కు పైగా మార్కులు సాధించామని అంగీకరించారు. తాము చేసింది తప్పేనని ముగ్గురు నిందితులు అంగీకరించారు. వీరి వద్ద నుంచి ఒక లాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ముగ్గురు నిందితులు గురువారం రిమాండుకు పంపడం తెలిసిందే వీరితో పాటు మొదట అరెస్టు చేసిన తొమ్మిది మంది నిందితుల కస్టడీ కూడా ముగియడంతో వారిని కూడా రిమాండుకుతరలించారు. వీరి రిమాండు రిపోర్టును సిట్ అధికారులు కోర్టుకు సమ ర్పించారు. ఇందులో పలు విషయాలను ≫2

# ఏప్రిల్ 15 నుంచి పరిహారం

**33 శాతం పంట దెబ్బతింటేనే సాయం**

**తప్పుల తడకగా ప్రాథమిక అంచనాలు**

**అనధికారిక అంచనా ప్రకారం 4.10 లక్షల ఎకరాలు**

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టంపై వ్యవసాయ శాఖ సర్వేను వేగ వంతం చేసింది. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతులకు ఇచ్చిన హామీ మేరకు దానికి సంబంధించి అధికారులు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి రైతులకు పరిహారాన్ని చెల్లించనున్నారు. ఈ నేపథ్యంలో పంట నష్టాలపై సర్వే చేసి దాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. గ్రామాల వారీగా, సాగుదారులైన రైతులు, కౌలు రైతులతో సహా సర్వే చేపట్టి నష్టం వివరాలు పూర్తిగా పంపాలని స్పష్టం చేసింది. రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. కాగా పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అంటే వేసిన పంటలో 33 శాతానికి మించి నష్టం జరుగుతుందో ఆ పంటను, సంబంధిత రైతుల పేర్లను పరిహారం జాబితాలో చేర్చనున్నారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో రాష్ట్రంలోని మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి, జనగామ తదతర జిల్లాల్లో పంట నష్టం వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. క్లస్టర్ల వారీగా పంట గ్రామాల్లో ఏ పంటలు, ఎంత మేరకు సాగయ్యాయి, అందులో దెబ్బతిన్న పంటు ఏవి తదితర సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ విధంగా సేకరించిన వివరాలతో పాటు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు, బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో పొందుపరుస్తారు. వీటిని మండల, జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మదింపు చేసి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపిస్తారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బ తిన్నట్లు అంచనా. అయితే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తంమీద 2లక్షల 22 వేల 250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఇందులో 1 లక్షా 29 వేల 446 ఎకరాల్లో మొక్క జొన్న, 72 వేల 709 ఎకరాల్లో వరి, 8 వేల 865 ఎకరాల్లో మామిడి, మరో 17 వేల 238 ఎకరాల్లో ఇతర పంటలకు నష్టంవాటిల్లినట్లు ఇప్పటికే వ్యవసాయ శాఖ లెక్కలు తేల్చింది. అయితే అధికారులు వేసిన ఈ ప్రాథమిక అంచనాల్లో కూడా గందరగోళం నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 50 వేల ఎకరాల్లోన పంట నష్టం జరిగినట్లు, మరో నివేదికలో 2 లక్షలఎకరాల వరకూ నష్టం సంభవించి నట్లు నివేదికలు రూపొందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపినట్లు తెలియవచ్చింది. పంట నష్టంపై సర్వేకు అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయా జిల్లాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఏటల నుండి రమారమి అంచనాలతో నివేదికలు రూపొందించినట్లు సమాచారం. కొన్ని చోట్ల అయితే అది కూడా జరగ లేదని తెలియవచ్చింది.

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టుకు 14 విపక్ష పార్టీలు

5లో



### ప్రధానికి రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే

**- బండి సంజయ్**

**హైదరాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** మోడి ఇంటి పేరున్న వాళ్లంతా దొంగలేనంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి నరేంద్రమోడీని అవమానిం చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. మోడీతోపాటు ఓబిసి సమాజాన్ని అవ మానించారని, తక్షణమే రాహుల్‌గాంధీ చేసిన తప్పును ఒప్పుకుని ఓబిసి సమాజానికి, నరేంద్రమోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓబిసిలను అమానించడం, కోర్టులను అవమానించడం, చట్టాన్ని ఉల్లంఘించడం కాంగ్రెస్ డిఎన్‌ఏలో ఉందన్నారు. గతంలో ఇందిరాగాంధీ నుంచి నేటి రాహుల్‌గాంధీ ≫2


ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి

## నలుగురు ఎమ్మెల్యేలపై

# వైఎస్సార్సీపీ వేటు

**ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి సస్పెన్షన్**

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మె ల్సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్ పాల్పడ్డారన్న కార ణం గా అనుహ్యంగా నలుగురు ఎమ్మెల్యేలపై అధికార వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగింది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలను పార్టీ నుంచి వైకాంగ్రెస్‌పార్టీ సస్పెండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ విషయాన్ని శుక్రవారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు.ఈ మేరకు వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ కమిటీనిర్ణయం తీసుకుందని చెప్పారు.పార్టీ అధ్య క్షులు, సీఎం జగన్‌తో చర్చించిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10నుంచి రూ.15కోట్లు ఇచ్చి చంద్రబాబు కొను గోలు చేపారని బలమైన సమాచారం తమ దగ్గరుం దన్నారు.ఇలాంటి కొనుగోలు వ్యవహారాలు ఏ పార్టీ కైనా నష్టమేనన్నారు.రోగకారణాన్ని తక్షణం గుర్తించి ఇలాంటి వాటిని తొందరగా తొలిగించుకోవాల న్నారు. అందుకే మా పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరమన్నారు. అందుకే వారితో అవసరంలేదని తొలిగించామన్నారు. పార్టీ విప్‌ను ఉల్లంఘించి ఆ నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పార్టీ నమ్మింది కాబట్టే వారిని సస్పెం డ్ చేసామన్నారు.కేవలం అసంతృప్తి వల్ల బయటకు వెళ్లి పోక ప్రలోభాలకు గురి చేస్తేనే వారు క్రాస్ ఓటింగ్ చేసారన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు నామా నాగేశ్వరరావు తదితరులు

# అనర్హత వేటు

≫ జైలుశిక్షాకాలంతోపాటు మరో ఆరేళ్లపాటు అంటే ఇపుడు ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పరిగణించబడతారు. ప్రజాప్రతినిధులు దోషులుగా తెలినవెంటనే అనర్హులుగా పరిగణించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకే లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసినట్లు తెలుస్తోంది. కేరళలోని వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి ఎన్నికైన రాహుల్‌గాంధీ ఆర్టికల్ 102(1)(4)లోని నిబంధనప్రకారం దోషిగా తేలిన తేదీనుంచి అనర్హుడైనట్లు లోక్‌సభ ప్రకటించింది. అయితే లోక్‌సభ సచివాలయానికి అధికారాలు లేవని, ఒక ఎంపిపై అనర్హత వేటు రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌తో సంప్రదించిన తర్వాతనే వేయాల్సి ఉంటుందని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు. లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌చేసింది. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఆయన మీకోసం, ఈ దేశం కోసం వీధులనుంచి పార్లమెంట్ వరకూ నిరంతరపోరాటంచేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాధ్యమైన ప్రతి ప్రయత్నంచేస్తున్నారని, ఎన్ని కుట్రలు జరిగినా సరే ఎట్టిపరిస్థితుల్లోనయినాసరే ఈ పోరాటం కొనసాగిస్తూనే ఉంటారని, న్యాయపరంగా ముందుకు వెళతారని, పోరాటం కొనసాగుతుందని ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు ఐదేళ్ల ముందు లోక్‌సభలో రాహుల్ ప్రదర్శించిన మోడీతో ఆదాని ఉన్న ఓ చిత్రాన్ని జతచేసింది. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశానికి రాహుల్ హాజరయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ప్రారంభం కాగానే ఆ సమావేశంలో పాల్గొన్నారు.

అయితే ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుకోసం మళ్లీ విపక్షాలు పట్టుబట్టడం, అప్పై అధికారపక్ష సభ్యులు రాహుల్ లండన్‌లో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలుచెప్పాలని పట్టు బట్టిన క్రమంలో సభను స్పీకర్ వాయిదా వేసారు. దీనితో రాహుల్‌కూడా సభనుంచి నిష్క్రమించారు. తదనంతరం లోక్‌సభసచివాలయంనుంచి ఆయన్ను అనర్హుడిగాప్రకటిస్తూ నోటిఫికేషన్‌ను విడుదల చేసారు. రాహుల్‌పై అనర్హత వేటు నేపథ్యంలో దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చింది. అత్యవసర సమావేశం నిర్వహించింది. వేటుపై అప్పీలుకు న్యాయకోవిదులతో సంప్రదింపులు జరుపుతోంది. పార్టీనాయకత్వంతోపాటు అనేక మంది సీనియర్ విపక్ష నేతలు సైతం అనర్హత వేటు అప్రజాస్వామికమని ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.

# సిద్ధమే: రాహుల్

≫రోజులలోపు ఆయనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను కూడా ఖాళీచేయాల్సి ఉంటుంది. బిజెపి ఈ చర్య న్యాయబద్ధమైనదేనని ఒక స్వతంత్ర కోర్టు తీర్పు చెప్పిందని, ఒబిసి కులాలన్నింటినీ రాహుల్ కించపరిచారని బిజెపి వాదించింది. రాహుల్‌పై లోక్‌సభ వేటుపట్ల అన్ని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో స్పందించాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఇదంతా నియంతృత్వచర్యలకు నిదర్శనమని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ టీమ్ దిగువకోర్టునిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేయనున్నది. అయితే రానున్న ఎనిమిదేళ్లపాటు రాహుల్‌గాంధీ ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హతను కోల్పోయారు.

# చీకటి రోజు

≫ నాన్ని కొనితెచ్చు కుంటున్నారు. పార్టీల మధ్య వుండే వైరుధ్యా లకు ఇది సందర్భం కాదు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలు వలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదు లందరూ ముక్త కంఠంతో ఖండించా లని కెసిఆర్‌అన్నారు. బిజెపి దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలని చెప్పారు.

**మంత్రి కెటిఆర్ ట్వీట్:**

అంతకు ముందు ఈవిషయంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం అని కెటిఆర్ ట్వీట్ ద్వారా ఖండించారు. రాహుల్‌పై అనర్హత వేటు అనేది.... పూర్తిగా రాజ్యాంగాన్ని వ్యతిరేకించే విధంగా ఉందని మండిపడ్డారు. బిజెపి ఈ విషయంలో తొందరపాటుగా వ్యవహరించిందని... రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నా నని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఆయన ఈ సందేశం పంపుతూ 'నువు చెప్పేదాన్ని నేను అంగీకరించను కానీ, నీకు మాట్లాడే హక్కు ఉందని నా ఆఖరి క్షణం వరకు పోరాడుతాను అన్న ఫ్రెంచ్ రచయిత వోల్టేర్ మాటలను కట్ చేశారు. దీంతో పాటు జర్మన్ థియోలాజియన్ మార్టిన్ నీమొల్లర్ మాటలను సైతం పోస్ట్ చేశారు.

**మంత్రి హరీశ్‌రావు ట్వీట్**

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం బిజెపి నియంతృత్వ పాలనకు, అహంకార ధోరణికి నిదర్శనమని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. రాహుల్ ఘటనపై ట్విట్టర్ వేదికగా స్పందించిన మంత్రి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు పెను ప్రమాదంలో ఉన్నాయన్నారు.

**కల్వకుంట్ల కవిత ట్వీట్**

రాహుల్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పైకోర్టులో అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉండని తెలిసే రాహుల్‌పై వేటు వేశారని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చే మోడీ మిషన్‌లో భాగంగానే రాహుల్‌పై అనర్హత వేటు వేశారని ఆరోపించారు. వైఫల్యాలు అవినీతి మిత్రుల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రధాని మోడీ యత్నిస్తున్నారు. విపక్షాలపై అణచివేత దృష్టిని మళ్లించేందుకే ఈవేటు అని అభిప్రాయపడ్డారు.

**దేశంలో చీకటి రోజులు: మంత్రి జగదీశ్‌రెడ్డి**

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రధాని నరేంద్ర మోడీ నియంతృత్వానికి పరాకాష్ట అని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంతో మోడీ అసలు స్వరూపం బట్టబయలు అయ్యిందని తెలిపారు. దేశంలో చీకటి రోజులు వచ్చాయని... అణచివేతను మోడీ సర్కార్ ఎంచుకున్న మార్గాన్ని దుయ్యబట్టారు. గత ఎనిమిదేళ్లుగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న తంతు ఇదే అని ధ్వజమెత్తారు.

# క్షమాపణ చెప్పాల్సిందే

≫వరకు న్యాయవ్యవస్థను అగౌరపరుస్తూనే ఉన్నారన్నారు. కోర్టుతీర్పునిస్తే దానిని శిరసావహించకుండా జడ్జీలను కించపరచడం ముమ్మాటికి న్యాయవ్యవస్థను అవమానించడమే అన్నారు. ప్రధాని నరేంద్రమోడిని బదనాం చేయడం ద్వారా ఓబిసిలను కించపరుస్తున్నారని, ఓబిసిలంతా జాగ్రత్త కావాలన్నారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడారో, ఆయనకే తెలియడం లేదన్నారు. గతంలో చౌకిదార్ చోర్ అంటూ వ్యాఖ్యలు చేస్తే సుప్రీంకోర్టు మొట్టికాయలు పెట్టినా మారలేదన్నారు. దురదృష్టవశాత్తు ఎంపి అయ్యానంటూ అత్యున్నత పార్లమెంటును అవమానించిన వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. కాంగ్రెస్‌కు పట్టిన శని రాహుల్‌గాంధీ అని, ఆయన వల్లే పార్టీ భ్రష్టు పట్టిందని, సొంత పార్టీ కార్యకర్తలే చెబుతున్నారన్నారు. అయినా మారకుండా ఇతర దేశాలకు పోయ భారత్‌ప్రతిష్టను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా కోర్టు తీర్పును రాహుల్‌గాంధీ శిరసావహించాలని, లేకపోతే రాహుల్‌గాంధీని ఈ దేశ పౌరుడిగా సమాజం గుర్తించబోదన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా నయాపైసాకూడా సాయం చేయని సిఎంకెసిఆర్ కేంద్రం పైసా ఇవ్వడం లేదని బదనాం చేయడం సిగ్గుచేటు అన్నారు. 2016-17లో కేంద్రం రాష్ట్ర రైతులకు సాయం చేయమని రూ.916కోట్లు రూపాయలను మంజూరు చేస్తే అందులో రూ.700కోట్లు ఖర్చు చేయకుండా రైతులను మోసంచేసిన దుర్మార్గుడు కెసిఆర్ అంటూ మండిపడ్డారు. మళ్లీ కేంద్రాన్ని సాయం అడిగితే పాత లెక్కలు అడుగుతుందనే భయంతోనే కెసిఆర్ కేంద్రానికి నివేదికలను పంపించడం లేదన్నారు. రైతుల పాలిట శాపంగా మారాడని, గతంలో ఇచ్చిన ఉచిత యూరియా, రుణమాఫీ హామీలను అమలుచేయడం లేదన్నారు. అకాల వానలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే సాయం చేస్తోందని అబద్ధం అన్నారు. నిన్న జారీ చేసిన జిఓలో ఎన్‌డిఆర్ఎఫ్ నిధులతోనే సాయంచేస్తున్నట్లు చెప్పారని, ఆనిధుల్లో 75శాతం వాటా కేంద్రానికికాదా అన్నారు.



శుక్రవారం వారణాసిలో 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో పాల్గొన్న ప్రధాని మోడీ, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# రాహుల్‌పై అనర్హత వేటు దుర్మార్గం

## మోడి కలియుగ నియంతలా వ్యవహరిస్తున్నారు: పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోకసభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం దుర్మార్గం అని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆదానీ కుంభకోణంపై చర్చ జరగకుండా బిజెపి అన్ని రకాల ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే రాహుల్‌గాంధీపై అనర్హత అని ద్వజమెత్తారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. ప్రధాని మోడి చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి వైఖరి దుర్మార్గమని అన్నారు. కోర్టు కూడా 30 రోజులు అప్పీల్‌కు గడువు ఇచ్చిందన్నారు. అలాంటప్పుడు అనర్హత వేడు ఎందుకని ప్రశ్నించారు. మోడి కాలగర్భంలో కలిసిపోతారని శాపనార్థలు పెట్టారన్నారు రాహుల్‌కు తాము అండగా ఉంటామన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేసిన పాదయాత్రలో ప్రభుత్వాల వైఫల్యాలను రాహుల్ ఎండగట్టారని, దాని మోడి జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. దీన్ని ప్రజలు గమనిస్తున్నారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదానీ-మోడి చీకటి స్నేహంపై రాహుల్‌గాంధీ నిలదీవారని, ఆదానీ కంపెనీల వ్యవహారాలపై జెపిసి వేయాలని పార్లమెంటు వేదికగా రాహుల్‌గాంధీ పోరాటం చేయడం ప్రధానిమోడికి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నా మన్నారు. ఈ కుట్రను న్యాయపోరాటం ద్వారా కాంగ్రెస్ చేధిస్తుందన్నారు.

ఏప్రిల్ 2వ వారంలో పెద్దఎత్తున నిరుద్యోగ నిరసన కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమాల నేపథ్యంలో పాదయాత్రను ఏప్రిల్ 6వ తేది వరకు తన పాదయాత్రను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. పేపర్ లీకేజీపై కాంగ్రెస్‌పార్టీ పోరాటం కొనసాగుతుందన్నారు.

విద్యార్థుల జీవితాలను ఈ ప్రభుత్వం చీకట్లోకి నెడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు అరెస్టులను ఖండిస్తున్నా మన్నారు. 50లక్షల నిరుద్యోగుల జీవితాలో టిఎస్ పిఎస్‌సి చెలగాటం ఆడుతుందని విమర్శించారు. నిరసనల్లో భాగంగానే ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం సైతం నిరసన తెలుపాలకున్నాం అన్నారు. లాలాగూడలోని ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 90 మంది అభ్యర్థులకు మధ్యాహ్నం 1 గంటల నుంచి 3.30గంటల వరకు గ్రూప్ 1 పరీక్షను రాయించినట్లు తెలిసిందని, అయితే వీరికి ఎందుకు ప్రత్యేకం అన్నారు. పరీక్ష లీకేజీ వ్యవహారాన్ని సిట్‌కు బదిలీ చేయడం వెనుక గుడుపుఠానీ దాగి ఉందన్నారు.

పేపర్ లీకేజీలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులంతా ఓయు నిరుద్యోగ దీక్షలో పాల్గొనాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దీక్షలో పాల్గొనేందుకు తన శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఈనెల 27న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలుచేయాలన్నారు. ఏప్రిల్ 1వ తేదినుంచి అన్ని యూనివర్సిటీల విద్యార్థులను కలవాలని నిర్ణయించుకున్నాం అన్నారు. ముఖ్య నాయకులతో ఢిల్లీకి వెళ్లి ఈడి, సిబిఐ డైరక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**దీక్షకు వెళ్లకుండా రేవంత్ హౌజ్ అరెస్టు**

శుక్రవారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న నిరుద్యోగ నిరసన దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించాలని రేవంత్‌రెడ్డికి ఓయూ జెఏసి నాయకులు విజ్ఞప్తి చేశారు. బయటకు వెళ్లకుండా హౌజ్ అరెస్టు చేశారు. పోలీసులను పంపి, నన్ను గృహనిర్భందం చేయడం కాదు, సిఎంకెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు దమ్ముంటే టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల కుంభకోణంపై ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో చర్చకు రావాలన్నారు. మీరు సచ్చీలురైతే, స్కాంలో మీ పాత్రలేకపోతే నా సవాల్‌ను స్వీకరించాలన్నారు. రేవంత్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలందరికి హౌజ్ అరెస్టులు చేశారు.

# మూడంచెల పోరాటం

≫ నిలిచాయి. పార్టీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో జాతీయ స్థాయిలో ఒక ఉద్యమంగా నిరసనలు తెలపాలని కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం నిర్ణయించింది. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మూడంచెల ఉద్యమం నిర్వహిస్తామని, ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని కాంగ్రెస్ నేతలు అభిషేక్‌మనుసింఘ్వి, జైరామ్‌రమేష్‌లు తెలిపారు. పార్టీపరంగానే కాకుండా భావసారూప్యతకలిగిన, కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకుని ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఇందుకోసం ముగ్గురు సీనియర్లతో కమిటీని కూడా ఏర్పాటుచేయనున్నారు. భవిష్యత్ కార్యాచరణ వివరాలను మరో రెండురోజుల్లో వెల్లడిస్తామని జైరామ్‌రమేష్ తెలిపారు. ఇదిలా ఉంటే న్యాయపరమైన కసరత్తులుకూడా చేస్తున్నట్లు సీనియర్ న్యాయవాది కూడా అయిన అభిషేక్‌సింఘ్వి తెలిపారు. ఉన్నతన్యాయస్థానంలో రాహుల్ శిక్షను సవాల్‌చేస్తామని ఆయన పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వంలో నియంతృత్వవైఖరి కొనసాగుతోందని, అందువల్లనే అప్రజాస్వామికంగా అనర్హత వేటు వేసారని ఆయన పేర్కొన్నారు. కాగా సమావేశంలో సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, రాజీవ్‌శుక్లా, తారిక్ అన్వర్, సీనియర్ నాయకులు ఆనంద్‌శర్మ, అంబికాసోని, ముకుల్ వాస్నిక్; సల్మాన్‌కుర్షీద్, పవన్‌కుమార్ బన్సాల్ తదితరులు కూడా ఈ అత్యవసర సమావేశంలోపాల్గొన్నారు. తీర్పు వెలువడిన రోజునుంచే రాహుల్ అనర్హతకు లోనయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీనిపై రాహుల్‌కూడా స్పందించి భారత ప్రజల వాణివినిపించేందుకే నాపోరాటం అని ఎలాంటి మూల్యం చెల్లించేందుకు అయినా తాను సిద్ధమేనని తెలిపారు. అయితే వాస్తవానికి సూరత్‌కోర్టు తీర్పుపై గుజరాత్ జిల్లాకోర్టులో అప్పీలుచేయాల్సి ఉంటుంది. తీర్పు ఇచ్చిన కోర్టు ప్రధానిమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అనేకమందిప్రాతీయ పార్టీలనాయకులుసైతం లోక్‌సభలో అనర్హతవేటు హడావిడిగా వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని వ్యతిరేకిస్తున్నందువల్లనే ఈ చర్యలు తీసుకున్నారని పలువురు విపక్షనాయకులుసైతం ఆరోపించారు. రాహుల్‌కేసుపై అప్పీలుకోసం పార్టీ సీనియర్లు ఇప్పటికే రాజ్యాంగనిపుణులు,సీనియర్ న్యాయవాదులు, న్యాయ కోవిదులను సంప్రదిస్తున్నారు. ఈలోపు పార్టీకూడా దేశవ్యాప్తంంగా అన్ని రాష్ట్రాల్లోను నిరసన ప్రదర్శనలకు సిద్ధంఅయింది. పార్టీ స్టీరింగ్‌కమిటీ సభ్యులు, సిఎల్‌పినాయకులు, ఇతరులతో సమావేశంకూడా నిర్ణయించింది. ప్రతిపక్ష నపార్టీల నాయకులు కొందరు విజయ్‌చౌక్‌కు ర్యాలీ తీసి నిరసన తెలిపారు.

# 'లీకేజి' గోల్‌మాల్

≫ వెల్లడించారు. ఈ నెల నాలుగవ తేదీన ఎల్‌బి నగర్‌లోని ఆర్ స్క్వేర్ హోటల్‌లో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో మొదటి దఫా అరెస్టయిన నీలేష్ నాయక్, గోపాల్ నాయక్, డాక్యా నాయక్‌లు బసచేశారు. వీరు హోటల్‌లో 107, 108 గదులను అద్దెకు తీసుకున్నారు. అ క్కడే నీలేష్ నాయక్, గోపాల్ నాయక్‌లు ఏఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని చదివి అందులోని ప్రశ్నలకు జవాబులు తెలుసుకున్నారు. వీటిని ఒకటికి నాలుగుసార్లు బట్టీ పట్టారు. అనంతరం మరుసటి రోజున అంటే ఈ నెల ఐదవ తేదీన నీలేష్ నాయక్, గోపాల్ నాయక్‌లో సరూర్‌నగర్‌లో తమ పరీక్షా కేంద్రంలో ఏఈ పరీక్షను రాసేందుకు వెళ్లారు. హోటల్‌లోని సిసి టివి ఫుటేజిలో వీరి రాకపోకల దృశ్యాలు వున్నాయి. కాగా ఇదే లాడ్జిలో వీరితో పాటు డాక్యా నాయక్ బావమరిది రాజేందర్ నాయక్ సహా మరికొందరు కూడా వున్నట్లు సిసి టివిలో వుంది. వీరిలో ఒక మహిళ కూడా వున్నట్లుగా వుందని సమాచారం. ఈ లాడ్జికి వచ్చిన వారిలో షమీం, రమేష్, సురేష్‌లు అయి వుంటారని సిట్ అధికారులు భావిస్తున్నారు. అయితే అప్పటికే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలు అయిపోవడం విదితమే. ఈ పరీక్ష అయిపోయిన తరువాత షమీం, రమేష్, సురేష్‌లు డాక్యా నాయక్ సహా అతని బంధువుల వెంట ఎందుకు వున్నారనే కోణంలో సిట్ అధికారులు విచారణ చేయసాగారు. వాస్తవానికి షమీం, రమేష్, సురేష్‌లకు రాజశేఖర్ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రం అందించినట్లు సిట్ అధికారుల విచారణలో తేలింది. తమకు రాజశేఖర్ ఉచితంగానే ఈ ప్రశ్నాపత్రం ఇచ్చినట్లు ముగ్గురు నిందితులు చెబుతున్నా ఇదంతా అబద్ధంగా సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం రాజశేఖర్ లక్షలాది రూపాయలు వసూలు చేసి వుంటాడని సిట్ అధికారులు భావిస్తున్నారు. డబ్బులు చేతిలో పడితే కానీ రాజశేఖర్ ఏ పనిచేయడనేది టిఎస్‌పిఎస్‌సిలో పలువురు చెబుతున్న విషయాన్ని సిట్ అధికారులు గమనించారు. ఈ లెక్కన రాజశేఖర్ ఈ ముగ్గరి నుంచి అధమపక్షంలో 15 లక్షల రూపాయలకు పైగానే వసూలు చేసి వుంటాడని సిట్ అధికారులు భావిస్తున్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో షమీంకు 127 మార్కులు రావడం ఆషామాషీగా జరిగింది కాదని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో రమేష్‌కు 122, సురేష్‌కు 107 మార్కులు రావడం కూడా కచ్చితంగా ముందస్తు పథకం ప్రకారం జరిగిందేనని సిట్ అధికారులు భావిస్తున్నారు.

**నిందితులను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారుల పిటిషన్**

ఇదిలావుండగా ఈ కేసులో తాజాగా అరెస్టయిన షమీం, రమేష్, సురేష్‌లను మరింతగా విచా రించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. కాగా ఇందులో రమేష్ కమిషన్ లో ఓ సభ్యుడి వద్ద పిఎగా వుండగా సురేష్ మరో సభ్యుడి వద్ద పిఎగా వుండి మానేశాడు.

**మరో 25 మంది అభ్యర్థులకు తాఖీదులు...తెరపైకి రాజశేఖర్ బంధువు**

మరోవైపు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వందకు పైగా మార్కులు సాధించిన మరో 25 మందికి సిట్ అధికారులు తాఖీదులు జారీచేశారు. నిర్ణీత గవువులోగా విచారణకు రావాలని అందులో ఆదేశిం చారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వందకు పైగా మార్కులు సాధించిన 121 మందికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. సిట్ నుంచి తాఖీదులు అందుకున్న వారి లో రాజశేఖర్ బంధువు ప్రశాంత్ కూడా వున్నాడు. న్యూజీలాండ్‌లో వుంటున్న ప్రశాంత్ గత అక్టోబర్ నెలలో భారత్‌కు వచ్చి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాశాడు. ఇతనికి వంద మార్కులు వచ్చాయి. ఇతను మెయిన్స్‌కు క్వాలిఫై అయ్యాడు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 964562
2nd Prize Rs.7000/- 49323
3rd Prize Rs.3500/-
02993 27539 32306 37595 51778
54098 68211 74343 77831 95165
4th Prize Rs.200/-
0524 3085 3969 5805 7987 8401 8451
9125 9446 9451
5th Prize Rs.100/-
0650 1187 1985 2588 3360 3535 3792
5443 7435 8984
6th Prize Rs.50/-
0007 2051 3500 5113 6167 7619 8633
0095 2185 3582 5251 6200 7751 8804
0413 2203 3695 5376 6544 7915 8806
0519 2275 3851 5404 6551 7931 9203
0763 2355 4149 5419 6703 8031 9354
1037 2508 4190 5469 6727 8069 9470
1060 2540 4206 5567 6737 8102 9563
1126 2698 4298 5676 6759 8123 9673
1307 2751 4327 5723 6762 8132 9822
1318 2835 4353 5753 7014 8185 9991
1551 2840 4641 5879 7015 8225
1588 3077 4763 5881 7023 8352
1677 3107 4874 5999 7236 8364
1890 3292 4973 6111 7407 8393
1955 3437 4983 6130 7410 8414

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 329241
2nd Prize Rs.7000/- 69733
3rd Prize Rs.3500/-
07131 13008 13584 22607 34009
34302 53385 59208 76454 95424
4th Prize Rs.200/-
0411 1885 3713 4648 5122 6494 8161
9223 9250 9601
5th Prize Rs.100/-
1335 3230 3563 3820 5073 5935 6888
8907 8955 9899
6th Prize Rs.50/-
0208 1263 3656 5028 6007 7837 8663
0264 1749 3720 5034 6070 7852 8669
0271 1771 3890 5061 6219 7856 9051
0282 1810 4073 5190 6356 7894 9285
0314 1949 4158 5257 6526 8052 9348
0338 2029 4196 5372 6583 8087 9760
0406 2198 4243 5419 6665 8152 9795
0434 2424 4543 5645 6666 8177 9838
0556 2497 4596 5661 6736 8224 9981
0578 2938 4597 5701 6822 8272 9996
0772 3141 4664 5725 6867 8340
0941 3189 4713 5783 7327 8389
0997 3201 4963 5820 7426 8441
1094 3210 4975 5830 7623 8514
1211 3449 4998 5895 7734 8629

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 532189
2nd Prize Rs.7000/- 25503
3rd Prize Rs.3500/-
18693 19957 34573 45749 63414
76001 80648 83913 88944 92268
4th Prize Rs.200/-
1305 2665 2739 4941 5121 6150 8691
8865 9228 9458
5th Prize Rs.100/-
0278 0584 1077 1451 4387 5157 6668
6683 7438 8815
6th Prize Rs.50/-
0016 2329 3448 4819 6048 7336 9179
0147 2648 3460 4859 6054 7437 9224
0338 2649 3463 4923 6102 7485 9226
0388 2733 3712 4938 6309 7552 9354
0419 2741 3734 4995 6431 7830 9574
0420 2829 3784 5230 6610 7961 9602
0616 2841 3878 5493 6732 8069 9715
1105 2960 4088 5541 6747 8195 9818
1179 3059 4099 5611 6857 8203 9830
1287 3086 4133 5629 6866 8386 9956
1721 3251 4196 5779 6959 8552
1794 3296 4347 5862 7004 8573
1972 3387 4679 5900 7090 8704
2072 3395 4732 5911 7124 8862
2090 3421 4747 6021 7277 9032

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 625624
2nd Prize Rs.7000/- 37174
3rd Prize Rs.3500/-
09717 27042 30536 42382 48068
56796 70868 83314 83991 89796
4th Prize Rs.200/-
0253 0592 1061 1271 1416 1792 2598
4358 4496 5083
5th Prize Rs.100/-
0678 3024 3265 3510 4037 4331 4902
6597 8318 9354
6th Prize Rs.50/-
0026 1875 2676 3889 5279 6865 8355
0029 1914 2708 4067 5302 6866 8519
0092 1926 2728 4125 5478 6968 8529
0119 1965 2733 4145 5792 6986 8679
0239 2160 2789 4274 5799 7031 8722
0264 2211 2804 4313 5952 7075 8837
0295 2296 2975 4570 6000 7541 8888
0625 2316 3204 4600 6045 7569 8971
0702 2379 3261 4607 6063 7815 9740
0823 2394 3357 4702 6066 7824 9875
1312 2474 3425 4763 6252 7846
1362 2489 3492 4813 6263 7937
1487 2542 3517 5038 6502 7982
1615 2620 3567 5132 6527 8056
1765 2656 3844 5252 6535 8064

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 423173
2nd Prize Rs.7000/- 63724
3rd Prize Rs.3500/-
12896 20071 31442 32802 45840
55841 61342 63307 72085 72414
4th Prize Rs.200/-
1020 1171 1867 3800 4025 5517 7117
7959 9055 9459
5th Prize Rs.100/-
1120 2974 3305 3522 5526 8028 8305
9027 9111 9825
6th Prize Rs.50/-
0140 1891 3252 4872 6011 7570 8939
0246 1926 3262 4920 6048 7585 8966
0258 2333 3366 4947 6145 7611 9139
0334 2336 3444 5072 6197 7786 9161
0364 2364 3511 5121 6222 7787 9252
0431 2434 3535 5130 6444 7842 9255
0453 2494 3907 5258 6793 7901 9426
0746 2509 3955 5417 6990 7994 9589
0824 2527 3956 5460 7039 8094 9821
0946 2765 3961 5496 7098 8249 9921
1105 2973 4028 5570 7252 8283
1191 3169 4309 5607 7262 8447
1411 3171 4316 5608 7326 8477
1607 3174 4589 5755 7364 8603
1869 3175 4753 5767 7463 8816

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 272437
2nd Prize Rs.7000/- 21083
3rd Prize Rs.3500/-
11311 11702 12719 15313 15616
23730 30547 50847 53704 67501
4th Prize Rs.200/-
1094 2105 2533 4058 5666 5958 6333
7909 8677 9718
5th Prize Rs.100/-
3940 4143 4296 4491 4492 4952 6485
9455 9468 9775
6th Prize Rs.50/-
0128 1714 3701 4854 5836 6998 8541
0416 1891 3791 4870 5864 7099 8681
0557 1938 3929 4895 5973 7181 8735
0584 2261 4018 5054 5979 7189 8739
0666 2390 4020 5264 6008 7277 8817
0715 2406 4067 5298 6022 7452 9533
0782 2539 4080 5301 6462 7479 9546
0861 2687 4256 5443 6463 7633 9548
0912 2859 4279 5522 6552 7729 9629
0922 3046 4304 5542 6561 7808 9932
0942 3087 4433 5549 6668 7813
1066 3279 4600 5638 6671 7851
1375 3414 4641 5651 6804 8239
1406 3470 4809 5785 6815 8469
1631 3664 4828 5805 6901 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 267235
2nd Prize Rs.7000/- 74252
3rd Prize Rs.3500/-
05651 06446 17478 30588 39702
62364 79756 80018 81623 98487
4th Prize Rs.200/-
0872 1004 1306 1811 3187 3432 4047
4756 5537 6664
5th Prize Rs.100/-
2201 2767 3043 4096 5037 5300 8341
8446 8671 9194
6th Prize Rs.50/-
0263 2207 3204 4429 5716 7399 8601
0271 2215 3211 4484 5947 7709 8645
0347 2358 3214 4517 6009 8017 8888
0473 2401 3357 4527 6015 8046 8905
0800 2436 3404 4692 6047 8081 9182
0880 2468 3437 4708 6077 8251 9241
0942 2574 3737 4790 6188 8268 9555
1043 2599 3747 4886 6354 8294 9728
1131 2818 3860 5075 6648 8296 9783
1224 2844 3975 5141 6691 8325 9787
1323 2885 4040 5331 6815 8363
1372 2894 4137 5478 6877 8372
1724 2937 4281 5481 6912 8412
1916 3131 4327 5576 7119 8534
2050 3140 4379 5682 7363 8546

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 882169
2nd Prize Rs.7000/- 48873
3rd Prize Rs.3500/-
02130 03281 04083 21664 22132
41442 43175 49861 64088 81961
4th Prize Rs.200/-
1025 2253 3867 4154 4366 5350 6355
7579 9187 9619
5th Prize Rs.100/-
0710 1462 1889 2006 2212 2671 2842
4358 5130 9318
6th Prize Rs.50/-
0066 1562 3073 3923 5587 7485 8982
0094 1897 3077 3932 5789 7543 8996
0257 1970 3091 4174 5927 7572 9061
0267 2015 3112 4180 5948 7600 9165
0347 2196 3159 4495 6236 7664 9350
0518 2307 3409 4701 6391 7870 9399
0546 2382 3424 4719 6455 8009 9492
0906 2437 3525 4866 6478 8080 9502
1215 2442 3585 4918 6645 8334 9608
1217 2463 3604 4973 6743 8430 9927
1324 2551 3613 5013 7128 8485
1357 2698 3734 5075 7157 8603
1428 2783 3743 5125 7270 8632
1458 2957 3783 5161 7430 8678
1512 3047 3810 5496 7472 8875

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 353967
2nd Prize Rs.7000/- 76587
3rd Prize Rs.3500/-
07059 10072 19739 21033 23297
41552 46518 47787 87472 97372
4th Prize Rs.200/-
1237 2285 2637 3935 4664 4954 6671
7434 8257 8579
5th Prize Rs.100/-
3706 4091 4196 4822 5572 6055 6220
9211 9556 9581
6th Prize Rs.50/-
0034 1485 3603 5665 6465 7692 9122
0207 1788 3669 5790 6516 7808 9217
0247 2092 3810 5800 6517 7942 9319
0480 2169 3971 5842 6670 8016 9419
0738 2185 4026 5864 6831 8046 9521
0760 2394 4330 5903 6876 8298 9624
0818 2463 4464 6115 7011 8312 9784
0943 2634 4724 6141 7177 8313 9846
1054 2955 4864 6153 7188 8401 9849
1071 3015 4872 6272 7386 8511 9875
1270 3030 5171 6307 7500 8630
1284 3225 5471 6347 7544 8717
1289 3449 5538 6365 7553 8831
1324 3450 5594 6377 7644 8888
1365 3544 5603 6457 7678 9091

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 432351
2nd Prize Rs.7000/- 27594
3rd Prize Rs.3500/-
03951 28427 43134 43768 44647
54769 60248 63596 88633 96395
4th Prize Rs.200/-
0969 1357 1470 2218 7434 7507 8348
8523 8626 9902
5th Prize Rs.100/-
0593 1399 1483 3640 4681 6134 6298
6504 6777 9498
6th Prize Rs.50/-
0256 1379 3103 4495 6219 8007 9052
0260 1556 3168 4536 6322 8034 9075
0313 1629 3212 4626 6486 8065 9107
0327 1674 3226 4630 6807 8109 9128
0361 1978 3406 4826 6853 8176 9147
0478 2184 3411 4831 6960 8219 9312
0488 2283 3482 4929 6994 8307 9490
0749 2289 3819 5034 7075 8566 9510
0757 2316 3845 5064 7145 8645 9574
0824 2519 4016 5283 7184 8678 9775
0910 2561 4019 5324 7270 8705
1148 2565 4044 5430 7337 8919
1150 2700 4123 5844 7918 8927
1165 2939 4175 5926 7921 8932
1187 3061 4353 6203 7985 8945

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 173948
2nd Prize Rs.7000/- 37589
3rd Prize Rs.3500/-
13232 29702 31689 42355 53795
68421 75239 83506 89453 96311
4th Prize Rs.200/-
2126 3718 3940 4614 4681 6108 6717
8461 8899 9032
5th Prize Rs.100/-
0119 1086 3206 4839 6449 6688 7068
7322 8053 8299
6th Prize Rs.50/-
0108 1376 3820 4571 5847 7329 9018
0123 1451 3872 4607 5915 7400 9095
0398 1507 3968 4720 5929 7407 9105
0404 1553 3978 4909 6137 7692 9179
0442 1824 4008 5018 6171 7760 9187
0485 1951 4013 5121 6315 7839 9321
0566 2038 4057 5128 6382 7895 9516
0778 2619 4061 5134 6431 7961 9631
0807 2797 4076 5135 6678 8154 9711
0895 2829 4097 5145 6866 8301 9891
0966 2860 4137 5325 6996 8332
0981 3153 4308 5420 7015 8383
1051 3174 4395 5686 7147 8507
1328 3369 4407 5804 7223 8903
1372 3807 4499 5827 7249 9014

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 237258
2nd Prize Rs.7000/- 14769
3rd Prize Rs.3500/-
19307 28950 35896 52791 58326
63422 63524 72542 89464 95358
4th Prize Rs.200/-
0010 4153 4612 5672 7273 7850 8119
8632 9698 9745
5th Prize Rs.100/-
2699 2701 3008 3882 4664 5226 5474
9042 9270 9383
6th Prize Rs.50/-
0124 1375 2874 4176 6168 8051 9190
0131 1874 2901 4334 6300 8136 9219
0174 1878 2952 4379 6346 8230 9431
0198 1888 2981 4484 6420 8307 9510
0471 1925 3140 4500 6660 8310 9654
0482 1979 3285 4649 6832 8379 9696
0749 2117 3366 4916 6911 8447 9743
0923 2148 3510 4922 7051 8463 9768
1016 2255 3605 4966 7104 8493 9864
1025 2442 3750 5106 7185 8506 9937
1049 2489 3825 5145 7285 8559
1050 2497 3836 5267 7359 8695
1132 2501 3837 5331 7437 8807
1133 2730 3860 5512 7497 8972
1319 2795 4161 5634 7769 9052

## వారం - వర్జ్యం

**25-3-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి ఉత్తరాభాద్ర
చవితి సా.06-51; భరణి మ.03-46
వర్జ్యం తె.04-03 ల 05-41
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**తుల:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే సూచన లున్నాయి. వివాదాల జోలికి వెళ్లకండి.

**వృశ్చికం:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభకార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులు అధిక రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీతో సంబంధం లేకుంటే మంత్రి కెటిఆర్ ఎందుకు స్పందించారు?

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంపై మంత్రి కె.తారకరామారావు బాధ్యత వహించాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ కంప్యూటర్ హ్యాక్ అయినా ఐటి శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నామ సంవత్సరం కాబట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతన్నలపై ప్రేమ చూపిస్తున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీతివాక్యాలు చెప్పే కెటిఆర్ లాల్‌బహదూర్ శాస్త్రిని ఎందుకు ఆదర్శంగా తీసుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ మాదిరిగా మంత్రి కెటిఆర్ సైతం జర్నలిస్టులను తిట్టడం అలవాటుగా మార్చుకున్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీతో సంబంధం లేకుంటే ఆ వ్యవహారంపై విద్యాశాఖ మంత్రి మాట్లాడకుండా కెటిఆర్ ఎందుకు స్పందించారని ప్రశ్నించారు. రాజు తరువాత యువరాజు మాదిరిగా ఫీల్ అవుతున్నాడన్నారు. మంత్రి కెటిఆర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. నిండు సభలో కౌలు లేదు, కౌలు రైతు లేదన్న కెసిఆర్‌కు ఎన్నికలు రాగానే కౌలు రైతులు గుర్తుకు వచ్చారా అంటూప్రశ్నించారు. అటెన్షనన డైవర్షన్ స్కీంలో భాగమే కెసిఆర్ జిల్లల పర్యటన అన్నారు. నిజంగా రైతులను ప్రభుత్వం ఆదుకుంటామంటే బిజెపి స్వాగతిస్తుందన్నారు. రాష్ట్రంలోకౌలు రైతుల సంఖ్య ఎంతో వ్యవసాయశాఖ కమిసనర్ శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఆరు ఎకరాలు దాటిన రైతులకు ఈ యేడాది రైతుబంధు రాలేదన్నారు.

## ఆనాడు సమర్థించిన నిబంధనతోనే ఇపుడు అనర్హత వేటు!

### 2013లో ఆర్డినెన్స్‌పై తీవ్రంగా వ్యతిరేకించిన రాహుల్



**న్యూఢిల్లీ, మార్చి 24:** ఒకప్పుడు యుపిఎ ప్రభుత్వంలో ప్రజాప్రతి నిధ్య చట్టంలో సవరణలు తెస్తూ చేసిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించిన రాహుల్ గాంధీ ఇపుడు అదే సెక్షన్‌కింద అదే నిబంధన కింద లోక్‌సభ సభ్యుడుగా అనర్హత వేటుకు లోనయ్యారు. 2013 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఒక రూలింగ్ ఇచ్చింది. ఎన్నికైన ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏదేని కేసులో కనీసం రెండేళ్ల జైలుశిక్షకు లోనయితే వారిని వెంటనే వారు ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టసభలనుంచి అనర్హులుగా ప్రకటించాలని రూలింగ్ ఇచ్చింది. అంతేకాకుండా అప్పీలుకు మూడునెలల వ్యవధిలో పనిలేకుండా ముందు అనర్హత వేటు వేయాలని నిర్ణయించింది. ఐదునెలల తర్వాత అప్పటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ప్రభుత్వం కేంద్రంలో హడావిడిగా ఒక ఆర్డినెన్స్‌ను తెచ్చింది. ఈ నిబంధనను సవరించాలని నిర్ణయించింది. అ సమయంలో స్వయంగా రాహుల్ గాంధీయే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ చర్య పూర్తిగా అసంబద్ధమైనదని పేర్కొన్నారు. ఆతర్వాత కాంగ్రెస్‌పార్టీ ఈ ఆర్డినెన్స్‌ను రద్దుచేసింది. తర్వాత ఎన్నికల్లో 2014లో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇపుడు అదే నిబంధనతో లోక్‌సభ రాహుల్‌గాంధీని అనర్హుడిగా ప్రకటించడం గమనార్హం.

## మోడీజీ! లక్షద్వీప్ ఘటన మరిచిపోయారా?

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 24:** రాహుల్‌గాంధీని పార్లమెంట్ నుంచి బర్తరఫ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,ప్రజాస్వామిక విలువలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. లక్షద్వీప్ ఎంపీ మహమ్మద్ ఫైజల్‌కు కోర్టులో శిక్ష పడిన సందర్భంలో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఫైజల్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేస్తే... కేరళ హైకోర్టు స్టే ఇచ్చిందని, ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకోకుండా కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్రవమోడీకి ఎందుకు తొందరా? అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. కేరళ హైకోర్టు ఇచ్చిన స్టే కేంద్ర బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని,అయితే సుప్రీంకోర్టు కేరళ హైకోర్టు ఇచ్చిన స్టేను సమర్థించిందని ఆయన తెలిపారు. లక్ష ద్వీప్ ఎంపీ మహమ్మద్ ఫైజల్ స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీఐ నోటిఫికేషన్ ఇచ్చి కేరళ హైకోర్టు స్టేతో తిరిగి వాపస్ తీసుకోవాల్సి వచ్చిందని,ఫైజల్ ఎంపీగా కొనసాగుతన్నారని ఆయన గుర్తు చేశారు. లక్షద్వీప్ ఘటన తెలిసి కూడా ప్రధాని నరేంద్రమోడీ ఎందుకు తొందరపడ్డారని,రాహుల్‌గాంధీ విషయంలో నరేంద్రమోడీకి ఎందుకు అంత తొందరా? అని వినోద్‌కుమార్ నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వ పదవి నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బహిష్కరించడం అప్రజాస్వామికమని,అనైతికమని,ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయన మచ్చ అని వ్యాఖ్యానించారు.

# ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యాయత్నం

### ఓయులో తీవ్రఉద్రిక్తత.. పలువురి అరెస్టు

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 24, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ విద్యార్థి నేతలు తలపెట్టిన మహాదీక్ష ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు ఎక్కడికక్కడే విద్యార్థులను అరెస్టులు చేశారు. విద్యార్థి నిరుద్యోగ మార్చ్ ర్యాలీకి పిలుపునివ్వగా, ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు క్యాంపస్ గేట్లు మూసివేశారు. అయినా దీక్షకు దిగేందుకు పలువురు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు యత్నించడంతో ఒక్కసారి ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు ఆకస్మాత్తుగా వచ్చిన ఎంఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్, బిసి విద్యార్థి సాయికుమార్‌గౌడ్ వారి వెంట బాటిళ్లల్లో తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు పెట్రోల్ బాటిళ్లను లాక్కొని వారిని రక్షించి స్టేషన్‌కు తరలించారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీకి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు రేవంత్‌రెడ్డి దీక్షను నిరసిస్తూ బిఆర్‌ఎస్వీ నాయకులు కూడా ఆర్ట్స్ కాలేజ్ వైపు వస్తున్న బిఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన్య కార్యదర్శి చటారి దశరథ్, నాగారం ప్రశాంత్, రమేష్‌గౌడ్, నాగేందర్‌రావు, అవినాష్, ప్రశాంత్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ నిరుద్యోగ దీక్ష పేరుతో నిరుద్యోగులు, విద్యార్థులను రెచ్చగొట్టి వారితో రాజకీయాలు చేయాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ఆర్ట్స్ కాలేజ్ వైపువచ్చిన వారిని వచ్చినట్లే విద్యార్థులను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. ఓ.యూ గేట్లను మూసివేశారు. లోపలికి ఎవరిని రాకుండా ఓ.యూ సెక్యూరిటీ, పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికి పోలీసులు ఒకవైపు ఉంటే మరోవైపు నుంచి మహాదీక్షకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించారు. ఉదయం విద్యార్థి నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తుండగా ఓ.యూ జేఏసీ అధ్యక్షులు మిదతనపల్లి విజయ్, జేఏసీ అధ్యక్షులు భీంరావు నాయక్, బండి నరేష్, వెంకట్ యాదవ్, శరత్‌నాయక్‌లను అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. మరోవైపు ముందస్తుగా పవతిపల్లో ఉన్న పలువురు విద్యార్థి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ కేసులో నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని, కమిషన్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సీ వ్యవహారంలో జ్యుడిషియల్ విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. కాగా 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఇన్స్‌పెక్టర్ ఎల్.రమేష్ నాయక్ పేర్కొన్నారు. పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించిన శ్రీకాంత్‌పై సెక్షన్ 309 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ పేర్కొన్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ సునిల్ దత్, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఈ బందోబస్తులో పాల్గొన్నారు.



ఆర్ట్స్‌కాలేజీ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నిస్తున్న విద్యార్థులు

### బడా కంపెనీల పేరిట గోల్‌మాల్ సంస్థలు ఏర్పాటు..

# రుణాలు ఇప్పించే నెపంతో అమాయకుల లూటీ

### సిసిఎస్‌కు చిక్కిన నలుగురు ఢిల్లీ కేటుగాళ్లు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రిలయన్స్ సహా పలు బడా కంపెనీల పేరిట గోల్‌మాల్ సంస్థలను ఏర్పాటు చేసి అతి తక్కువ వడ్డీకి కోట్ల రూపాయలు రుణ ంగా ఇప్పిస్తామని నమ్మించి అమాయకుల నుంచి లక్షలాది రూపాయలను దండుకుని బిచాణి ఎత్తేస్తున్న ఢిల్లీకి చెందిన ఓ అమాంబాపతు సంస్థ గుట్టును సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా నలుగురు కేటుగాళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి స్నేహా మెహ్రా శుక్రవారం మీడియాకు వెల్లడించారు.



అమాయకులను రుణాల పేరిట మోసం చేస్తున్న ఢిల్లీకి చెందిన మోసకారి సంస్థకు చెందిన నలుగురి అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సిసిఎస్ డిసిపి స్నేహా మెహ్రా. ఫోటోలో ఎసిపి ప్రసాద్ కూడా ఉన్నారు.

హైదరాబాద్‌కు చెందిన ఓ సీనియర్ సిటిజన్ తన ఇంటి నిర్మాణం కోసం తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే సంస్థ కోసం గూగుల్‌లో వెతుకుతున్న తరుణంలో రిలయన్స్ క్యాపిటల్ పేరిట ఓ కంపెనీ తారసపడింది. ఈ కంపెనీ నిజంగా రిలయన్స్‌దేనని అతను భావించి సదరు కంపెనీ ప్రతినిధులతో మాటలు కలిపి రుణం కోసం ప్రయ త్నించాడు. ఇందుకు సదరు కంపెనీ ప్రతినిధులు కూడా మీరు అడిగినంత రుణం, తక్కువ వడ్డీకి ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇందుకుగానూ దరఖాస్తు ఫీజు, జిఎస్‌టి ఫీజు ఇతర పీజులు అంటూ మూడు నెలల వ్యవధిలో సదరు సీనియన్ సిటిజన్ నుంచి 30 లక్షల రూపాయలు వసూలు చేశారు. ఈ డబ్బులను గూగుట్ పే, ఫోన్ పేతో పాటు బ్యాంకుల ద్వారా బదిలీ చేయించుకున్నారు. దీని తరువాత మీరు కోరినంత రుణం మంజూరయ్యిందని ఓ లేఖ పంపారు. ఇది నిజమని నమ్మిన సదరు సీనియర్ సిటిజన్ సంబరపడిపోయాడు. అయితే మరుసటి రోజు నుంచి తనకు రుణం మంజూరు చేసిన కంపెనీ ప్రతినిధుల ఫోన్‌లు స్విచాఫ్ చేయడంతో తా ను మోసపోయానని భావించి గత ఏడాది డిసెంబర్ 29వ తేదీన సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు బాధితుడు ఇచ్చిన సెల్‌ఫోన్ల ఆధారంగా భిన్న కోణాల్లో విచారణ చేయగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్న మ్యాజిక్ ట్రిప్ ఇండియా అనే అమాం బాపతు కంపెనీదిగా తేలింది. ఈ కంపెనీ దేశ వ్యాప్తంగా అమాయకులను ఒక పథకం ప్రకారం ఎంచుకుని వారికి కోట్లాది రూపాయల రుణం ఇస్తామని, తక్కువ వడ్డీ వుంటుందని నమ్మించి, పలు రకాల ఫీజుల కింద 25 నుంచి 50 లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలుచేసి ఆనక బోర్డు తిప్పేస్తుంటుంది. ఈ కంపెనీయే హైద రాబాద్‌కు చెందిన ఓ సీనియర్ సిటిజన్‌ను 30 లక్షల రూపాయలను ముంచినట్లు తేలింది. వాస్తవానికి ఈ కంపెనీ ఓ కాల్ సెంటర్ కంపెనీగా తేలింది. అనేక రకాల మోసాలకు కేరాఫ్‌గా వుండే కంపెనీగా తేలింది. దీంతో సైబర్ క్రైం పోలీసులు ఢిల్లీ వెళ్లి సదరు కంపెనీ యజమాని హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన తరుణ్ ఓసా (31), భాగస్వామి గురుచరణ్ సింగ్ (26), మేనేజర్‌గా వున్న యోగేంద్ర సింగ్ బడోరియా (29), కంపెనీలో టీం లీడర్‌గా వున్న షహదత్ అన్సారి (25)లను అ రెస్టు చేశారు. వీరు కూడా ఫరీదాబాద్ వాస్తవ్యులు కావడం గమనార్హం. వీరిపై చీటింగ్‌తో పాటు ఐటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదే సమయంలో ఇదే కం పెనీలో పనిచేస్తున్న నవీన్ కుమార్ (25), ప్రేంవీర్ సింగ్ (24), జ్యోతికుమార్ (20), జాన్వి తివారి (21), అమిత్ సింగ్ ఫత్యాల్ (20), అనైడా (23), సౌమ్య (20), రీమా (25), మమత కుమారిలకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అరెస్టు చేసిన నలుగురు నిందితుల నుంచి 17 సెల్‌ఫోన్లతో పాటు ఏడు లాప్‌టాప్‌లు, ఒక సిపియును జప్తు చేశారు. ఈ తరహా మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని డిసిపి స్నేహా మెహ్రా కోరారు. ఈ సమా వేశంలో సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4 శాతం డిఎ పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 24:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఉద్యోగులందరికీ కరువు భత్యం(డిఏ) నాలుగు శాతం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోదం తెలిపారు. దాంతో, ప్రస్తుతం 38 శాతంగా ఉన్న డిఎ 42 శాతానికి పెరగనుంది. ఈ పెంపు వల్ల కేంద్ర ఖజానాపై అదనంగా రూ.12,815 కోట్ల భారం పడనుందని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. 2023, జనవరి 1 నుంచి ఈ పెంపు వర్తిస్తుందని వెల్లడించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు డిఎను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా డిఎను కేంద్రం లెక్కించింది. ఈ నిర్ణయంతో 47.58 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 69.76 లక్షలమంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది.

# దద్దరిల్లిన 'విద్యుత్ సౌధ'

### డిమాండ్ల పరిష్కారానికి రోడ్డెక్కిన విద్యుత్ ఉద్యోగులు

### ఆర్టిజన్లకు తగినంత ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్

### చలో విద్యుత్ సౌధకు భారీగా తరలివచ్చిన ఆర్టిజన్లు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగుల నినాదాలతో ఖైరతాబాద్ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఉద్యోగులంతా విద్యుత్‌సౌధను అష్టదిగ్బంధనం చేశారు. వేతన సవరణ, ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్ సౌకర్యం, ఆర్టీజన్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఛలోవిద్యుత్‌సౌధ కార్యక్రమానికి 24సంఘాలతో కూడిన తెలంగాణ రాష్ట్రపవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిఎస్‌పిఈ జేఏసీ) పిలుపునిచ్చింది. ఈనేపథ్యంలో జేఏసీ పిలుపు మేరకు గ్రేటర్ హైదరాబాద్



నుంచే కాకుండా తెలంగాణ జిల్లాలనుంచి విద్యుత్ ఉద్యోగులు ,ఇంజనీర్లు, ఆర్జిన్ కార్మికులు పెద్దఎత్తున విద్యుత్‌సౌధకు చేరుకున్నారు. నిర్వాహకులు ఆఫీసు ప్రాంగణంలో ధర్నా వేదికను ఏర్పాటు చేసుకున్నారు. ఆశించిన దానికంటే అధికసంఖ్యలో ఆర్టీజన్ కార్మికులు పెద్దఎత్తున ధర్నాకు తరలిరావడం అప్పటికే విద్యుత్ ఉద్యోగులతో ఆప్రాంగణమంతా నిండిపోయింది. అధనంగా వచ్చిన వాళ్లంతా ప్రధాన కార్యాలయం ముందున్న రహదారిపైనే నిలబడాల్సి వచ్చింది. ఇటు ఖైరతాబాద్ చౌరస్తానుంచి పంజాగుట్టవరకు రోడ్డంతా ఆర్టిజన్ కార్మికులతో నిండిపోయింది. దీంతోలక్డీకపూల్, ఖైరతాబాద్ చౌరస్తా, పంజాగుట్ట,సోమాజిగూడ, ఎర్రమంజిల్ పరిసర ప్రాంతాలన్నీ రద్దీగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది... అప్రమత్తమైన పోలీసులు ఖైరతాబాద్ చౌరస్తా నుంచి పంజాగుట్టవైపు వెళ్లే రోడ్డుమార్గాన్ని బారికేడ్లతో మూసివేశారు. అసెంబ్లీమీదుగా వచ్చిన వాహనాలను రాజ్‌భవన్ మీదుగా బేగంపేట్‌వైపు మళ్ళించారు. రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి పంపిచగా మధ్నాహ్నం మూడు తర్వాత ఆప్రాంతామతా ఖాళీ కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**ప్రభుత్వం మొండివైఖరి వీడాలి : జెఎసి కన్వీనర్ రత్నాకర్‌రావు, చైర్మన్ సాయిబాబు**

ఉద్యోగుల వేతనాలను వెంటనే సవరించాలని, 1999 నుంచి 2004 మధ్యకాలంలో విద్యుత్ సంస్థల్లో నియమితులైన ఉద్యోగులందరికీ ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్ సదుపాయాన్ని కల్పించాలని ,ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పవర్ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, చైర్మన్ సాయిబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సౌధలోపల ఏర్పాటు చేసిన ధర్నా వేదికపైనుంచి వీరు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యలను ఇప్పటికే పలు మార్లు ఇటు యాజమాన్యం, అటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ,అయినా వారి నుంచి కనీసం స్పందన లేకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హరితహారం మొక్కలకు ప్రాజెక్టు భూములు

### అధికారులతో సిఎస్ శాంతికుమారి విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తెలంగాణాకు హరితహారం కార్యక్రమంలో నీటిపారుదలశాఖకు చెందిన అనువైన భూములు గుర్తించి వాటిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. హరితహారం, పల్లె ప్రగతి, కంటివెలుగు, ఆరోగ్య మహిళ, వేసవిలో అగ్నిప్రమాదాల నివారణ, పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ఇళ్ల స్థలాల సేకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సిఎస్‌తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, పి అండ్ ఆర్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రెవెన్యూశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, రవాణ, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ ఎస్‌ఎం రిజ్వీ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణ, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ యోగితారాణా, అగ్నిమాపక శాఖ డిజి వై నాగిరెడ్డి, పిసిసిఎఫ్ డోబ్రియాల్‌లు వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో అనువైన స్థలాల్లో హరితహారం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రారంభం కానున్న 2023-24 హరితహారంలో ఆయా జిల్లాల్లోని నీటిపారుదల ప్రాజెక్టుల కింద ఉన్న స్థలాలను గుర్తించాలని తెలిపారు. బృహత్ ప్రకృతి వనాలకు అవసరమైతే అటవీ భూములపై ప్రణాళిక తయారుచేయాలన్నారు. ఏప్రిల్ మాసాంత వరకల్లా హరితహారం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు అగ్నిప్రమాదాల బారినపడకుండా తగు ముందు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్‌లకు సూచించారు. అగ్నిప్రమాదాల నివారణ కేవలం అగ్నిమాపక శాఖపైనే వదలకుండా అన్ని ప్రభుత్వ విభాగాలను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశమున్న వాటిపై ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సిఎస్ కోరారు.

ఏప్రిల్ 4వ తేది నుంచి 13వ తేది వరకు జరగనున్న పదవి తరగతి పరీక్షలకు 4.94లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఈ పరీక్షల నిర్వహణలో పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 86.60లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 14.23 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేశామన్నారు. 10.73 లక్ష మందికి ప్రిస్కిప్షన్ అద్దాల పంపిణీ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. జిల్లాలోని కంటి వెలుగు, ఆరోగ్య మహిళ శిబిరాలను కలెక్టర్లు సందర్శించి ఉత్తమ సేవలందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌లను ఆదేశించారు. పేదలకు నివాస భూములను పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో 1039 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని తెలిపారు. వీటికి సంబంధించి పూర్తిస్థాయి నివేదికలను పంపాలని జిల్లా కలెక్టర్‌లను కోరారు.

## వరల్డ్‌కప్ కోసం శ్రేయాస్ సర్జరీ వాయిదా!

**న్యూఢిల్లీ, మార్చి 24 :** భారత మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ వెన్ను సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నాడు. ఈ గాయంవల్లనే ఆసీస్‌తో తొలిటెస్టు ఆడలేకపోయిన అయ్యర్ నాలుగో టెస్టులో కూడా బ్యాటింగ్‌కు దిగలేదు.



వెన్నెముకకు సర్జరీచేయించుకోవాలని బిసిసిఐ సూచించింది. లండన్ లేదా మరోచోట అయ్యర్‌కు సర్జరీ జరుగుతుందనికూడా ప్రచారం జరిగింది కానీ సర్జరీ జరిగితే ఆరేడునెలలపాటు విశ్రాంతి అవసరం అవుతుంద,ఇ అదే జరిగితే ఐపిఎల్ 2023తోపాటు వన్డే ప్రపంచకప్‌కు దూరం అయ్యే ఛాన్స్ ఉంది. యువరాజ్ లాంటి ఆటగాడు కేన్సర్‌తో పోరాడుతూనే 2011లో టీమిండియాకు వరల్డ్‌కప్ అందించాడు. అయ్యర్‌కూడా ఎలాగైనాసరే వరల్డ్‌కప్ ఆడాలన్న పట్టుదలతో ఉన్నాడు. సర్జరీతో కప్ పోటీకి దూరం అవుతానన్న భావనతో ఇప్పుడిప్పుడే సర్జరీచేయించుకోకూడదని డిసైడ్ అయ్యాడు. వన్డే వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ సలహాకు విరుద్ధంగా నిర్ణయించుకున్నాడు. అందుకే వెన్ను సమస్యను ససరిచేసుకోడానికి సర్జరీచేయించుకోవాలని ఎన్‌సిఎ సూచనను కూడా అయ్యర్ తిరస్కరించాడు. నొప్పి తగ్గించడంకోసం అయ్యర్‌కు ఇటీవలే ఆరు ఇంజెక్షన్లు ఇచ్చారు. వైద్యుల సలహామేరకు ప్రస్తుతం ఇంటివద్దనే విశ్రాంతిలో ఉన్న శ్రేయస్ ఆయుర్వేద చికిత్సనను పొందుతున్నాడు. సర్జరీని వాయిదావేసుకోవడంతో ప్రీమియర్‌లీగ్ తొలి అర్థభాగానికి దూరం అయ్యే అవకాశం ఉంది. నొప్పి తగ్గిన తర్వాత మెల్లగా ఎక్సర్‌సైజులుచేస్తున్నాడు. ఇంతకుముందుకూడా అయ్యర్ ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కుముందు పునరావాసకేంద్రంలో ఉన్న అయ్యరక్ష్ ఆక్యుపంక్చర్‌చికిత్స పొందాడు. ఐపిఎల్ ఆరంభ మ్యాచ్‌లకు అయ్యర్‌దూరం కానుండటంతో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కొత్తకెప్టెన్‌ను నియమించనుంది. నితీశ్‌రాణా, టిమ్‌సౌథీల్లో ఒకరు కెప్టెన్‌గా ఎంపికయ్యే అవకాశం ఉంది.

# గాయాలతో ఐపిఎల్‌కు దూరం అవుతున్న పేసర్లు!

**ముంబయి, మార్చి 24:** ఐపిఎల్ 2023 సీజన్ దగ్గరపడుతున్నకొద్దీ జట్లలో కీలకంగా ఉన్న ఆటగాళ్లకు గాయాలు రావడంతో షాకులు తగులుతున్నాయి. ప్రత్యేకించి రెండు జట్లకు కీలకంగా ఉన్న యువపేసర్లు ఇద్దరు గాయాలతో సీజన్‌కు దూరం అయ్యేలా ఉన్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ యువపేసర్ ముఖేష్‌చౌదరి ఒకడు అయితే మరోపేసర్ లక్నో సూపర్‌ఝెయింట్స్ ఎడమచేతివాటం పేసర్ మొహిసిన్‌ఖాన్. గత ఏడాది డిసెంబరులో విజయ్ హాజారే ట్రోఫీలో మహారాష్ట్ర తరపున ముఖేష్ ఆడాడు. చతర్వాత వెన్నునొప్పితో ఇబ్బందిపడ్డాడు. రంజీట్రోఫీ ఆడేముందు ఆతనికి కనీసం వారంరోజుల విశ్రాంతి అవసరం అని వైద్యులు సూచించారు. కానీ వారం రెస్ట్ తర్వాతకూడా కోలుకోలేదు. ఈక్రమంలోనే రంజీట్రోఫీకి పూర్తిగా దూరం అయ్యాడు. అప్పటినుంచి ముఖేష్ రాకపై సస్పెన్స్ కొనసాగుతోంది. అలాగే గత ఏడాది భుజం నొప్పితో ఆటకు దూరం అయిన మొహిసిన్‌ఖాన్‌కు శస్త్రచికిత్స అవసరం అయింది. గత ఏడాది టీమిండియానుంచి ఆతనికి పిలుపురావాల్సిఉంది. కానీ భుజం గాయంతో ఆడలేదు. గత ఏడాది తొమ్మిది మ్యాచ్‌లు ఆడినమొహిసిన్‌ఖాన్ 14 వికెట్లతో రాణించాడు. పవర్‌ప్లేలో బౌలింగ్ చేసినా కూడా ఆరుకన్నా తక్కువ ఎకానమీతో ఆకట్టుకు న్నాడు. కానీ ఆతడు ఇప్పటికీ పూర్తిగా కోలోఉకోలేదని తెలుస్తోంది. ఆతను ఐపిఎల్ ఆడుతున్నట్లా లేనట్లా అనిలక్నోఫ్రాంచైజీ యాజమాన్యానికి కూడా స్పష్టత లేదని సమాచారం.





## కెకెఆర్ కెప్టెన్‌గా సునీల్‌నరైన్

**కోల్‌కతా, మార్చి 24:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శ్రేయస్ అయ్యర్ వెన్నునొప్పితో దూరం అవుతుండగా ఆతని స్థానంలో ఐపిఎల్ అనుభవం ఉన్న సీనియర్ ఆటగాడు సునీల్ నరైన్ పేరును జటు మేనేజ్‌మెంట్‌పరిశీలిస్తోందని ప్రచారం ఊపందుకుంది. కోల్‌కత్తాజట్టు కెప్టెన్సీ రేసులో స్టార్ ఆల్‌రౌండర్లు షకీబ్ అల్‌హసన్, సునీల్‌నరైన్, రస్సెల్‌లు ఉన్నాడు. అయితే కెకెఆర్‌టీమ్ మాత్రం సునీల్‌నరైన్‌వైపే మొగ్గుచూపిస్తోంది ఐపిల్ చరిత్రలో అత్యంత సీనియర్ అయిన క్రికెటర్లలో సునీల్‌నరైన్ ఒకడు. ఆతడు ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 148 మ్యాచ్‌లు ఆడాడు. కెకెఆర్‌జట్టులో సీనియర్ ఆటగాడిగ ఆకూడా నరైన్ ఉన్నాడు. కెకెఆర్ తరపున 170 వికెట్లుసాధించాడు. యుఎఇటి20 లీగ్‌లో కోల్‌కత్తాఫ్రాంచైజీ అబూదాబి నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. టోర్నీలో అబూదాబి నైట్‌రైడర్స్ పదిమ్యాచ్‌ల్లో ఒకటి మాత్రమే గెలిచింది. అయినా కూడా నరైన్‌కు ఉన్న అనుభవంచూసి మరోసారి ఆతడికే జట్టుపగ్గాలు అప్పగించాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్‌చూస్తోంది. ఇక ఐపిఎల్ 16వ సీజన్ ఈనెల 31నుంచి ప్రారంభం కానుంది. కెకెఆర్ తమ తొలిమ్యాచ్ ఏప్రిల్ ఒకటిన పంజాబ్‌కింగ్స్‌తో తలపడనున్నది.

వార్త

ఎంత ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు.

–గాంధీజీ

# మనిషి చేస్తున్న ద్రోహమే ఇది!


తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా మానవాళితో ప్రకృతి వ్యవహరిస్తున్నది. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒక దానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాపట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో చివరకు ప్రభుత్వాలు చేస్తున్న,చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే అడవుల నరికివేత, కొండలను తొలచిప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతున్నదని స్పష్టంచేసింది.భారత్‌లో దాదాపు రోజుకు 330ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికల్లోవెల్లడించింది. బొగ్గు గనులు,థర్మల్ విద్యుత్ కేంద్రాలు,పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్‌సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవికాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోలు,డీజిల్ వంటి ఇంధనాలు వాడకం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.వాహనకాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది.పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలాప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నందునే రుతువులు గతులు తప్పుతున్నాయి. సకాలంలో వర్షాలు కురవడం లేదు.కురిస్తే ఒకేసారి ఒకేప్రాంతంలో కుంభవృష్టికురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అకాలవర్షాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ అకాలవర్షాలతో వ్యవసాయరంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. అవేకాదు వరదలు,తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.యేటాదాదాపు 380కి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలుసంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఈఉపద్రవాలతో ప్రాణాలు వదులు తుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు.అయితే కొన్నిసందర్భాల్లో పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ప్రాణనష్టాలను తగ్గించగలుగుతున్నారు.కేవలం పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు.సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధిసాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు.గత వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానాం ప్రావెన్స్‌లో 2021లో ఒకటేరోజు 475 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ఇక ఉత్తరాఖండ్ గురించి పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు, ఏ రూపంలో ముంచుకొస్తాయో భూకంపాలు విరుచుకుపడుతాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీమూల్యం చెల్లించక తప్పదు.

> ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

> చెడుకు ప్రతీకారం చెడుద్వారానే తీర్చుకోవడం తమ హక్కు అనుకుంటారు మానవులు. అలా చేయలేకపోతే వాళ్ల స్వేచ్ఛకు భంగం వాటిల్లినట్లు బాధపడతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### ప్రత్యేక హోదాపై కుప్పిగంతులు!

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్ర మంత్రులు ఎవరికి తోచిన భాష్యం వాళ్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అసలు హోదా డిమాండ్ చేసింది. బిజెపి సీనియర్ నేతలు వెంకయ్యనాయుడుగారు, అరుణ్‌శౌరిగారు అదీ రాజ్యసభలో. వారిడిమాండ్‌మేరకు ఆనాటిప్రధాని అదేసభలోహామీ ఇచ్చారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఆ మేరకు పార్లమెంటులో బిల్లు పెట్టి హామీల అమలు చేయవచ్చు. విశ్వసనీయత, నిజాయితీ లేని పాలకులవలన ప్రజాస్వామ్యం వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది.ఒకరు ముగిసిన అధ్యాయంఅంటారు. మరొకరు ఏ రాష్ట్రానికి హోదా లేదంటారు. మరొకరు ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదా ఇస్తే దేశంలో అశాంతి వస్తుందంటారు. హోదా అడిగిన పెద్దలకు ఇవేమీ తెలియవా? మెడలు వంచి తీసుకువస్తామని ప్రజలను మభ్యపెట్టిన నేతలు తేలుకుట్టిన దొంగలా మొహంచాటేస్తున్నారు. నైతిక నిబద్ధత లేని నేతలకు ప్రజలు తగినబుద్ధి చెప్పాలి.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న వైరస్

తెలుగు రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాపిస్తూ వేలాది మందిని తీవ్ర అస్వస్థకు గురిచేసే అవకాశం ఉందన్న జాతీయఆరోగ్యశాఖ హెచ్చరికల పట్ల రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. పెద్దఎత్తున సభలు, సమావేశాలు, రోడ్‌షోలు జరుగుతుండడం,పండుగల,తీర్థయాత్రలపేరిట ప్రజలు యాత్రలు చేస్తుండడం, ప్రజలు మాస్కులు ధరించకపోవడం ముఖ్య కారణాలుగా ఆరోగ్యశాఖ పేర్కొంది. పెద్దసంఖ్యలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సదరు వైరస్ బారిన పడుతుండడం ఆందోళనకరం. ఈ వైరస్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సత్వర చికిత్సఅందించే ఏర్పాట్లు తక్షణంచేయాలి. వ్యాధి నిర్ధారణ కోసం కావాల్సిన కిట్లను అందుబాటులోకి తేవాలి. సదరు వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకురావాలి. ఇ

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వరకట్న వధ

ప్రజలకు సేవలు అందించడంలో కేరళ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందే ఉంటుంది.నేరాలు తిరస్కరింపబడతాయి. లేదా శిక్షింపబడతాయి.అయితే కేరళప్రభుత్వం నూతనంగా ఒక కొత్త నిబంధన తీసుకువచ్చింది.దానిప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా కట్నం తీసుకోలేదని ధృవపరుస్తూ తెలియచేసే నోడౌరీ డిక్లరేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకంతో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది.

–బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అదృశ్య శక్తులపై విచారించాలి!

వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు పురోగతిపై సుప్రీం కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేసింది.అయితే అసలు దర్యాప్తు సిబిఐకి ఎందుకు అప్పగించవలసి వచ్చింది? ఆపైన దర్యాప్తు పక్క రాష్ట్రానికిఎందుకు మార్చవలసి వచ్చింది. హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అయినా పురోగతి లేదంటే రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు,రాజ్యాంగవ్యవస్థల విధినిర్వహణకు అవకాశం లేదన్న చేదు నిజాన్ని న్యాయవ్యవస్థ విస్మరించకూడదు. జాప్యానికి సిబిఐతోపాటు రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర, కేంద్ర పాలకులు కూడా బాధ్యులే. సిబిఐ దర్యాప్తునకు అనేక అడ్డంకులు సృష్టిస్తే దానిపై కేంద్రహోంశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని సుప్రీంకోర్టు విచారించాలి. ఈ దశలో దర్యాప్తు అధికారిని మార్చడం సమస్యకు పరిష్కారం కాజాలదు. కేసు విచారణ రోజువారీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి.

–జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆర్థికంగా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్,అసిస్టెంట్ఇంజినీర్స్,డిఎఒవంటిపరీక్షాపత్రాలు లీకయి పరీక్షలు రద్దుకావడం దురదృష్టకరం.దీనివల్ల అనేకమంది సీరియస్ అభ్యర్థులు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయి స్థైర్యం కోల్పోయి ఒక రకమైన నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటివారికి రాష్ట్రప్రభుత్వం భరోసాకల్పించాలి.అన్ని పనులు వదిలేసి అనేక అప్పులుచేసి ఎంతోవిలువైన సమయం వెచ్చించి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలకుహాజరయిన నిరుద్యోగులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.అలాగే గ్రూప్-1 లాంటి ఉన్నతోద్యోగం సాధించి బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలని అనేక మంది ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవుపెట్టి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ప్రిపేరయ్యారు. ఇలాంటి వారికి వారి సెలవు కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

–శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగాం జిల్లా

### స్వయంకృతాపరాధం!

శాసన మండలి ఎన్నికల్లో ఓటమి తర్వాత రాష్ట్రబిజెపి నేత మాధవ్‌గారుజనసేన,వైకాపాలతో తమపార్టీ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ బిజెపి,వైకాపా ఒక్కటే అన్న ప్రచారం కూడా నష్టం కలిగించిందన్నారు.అలాగే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు కూడా ప్రభావం చూపుతున్నాయన్నారు. నిజానికి రాష్ట్ర, కేంద్ర బిజెపినేతల వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలిసిన ఏ సందర్భంలోనూ వాస్తవాలు చెప్పడంలేదు.

–కృష్ణా, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయొద్దు

**భగవంతుడికంటే ధార్మికంగా నైతికదృఢతత్వంతో ఆధ్యాత్మికతతో,త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని,వారిమాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాస మహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు,స్వామిజీలు,సంతులు,పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయనేతల కోసం కొందరు పండితులు,స్వామిజీలుశాస్త్రాల ను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి.పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం,వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం.ఏదిఏమైనా పంచాంగశ్రవణ పండితులు,స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగశ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.**

దామెర్ల సాయిబాబా

ఏ శాస్త్రమైనా మదించినకొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు తదితర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని అంతర్యాన్ని, మారిన కాలమాన పరిస్థితులకనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాటిల్లోని విషయాలను అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన, వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధనాభావం కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంతవరకు ఆచరించిచూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి వేషభాషలు, ప్రవర్తన, వ్యవహారశైలి ఉండాలి. అందుకు భిన్నంగా ఉన్నట్లు ప్రజలుగ్రహిస్తే వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, పీఠాధిపతులకు, స్వామిజీలకు అపారమైన ప్రజాదరణతో వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా ప్రజలు తరలివస్తుంటే మరికొందరి స్వామిజీల ప్రసంగాలకు కొన్నిరాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది. వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొదవ లేదు.ఏదిఎప్పుడు ఎలాచేయాలో అనే వివరాలను చాలా స్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగల్లో పవిత్రమైన తెలుగు పండగ ఉగాది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూపరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు.సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవ ఆధారం. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనడం కూడా కాదనలేం. గత స్మృతులు గుర్తు తెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపేతొలి పండుగ ఇది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనవిధానంతో ఈ పండుగ కొంతవరకు ముడిపడిఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలను చేసుకునేందుకు ఈ పండుగ సందర్భంగా పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు చేసే పంచాంగశ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగురాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం కొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి?ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, వ్యక్తిగతంగా రాశుల స్థితిగతులు, తదితర విషయాలు ఈ పంచాంగశ్రవణంలో పంచాంగాలు చూసి పండితులు వివరిస్తుంటారు.అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయం వద్దనో, లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దనో సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో వింటారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఒకనాడు ఈ పంచశ్రవణానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు కూడా అందడం లేదు.దీనికితోడు పంచాంగాలు లెక్కకు మించి వస్తున్నాయి. శాస్త్రం ఒక్కటే అయినా అన్వయించే శాస్త్రజ్ఞుల ఆలోచన, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి. ఇందులో రాజకీయం ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారిపోయింది. ప్రతియేడాది రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతుంటాయి. మొన్న బుధవారం శోభకృత్ నామ ఉగాది పండుగ నాడు హైదరాబాద్‌లో అధికార పార్టీతోసహా కాంగ్రెస్, బిజెపి,టిడిపి, నాలుగు పంచాంగ శ్రవణాలు జరిగాయి. అధికార పార్టీ బిఆర్ఎస్ అధికారికంగానే రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. పలువురు మంత్రులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ నాలుగు చోట్ల పండితులు చేసిన పంచాంగ శ్రవణాలను పరిశీలిస్తే ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ప్రతిపార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురుండదని, అధికారంలో ఉన్నవారు తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నాయని చెప్పారు. శాస్త్రం ఒక్కటే. రకరకాల విన్యాసాలతో,అభినయాలతో కొందరు పండితులు చేసిన,ఇలాంటి శ్రవణాల వల్ల వారి పట్లే కాదు పవిత్రమైన వేదాలు,పవిత్ర గ్రంథాలపై భక్తి,గౌరవాలు

## ఒక్క మాట

సన్నగిల్లు తున్నాయి, ఇలాంటి పంచాంగ శ్రవణాల వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది.అందరు అలానే చేస్తున్నారని చెప్పడంలేదు కాని అధికశాతం ఆ బాటలోనే పయనించడం దురదృష్టకరం. ప్రజా ప్రభువులను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నో మార్గా లున్నాయి.కానీ అత్యంత పవిత్రమైన శాస్త్రాన్ని వాడుకోవడం ఏ మాత్రం ధర్మం కాదు. ముఖ్యంగా హిందుమత సంప్రదాయాల ను, దైవాలను విశ్వసించేవారిలోఎలాంటి ప్రభావం చూపుతున్నా యో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. ఏదో విమర్శల కోసమో, తప్పుపట్టడం కోసమో ఇది రాయడం లేదు. క్షేత్రస్థాయిలో సామాన్యుల భావాలను, వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా, మరెంత అభివృద్ధి సాధిస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరు గుతున్న మానసిక ఒత్తిడిల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవం పట్ల మొగ్గుచూపేవారి సంఖ్య పెరుగుతున్నది. గతంలో ఆరుపదులు దాటినవారు మాత్రమే గుడికి వెళ్లేవారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నాపెద్ద అందరూ దేవాలయాలకు వెళ్లుతున్నారు. దేవునికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయో అనే అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. మరోకపక్క దేవుడి సొమ్మును భోంచేసేవారు తక్కువ సంఖ్యలో లేరు. దేవుడి సొమ్మును దొంగలించిన వారు భూములను ఆక్రమించిన వారు ఎదుర్కొనే బాధలను కశ్యపశాస్త్రం వెల్లడిస్తున్నది. సంసారమగ్నుడైన మానవుని మనోవ్యాకులతలను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో తత్వరరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి వాటి పరమార్థం ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అందుకే వారు ఎంతో సమన్వయశీలురుగా, నియమనిష్టపరులుగా, ఆదర్శప్రాయులుగా, పూజ్యనీయులుగా ప్రజలకు కన్పించాలి. అంతేకాదు వారి ప్రవచనాలు సామాన్యమానవులను ముఖ్యంగా రాజకీయనేతలను సాక్షాత్తు శ్రీరాముడు వంటి దైవాలతో పోల్చితే వారి గౌరవమే వారే దిగజార్చుకున్నట్ల వుతుందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. భగవంతుడ్ని మెప్పించ గల్గిన నిజమైన, నిస్వార్థ,నిరాండబర భక్తులు ఎవరైనా ఈ కలియుగంలో ఉంటే పోల్చడం కొంతవరకు సమంజసం కావచ్చేమోకానీ అలాంటి వ్యక్తులు కానీ,పరిస్థితులు కాని దుర్భిణి పెట్టి వెతికినా కన్పించరు. భగవంతుడికంటే ఆచరించిచూపించే నిజమైన భక్తులే గొప్పవారనే విషయాన్ని భారతంలోని వ్యాసుడు చాలాస్పష్టంగా పేర్కొన్నారు. కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించి పాండవులకు రాజనీతి బోధించమని అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యులను సాక్షాత్తు శ్రీకృష్ణుడు అభ్యర్థించాడు. తాను మరణానికి చేరువలో ఉన్నానని, నోరు రావడం లేదని, జ్ఞాపక శక్తి లేదని, ఈ దశలో తాను ఏమీ చెప్పలేనని, భీష్ముడు నిస్సహాయత వ్యక్తం చేశాడు. నీకు జ్ఞాపక శక్తితోపాటు అన్నిశక్తులను ఇస్తున్నాను నీ మనువలకుధర్మప్రబోధం చేయమని శ్రీకృష్ణుడు కోరాడు. ఆ శక్తులన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించే కంటే సాక్షాత్తు భగవత్‌స్వరూపుడు వైన నీవే అదేదో చెప్పొచ్చు కదా అని భీష్ముడు సందేహం వెలబెట్టాడు. కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభం కానున్న సమయంలో అర్జునుడికి భగద్గీత బోధించాను, అతనికి కొంచెం కూడా అర్థమైనట్లు కన్పించలేదు. నీ నూటయాభై సంవత్సరాల అనుభవం ఆదర్శం, త్యాగం, జీవనశైలితో శాస్త్రాన్ని వడబోసి బోధిస్తే నమ్మకం కలుగుతుందని, వారు ఆచరిస్తారని శ్రీకృష్ణుడు స్పష్టం చేశారు. భగవంతుడి కంటే ధార్మికంగా నైతిక దృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారి మాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాసమహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ పండితులు, స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# నిరుద్యోగులకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత!

రావుల రామ్మోహన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో 2014లో నియామకాల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకుపోవడానికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ఏర్పాటు చేసి 2015లో బోర్డులో పూర్తిస్థాయిలో సభ్యులను నియమించారు. 2015 నుండి 2018 వరకు వివిధ నోటిఫికేషన్లు జారీచేసిన టిఎస్‌పిఎస్సీ దాదాపు 34వేల ఉద్యోగాలు సాఫీగానే భర్తీ చేశారు. చిన్నచిన్న లోపాలు తప్పితే ఎక్కడా పెద్దగా వివాదాలు లేకుండా నియామక ప్రక్రియ పూర్తి చేసి ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు ఆదర్శంగా నిలిచారు. గురుకుల, టిఆర్టి, గ్రూప్-2, గ్రూప్-4, ఫారెస్ట్ విభాగం, సాఫ్ట్‌నర్స్, వాటర్ గ్రిడ్, స్టాటికల్ ఆఫీసర్స్, హాస్టల్ వెల్ఫేర్ తదితర పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేశారు. పోలీసు డిపార్ట్‌మెంట్ విభాగాల్లో 2015,2018లో కలిపి26వేల ఉద్యోగాలు భర్తీచేశారు.2018లో గురుకుల బోర్డు ద్వారా నాలుగువేల గురుకుల టీచర్లను భర్తీ చేశారు.ఇతర సంస్థలు మరో పదివేల ఉద్యోగాలుభర్తీ చేశారు. 2015 నుండి 2018 వరకు అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి నోటిఫికేషన్లు జారీచేసి పరీక్షల ద్వారా దాదాపు 70వేల ఉద్యోగాలు భర్తీ చేశారు. 2018 డిసెంబర్‌లో జరిగినసాధారణ ఎన్నికలలో విజయం సాధించి రెండవసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ 2022 మార్చి8వరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల గూర్చి మాటే మర్చిపోయిది. 2022 మార్చి 9 అసెంబ్లీలో సిఎం తన ప్రసంగంలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేస్తామని వార్షిక క్యాలెండర్ ఇస్తా మని పేర్కొన్నారు.ఈ ప్రకటనతో 30లక్షల మంది నిరుద్యో గులు పుస్తకాలతో కుస్తీపట్టారు. మొత్తం40లక్షల మంది అప్లయ్ చేశారు. అభ్యర్థులు ఫీజుల రూపంలో మొత్తం 12వందల కోట్ల రూపాయలు చెల్లించారు. 80వేల ఉద్యోగాలలో భాగంగా ఇప్ప టివరకు 60వేల ఖాళీలకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి 45వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీచేసి కొన్నిరకాల పరీక్షలు నిర్వ హించి, మరికొన్ని పరీక్ష తేదీలు పెండింగ్‌లో పెట్టారు. ఇంకా 20వేల ఉద్యోగాలకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వలేదు. అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియను పబ్లిక్ సర్వీస్ కమిషన్ త్వరగా పూర్తిచేస్తారని నిరుద్యోగులు భావించారు. నిరుద్యోగులతోపాటు కొంత మంది ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఉద్యోగాలకోసం గతసంవత్సరం నుండి వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.అంతా సాఫీగా అవుతుంది అనుకుంటున్న సమ యంలో టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే ఉద్యోగులే పరీక్ష పేపర్లు లీక్ చేయడం,నిర్వహించిన నాలుగు రకాల పరీక్షలురద్దు చేయడం,జరగబోయే మరికొన్ని పరీక్ష తేదీలు రద్దు చేయడంతో అన్నిరకాల పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న 40లక్షలమందిఅభ్యర్థుల గుండెలు పలిగాయి.కుదుపునకు లోనైన నిరుద్యోగులకుబలమైన భరోసాఇచ్చే బాధ్యత ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సితోపాటుప్రభుత్వం, అన్నిరకాల పార్టీలు సంస్థలుతీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లోపు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలి.గత సంవత్సరం నుండి ఆర్థికంగా నష్ట పోయిన నిరుద్యోగులకు నిరుద్యోగభృతి చెలిస్తేరాబోయే పరీక్షల ప్రిపరేషన్‌కి ఆర్థికపరంగా కొంత ఉపశమనం కలుగుతుంది.●

# సింగరేణి ఎన్నికల నిర్వహణలో జాప్యమెందుకు?

వి.రత్నాకర్ రావు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 అక్టోబర్ 5న సింగరేణిలో కార్మిక సంఘాలకు 6వ విడత ఎన్నికలు జరిగినవి.ఈ ఎన్నికల్లో రెండోసారి టిబిజికెఎస్ అధికార టిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకొని చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ప్రక్రియను వెంటనే పునరుద్ధరించి నియామకాలు చేపిస్తామని వాగ్దానాలు చేసి గెలిచింది. తిరిగి ఎన్నికలు 2019లో జరగాల్సిఉండగా గుర్తింపు సంఘం ఆమోద పత్రం సుమారు ఆరు నెలల ఆలస్యంగా 2018 ఏప్రిల్‌లో ఇచ్చారని అప్పటి నుంచి రెండేళ్ల కాల పరిమితి లెక్కించాలని గుర్తింపు కార్మిక సంఘం పట్టుబట్టింది. అనంతరం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రెండేళ్లపాటు ఎన్నికలు జరగలేదు. కొవిడ్-19 తగ్గాక కూడా సింగరేణి ఎన్నికలు నిర్వహించలేదు. సింగరేణి సంస్థలో సుమారు 25 సంవత్సరాల క్రితం మొదట 1998లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఆరుసార్లు నిర్వహించగా 1998లో తొలిసారి, రెండవసారి 2001లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించింది. 2003లో జరిగిన 3వసారి ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలిచి నాలుగేళ్లపాటు కొనసాగింది. 2007లో 4వసారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియూసి తిరిగి 3వ సారి విజయం సాధించింది. 2012లో తెలంగాణ వాదం ఎక్కువగా ఉండటం సింగరేణి కార్మికులు కూడా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న నేపథ్యంలో 5వసారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ విజయం సాధించి నాలుగేళ్లు సాగింది. తిరిగి ఆరోసారి 2017లో గెలిచిన టిజిబికెస్ కరోనా పేరుతో కొంతకాలం ఆ తర్వాత ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తుంది.ప్రస్తుతం సింగరేణిలో 43వేల మంది పర్మిట్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 20వేలమంది పర్మినెంట్ కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడం లేదా రిటైర్ అవ్వడం జరిగింది. కొత్తగా రిక్రూట్మెంట్ లేదు. కాంట్రాక్టు కార్మికులు 10వేల నుండి 33వేలకు చేరుకున్నారు. ఆరు జిల్లాల్లో 11 ఏరియాల వారీగా విస్తరించి ఉంది. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతంలో బాగా లబ్ధిపొందింది. తిరిగి ఎన్నికలు జరిపితే రాబోయే అసెంబ్లీఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణపై బిఆర్ఎస్ సర్కార్ ఆచితూచి వ్యవహరిస్తుంది. టిబిజికెఎస్ యూనియన్ పనితీరుపై అధికార పార్టీ చేపట్టిన ఇంటర్నల్ సర్వేలో యూనియన్ పట్ల కార్మికుల్లో అసంతృప్తి ఉన్నట్లుతేలడంతో సర్కార్ ఇన్నాళ్లుగా ఎన్నికలపై నాన్చుడు ధోరణి అనుసరిస్తూ వస్తుంది. సర్కార్ కనుసన్నలలో ఉంటున్న సింగరేణి యాజమాన్యం సైతం ఎన్నికల నిర్వహణ వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందంటూ సాకు చూపుతూ వచ్చింది. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ అన్ని కార్మిక సంఘాలు జెఏసిగా ఏర్పడి ఆందోళనలు చేపట్టాయి. కార్మిక సంఘాల ఒత్తిడితో కేంద్ర కార్మిక శాఖ రంగంలోనికి దిగి




అన్ని యూనియన్ల సభ్యత్వాలతోపాటు ఎన్నికల ముందు తీసుకోవలసిన చర్యలను పర్యవేక్షించింది. సింగరేణి ఎండి శ్రీధర్ 2022జూన్ 8న రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లెటర్ రాశారు.అయితే కొవిడ్‌తోపాటు సింగరేణి ఎలక్షన్ల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై చూపితే ఇబ్బంది పడాల్సివస్తుందని భావించిన రాష్ట్ర సర్కార్ ఎన్నికలను వాయిదా వేయించాలనే పరిస్థితులు వెతుకుతున్నది. సింగరేణి మేనేజ్‌మెంట్ కూడా ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరిస్తుంది. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల జాప్యంపై సంస్థ సిఎండి,ఆర్ఎల్‌సి, సిఎల్‌సిలను ప్రతివాదులుగా పేర్కొంటూ ఏఐటియూసి యూనియన్ 2022ఆగస్టు4న హైకోర్టును ఆశ్రయించింది.మూడుసార్లు వాదనలు విన్న న్యాయస్థానం మూడు నెలలో ఎన్నికలు నిర్వహించాలని చెప్పింది. అయినా సింగరేణి మేనేజ్‌మెంట్ ఎన్నికలకు సిద్ధంగాలేకపోవడంతో తిరిగి కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లాలని ఎఐటియుసి నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో ఈనెల మార్చి 13న హైదరాబాద్‌లో అన్ని కార్మిక సంఘాలతో సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషన్ అధ్యక్షతన సమావేశమై సమీక్షించింది. ఈ సమావేశానికిసింగరేణి యాజమాన్యం రిజిస్టర్ కాబడి ఉన్న 13 కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలియచేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో యాజమాన్యం మార్చి, ఏప్రిల్,మే నెలలో బొగ్గు ఉత్పత్తికి డిమాండ్ ఉంటుందని ఈ కాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలిపింది.కార్మిక సంఘాల ప్రతినిధులు మార్చి ఆఖరిలో ఉత్పత్తి డిమాండ్ తగ్గుతుందని వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం,కార్మిక సంఘాల వాదనలు విన్న ఆర్ఎల్‌సి తిరిగి ఏప్రిల్2న సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అందులో ఎన్నికల నోటిఫికేషన్‌పై చర్చించినిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు. యాజమాన్యంపై ఒత్తిడి చేసి వేసవి కాలంలో ఎలక్ట్రిసిటితోపాటు బొగ్గు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని సాకు చూపిస్తూ సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కొంతకాలంపాటు వాయిదా వేయాలని అందుకు సమయం కావాలని ఈనెల మార్చి 17న హైకోర్టును ఆశ్రయించింది. దీని వెనకాల సర్కార్ రాజకీయ కోణంతో ఆలోచిస్తే వచ్చే 8మాసాలలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏదో కారణం చూపుతూ ఎన్నికలు అయ్యేంతవరకు వాయిదా వేయించాలని కోరుకుంటుంది. దీనిపై హైకోర్టు ఇరువురి వాదనలు వినడానికి ఏప్రిల్ 2న వాయిదా వేసింది. 2017లో జరిగిన ఎన్నికలో టిబిజికేఎస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ఘోరంగా విఫలమైంది.కారుణ్య నియామకాల ప్రక్రియను యాజమాన్యంతో కలిసి కొన్ని షరతులతో పునరుద్ధరించినప్పటికీ కార్మికులలో ఆ సంఘంపట్ల తీవ్ర వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయి.2019లో నిర్వహించాల్సిన ఎన్నికలు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం అధికార పార్టీ సంఘానికి తలొగ్గి ఎప్పటికప్పుడు ఏదో సాకు చూపుతూ వాయిదాలు వేస్తూ వస్తున్న నేపథ్యంలో ఏప్రిల్, మే నెల అనుకూల వాతావరణం ఉంటుందని ఎన్నికలు నిర్వహించాలని కార్మిక సంఘాలు జేఏసిగా డిమాండ్ చేస్తున్నాయి. ●

(రచయిత: ఏఐటియుసి సీనియర్ నాయకులు)

# యుద్ధాన్ని ఆపేందుకు స్పెయిన్ మధ్యవర్తిత్వాన్ని కోరనున్న చైనా

**బీజింగ్, మార్చి 24:** ఇటీవల రష్యాలో పర్యటించిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ యుద్ధాన్ని ఆపేందుకు తన శాంతి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌ను బీజింగ్ రావాల్సిందిగా ఆహ్వానించారు. రష్యా..ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిగా వ్యవహరించడానికి తమతోపాటు స్పెయిన్‌ను కూడా ముందుకు రావాలని చైనా కోరుతోంది.




ఈ నేపథ్యంలోనే సాంచెజ్‌ను చైనా ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 30,31 తేదీల్లో సాంచెజ్ చైనాలో పర్యటించనున్నారు. ఈ యేడాది జులైలో రొటేషన్ పద్ధతిలో యూరోపియన్ యూనియన్ అధ్యక్ష స్థానాన్ని స్పెయిన్ స్వీకరించనున్నది. ఇప్పటికే యుద్ధం ఆపాలని పుతిన్‌కు జిన్‌పింగ్ సూచించారు. తన శాంతి ప్రణాళికను పుతిన్‌కు వివరించారు. అయితే, అందుకు నాటో దేశాలే అడ్డంకులు కల్పిస్తున్నాయని పుతిన్ ఆరోపిస్తున్నారు.

ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా యుద్ధం కొనసాగేందుకు కారణమవుతున్నాయని పుతిన్ విమర్శిస్తున్నారు.

# రూ.45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సుమారు రూ.45,03,097 కోట్ల బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అదానీ గ్రూప్ కంపెనీల వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్న విపక్షాలు తమ ఆందోళనను కొనసాగిస్తుండగానే బడ్జెట్ అంశాన్ని సభ చేపట్టింది. అంతకుముందు లోక్‌సభ రెండు మార్లు వాయిదా పడింది. తర్వాత సభాపతి ఓం బిర్లా ప్రభుత్వ వ్యయ ప్రణాళికపై విపక్షాలిచ్చిన కోత తీర్మానాన్ని చేపట్టగా సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది. అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యయ అంచనాలు, వినియోగ బిల్లులను చర్చ కోసం ప్రతిపాదించారు. ఆ తర్వాత సభాపతి వాటిపై ఓటింగ్ జరిపారు. విపక్ష పార్టీల సభ్యులు సభ మధ్యలోకి వెళ్లి నినాదాలు కొనసాగిస్తుండగానే అధికార పక్షం బిల్లులన్నింటికీ ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌కు 2,3 వంతు మంది సభ్యుల మద్దతు లభించినట్లయింది. ఆ



సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా సభలో ఉన్నారు. బడ్జెట్ ఆమోదం ప్రక్రియ 12 నిమిషాల్లో ముగిసింది. లోక్‌సభ కార్యకలాపాలకు వరుసగా అంతరాయం కలగడంతో చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించినట్లయింది. బడ్జెట్ సంబంధిత బిల్లులన్నీ కూడా రాజ్యసభకు బదిలీ కానున్నాయి. చర్చించిన అనంతరం వీటికి ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండా ఆమోదించడం లేదా లోక్‌సభకు తిప్పిపంపించడం మాత్రమే ఎగువసభ చేయగలదు. బ్రిటన్ పర్యటనలో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలకు గాను రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి, అదానీ కంపెనీలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల సభ్యుల పోటాపోటీ నినాదాల మధ్య రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదాపడింది. ఎగువ సభ రెండు సార్లు సమావేశమైనా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభను వాయిదా వేశారు. అదానీ గ్రూప్ కంపెనీలపై జెపిసితో దర్యాప్తు జరిపించాలని కోరుతూ పలు ప్రతిపక్ష పార్టీల ఎంపిలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంట్ హౌస్ ఒకటో నెంబర్ గేటు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వం వహించారు. జెపిసిని నియమించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విపక్ష నేతలు ప్రకటించారు.

# లోక్‌సభలో ఆర్థికబిల్లు ఆమోదం

## 27కు లోక్‌సభ వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 24:** కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆర్థిక బిల్లును కొన్ని సవరణలతో లోక్‌సభ ఆమోదించింది. ఎలాంటి చర్చలేకుండానే బిల్లును ఆమోదించడంతో ఈనెల 27వ తేదీకి సభ వాయిదా పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ క్రెడిట్‌కార్డులపై విదేశీ టూర్లకు చెల్లింపులు అన్న అంశం సరళీకృత జమల విధానం కింద ఆర్‌బిఐ పరిశీలనలో ఉందని, అయితే ఈ విదానం కింద పన్ను మూల వనరులనుంచే మినహాయించాలన్నది కూడా ఆర్‌బిఐ పరిశీలిస్తోందని లేనిపక్షంలో పన్ను ఎగవేతలకు ఆస్కారం ఉంటుందని మంత్రి తెలిపారు. రాయల్టీలపై పన్ను, సాంకేతికసేవలపై ఫీజులు ప్రవాసభారీయులకు ఇకపై పదినుంచి 20శాతానికి పెంచారు. బిల్లులోప్రధానంగా జిఎస్టఇ అప్పిలేట్‌ట్రిబ్యునళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుకు నిర్ణయించారు. అంతేకాకుండా న్యూఢిల్లీలో ప్రిన్సిపల్ బెంచ్ ఏర్పాటుతోపాటు రాష్ట్రాల్లో బెంచ్‌లను ఏర్పాటుచేస్తారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు రిటైర్డ్ ఛీఫ్‌జస్టిస్‌లు ఈ అప్పిలేట్ ట్రిబ్యునళ్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాగే ఫ్యూచర్స్ ఆప్షన్ల ట్రేడింగ్‌లో అనవసర అధిక ట్రేడింగ్, నిరోధించేందుకు ప్రతిపాదించింది. మార్కెట్లు అనిశ్చిత స్థితిలో ఉన్నపుడు ట్రేడర్లు సహజంగానే పన్ను చెల్లింపులు తగ్గింపుకోసం దారులు వెదుకుతారు. దీనికోసం సెక్యూరిటీ లావాదేవీల పన్నును పెంచేందుకు నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వానికి రాబడులుపెరగడంతోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్లలో అక్రమాలకు కళ్లెంవేసేందుకు ఎస్‌టిటిని పెంచాలని నిర్ణయించింది.



డెట్‌మ్యూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు 35శాతం ఈక్విటీ షేర్లు దేశీయ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే వాటికి కూడా పన్ను వర్తిస్తుందని అంచనా అయితే ప్రస్తుతం ప్రభుత్వం దీర్ఘ కాలిక పన్ను ప్రయోజనాలను రద్దుచేసింది. అలాగే వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి సెక్యూరిటీల లావాదేవీలపన్నును పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 0.017గా ఉన్న ఈ పన్ను ఇపుడు 0.021శాతంగా ఉంటుందనిఅంచనా. అలాగే అంతకుముందు ఫ్యూచర్స్‌లో 0.0125శాతంగా ఉన్న సుంకాలను ఇపుడు 0.01శాతానికి చేర్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1249, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,00,667

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1249 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,00,667కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,61,922 మంది కోలుకోగా 7927మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,818కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,40,677కి చేరగా,79,90,630 మంది వరకు కోలుకున్నారు. 1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,33,061కి చేరింది.అందులో 67,59,374మంది కోలుకున్నారు. 71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,75,853కి చేరింది.అందులో 40,34,902 మంది కోలుకున్నారు. 40,320మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,925కి చేరింది.అందులో 35,57,358 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకు 14 విపక్ష పార్టీలు


**న్యూఢిల్లీ, మార్చి 24:** రాజకీయ కుట్రలో భాగంగా సిబిఐ, ఇడి వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తున్న విపక్షాలు తాజాగా ఈ విషయంపై మూకుమ్మడిగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల వివక్షపూరిత వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో 14 రాజకీయ పార్టీలు శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలు, కేవలం బిజెపి ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఈ పిటిషన్‌లో విపక్షాలు ఆరోపించాయి. ఒకవేళ సిబిఐ, ఇడి కేసులు ఎదుర్కొంటున్న నేతలు బిజెపిలో చేరితే, ఆ తర్వాత వారిపై ఉన్నకేసులు ముగిసి పోతున్నాయని దుయ్యబట్టాయి. 95 శాతం కేసులు ప్రతిపక్షాలపైనే. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదర్శకాలు ఏమిటీ? అని విపక్ష పార్టీలు ఈ పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్ సహా, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జనతా దళ్ యునైటెడ్ భారత్ రాష్ట్ర సమితి, రాష్ట్రీయ జనతా దళ్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన, నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, డిఎంకె పార్టీలు సంయుక్తంగా ఈ పిటిషన్ దాఖలు చేశాయి. మరోవైపు విపక్షాల ఆరోపణలను బిజెపి తోసిపుచ్చింది. దర్యాప్తు ఏజెన్సీలు స్వతంత్రంగానే పనిచేస్తున్నాయని మరోసారి స్పష్టం చేసింది.



# ఏ దేశంలోనైనా పుతిన్‌ను అరెస్ట్ చేస్తే

## ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తాం : రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 24:** అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసిసి) జారీ చేసిన వారెంట్‌తో ఏ దేశమైనా తమ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అరెస్ట్ చేసేందుకు యత్నిస్తే, ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తామని నాటో దేశాలనుద్దేశిస్తూ రష్యా హెచ్చరించింది. నాటోలోని 30 సభ్య దేశాల్లో అమెరికా కూడా ఒకటన్నది గమనార్హం. తమ దేశంలోకి అడుగు పెడితే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అరెస్ట్ చేస్తామని ఇటీవల జర్మనీ మంత్రి ఒకరు ప్రకటించిన నేపథ్యంలో రష్యా భద్రతా మండలి ఉపకార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ ఈ హెచ్చరిక చేశారు. 'పుతిన్‌ను అరెస్ట్ చేయాలన్న ఊహ ఎప్పటికీ నిజం కాదు. ఓవేళ వాస్తవమైందనే అనుకుందాం..ఉదాహరణకు పుతిన్ జర్మనీ వెళ్లారు. అక్కడ అరెస్ట్ చేశారనుకుందాం. అది రష్యా సమాఖ్యపై యుద్ధం ప్రకటించడమే. తక్షణమే మా క్షిపణులు, మిగతా ఆయుధాలన్నీ జర్మనీ ఛాన్సలర్ కార్యాలయంవైపు దూసుకుపోతాయ్ అని మెద్వెదేవ్ హెచ్చరించారు. ప్రపంచానికి అణుముప్పు తప్పిపోయిందా..? అన్న ప్రశ్నకు..ఎక్కడా తగ్గలేదు. ఉక్రెయిన్‌కు వాళ్లు(నాటో దేశాలు) ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ ముప్పు తీవ్రమవుతూనే ఉంటుంద్ అని మెద్వెదేవ్ అన్నారు. ఉక్రెయిన్‌కు రానున్న 12 నెలల్లో 10 లక్షల రౌండ్ల ఆర్టిలరీ ఆయుధాలను పంపాలన్న ప్రతిపాదనకు యూరోపియన్ యూనియన్(ఇయు) ఆమోదం తెలిపింది. ఇది రష్యాకు మరింత ఆగ్రహం తెప్పించింది.



# భవిష్యత్‌లో రేడియో ధార్మిక సునామీ సరికొత్త ఉపద్రవాన్ని సృష్టించిన కిమ్ జోంగ్

**ప్యాంగ్యాంగ్, మార్చి 24:** ఆధునిక నియంతగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, మరో సరికొత్త ఉపద్రవానికి కారణమయ్యారు. ఇప్పటికే వరుసగా అణ్వాయుధాలను పరీక్షిస్తూ పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన, ఇక కొత్తగా మరో సంచలనానికి తెరతీశారు. ఎప్పటికైనా మానవాళికి ప్రమాదకరంగా పరిణమించే అణ్వస్త్రాలను సృష్టించారు. అణ్వాయుధ పరీక్షలపై అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలను విధించినప్పటికీ, ఉత్తరకొరియా ఏ మాత్రం వాటిని లెక్కచేయట్లేదు. ఇప్పటి వరకు సముద్రాల్లో సంభవించే పెను భూకంపాల వల్ల ఏర్పడే సునామీని చూశాం. తాజాగా కృత్రిమ సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు, అణ్వాయుధాలను తయారు చేసింది ఉత్తరకొరియా. అది కూడా రేడియో ధార్మిక శక్తి గత సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు కావడం ప్రాధ్యాతను సంతరించుకుంది. దీన్ని ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించింది కూడా. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్ష సమయంలో ఈ అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ 80 నుంచి 150 మీటర్ల లోతులో సంచరించింది. 59 గంటలకుపైగా నీటి అడుగున ప్రయాణించింది. నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం ఈ డ్రోన్ ఉత్తరకొరియా తూర్పు తీరంలో గల హంగ్యాంగ్ సమీపంలో సముద్ర జలాల్లో పేలిపోయింది. శత్రుదేశాలకు చెందిన యుద్ధనౌకలు, ఓడరేవులను రేడియో ధార్మిక సునామీలను సృష్టించడం ద్వారా నాశనం చేసే సామర్థ్యాలు గల న్యూక్లియర్ డ్రోన్లను ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించినట్లు నివేదిక తెలిపింది.



అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ పరీక్షలను కిమ్ జోంగ్ స్వయంగా పర్యవేక్షించినట్లు స్పష్టం చేసింది. ఆ సమయంలో ఆయన కుమార్తె కూడా అక్కడే ఉన్నట్లు పేర్కొంది.

# ప్రపంచదేశాల్లో 68.30 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.24 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 24:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. రోజురోజుకూ రకరకాల వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లోశుక్రవారం నాటికి 68.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.24 లక్షలమందిచనిపోయారు. మరో 40,087 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.61 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లవరకూ నమోదుకాగా మరో 28.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.82 కోట్లమందికి కరోనాసోకి 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,779 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,030 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 26,570 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,051 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ అయిన అజయ్ బంగాకు కరోనా

**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి అమెరికా నామినేట్ చేసిన భారత సంతతి వ్యక్తి అజయ్ బంగాకు కరోనా సోకింది. దీంతో రెండు రోజుల భారత పర్యటనలో ఆయన కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. ప్రస్తుతం ఆయన క్వారంటైన్‌లో ఉన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ కావాల్సి ఉంది. కొవిడ్ కారణంగా ఇప్పుడు అవన్నీ రద్దు కానున్నాయి. రోజువారీ పరీక్షల్లో భాగంగా అజయ్ బంగాకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా, కొవిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటించింది. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవని పేర్కొంది. కానీ నిబంధనల్లో భాగంగా ఒక్కరే క్వారంటైన్‌కు వెళ్లారని తెలిపింది. తన అభ్యర్థిత్వానికి మద్దతు కూడగట్టడం కోసం బంగా గత మూడు వారాలుగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మార్చి 23, 24 తేదీల్లో భారత్‌లో పర్యటించాల్సి ఉండే. ఈ రెండు రోజుల పర్యటనలో భారత అభివృద్ధి, ప్రపంచ బ్యాంకు పాత్ర, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సవాళ్ల వంటి అంశాలపై బంగా ఇక్కడి నాయకులతో చర్చిస్తారని యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గతంలో ప్రకటించింది.

# లండన్‌లో ఖలిస్థానీ అనుకూలవాదుల దుశ్చర్య: కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఖలిస్థానీ అనుకూల వాదులు లండన్‌లోని భారత్ హైకమిషన్ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందికి దింపి దుశ్చర్యకు తెగబడిన ఘటన తీవ్ర దుమారానికి దారితీసింది. దీనిపై శుక్రవారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. హై కమిషన్ వద్ద జరిగిన ఘటనపై విదేశీ మంత్రిత్వ శాఖ నుంచి నివేదిక అందిన నేపథ్యంలో దానిపై చర్యలు తీసుకోవాలని హోం శాఖ ఢిల్లీ పోలీసుల్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే వారు కేసు నమోదు చేశారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు అమృత్‌పాల్ సింగ్ అరెస్టుకు భారత్‌లో ముమ్మర యత్నాలు సాగుతున్న సమయంలో పలుదేశాల్లో ఖలిస్థాన్ అనుకూలురు భారత వ్యతిరేక చర్యలకు పూనుకున్నారు. ఆదివారం బ్రిటన్ రాజధాని లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద గల త్రివర్ణ పతాకాన్ని దించేయగా, అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై ఏకంగా దాడికే దిగారు. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో పార్లమెంటు ముందూ పెద్దఎత్తున నిరసన నిర్వహించారు.



లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద దుశ్చర్య నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. విధ్వంసానికి దిగిన వారలో ఓ అనుమానిత వ్యక్తిని స్కాట్లాండ్ యార్డ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రేపు షార్ నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

**- కమర్షియల్ లాభాల కోసం మరిన్ని ప్రయోగాలకు ఊతం**

**- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు**

**శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త** శ్రీహరికోటలో ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి శనివారం ఉదయం 8:30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 24 గంటల కౌంట్‌డౌన్ తర్వాత ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ భారత బాహుబలి రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా షార్‌లో శాస్త్రవేత్తలు, ఇస్రో పెద్దలు ఎంఆర్‌ఆర్, ఎల్ఎబి సమావేశాలను నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లే ప్రయోగ సమయాన్ని ఈ నెల 26న ఉదయం 9 గంటలకు నిర్ధారించారు. ఈ రాకెట్ యుకెకి చెందిన 36 ఉపగ్రహాలను 1182 సెకన్ల వ్యవధిలో అంతరిక్షంలోని కక్ష్యలో విడిచి పెట్టాల్సి ఉంది. భూమికి 450 కిలో మీటర్ల దూరంలోని సర్కు లర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలు ప్రవేశించిన తర్వాత ఇస్రో ఏర్పాటు చేసుకున్న భూకేంద్రాలకు సమాచారం అందుతుంది.




ఇటువంటి ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న కూడా జరిగి ఉంది. అయితే ప్రస్తుత రాకెట్ ఎల్‌విఎం3 విజయవంతమైన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాలు మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం వైపు దృష్టి మరల్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ము తున్నారు. గతంలో జిఎస్ఎల్‌వి మార్క్3గా పిలవబడిన ఈ భారీ బాహుబలి రాకెట్ ప్రస్తుతం ఎల్‌విఎం3గా పేరుపొందింది. ఆదివారం జరిగే రాకెట్ ఎల్‌విఎం3 - ఎం3 అనే పేరుతో వన్‌వెబ్ ఇండియా- 2 మిషన్‌గా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ మిషన్‌ను విజయవంతం చేసేందుకు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, యుకె శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ ప్రతినిధులు సైతం షార్‌లోనే ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ ఈ తరహాలో రూపొందించిన 6వది కాగా, ఇందులో ప్రయోగిస్తున్న 36 ఉపగ్రహాల బరువు ఏకంగా 5805 కిలోలుగా ఉంది.

# రాహుల్‌పై వేటు, ఇది చీకటి రోజు

## విపక్షాల ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 24:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని పలువురు విపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చీకటి రోజు అని, ప్రజాస్వామ్యం మరింత పతనమైందంటూ ట్విటర్ వేదికగా మోడీ సర్కారును దుయ్యబడుతున్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంపై భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటువేయడం మోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగ సంస్థల్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటును సైతం తన హేయమైన చర్యల కోసం మోడీ సర్కార్ వినియోగించుకోవడం గర్హనీయం. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురించింది. మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోతోంది. ప్రతిపక్ష నేతను వేధించడం పరిపాటిగా మారింది. నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పార్టీల మధ్య ఉండే వైరుధ్యాలకు ఇది సందర్భం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలి. బిజెపి దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలి అని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్‌గాంధీని లోక్‌సభ నుంచి అనర్హత వేటు వేయడం విస్మయం కలిగిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, యావత్ దేశాన్ని భయాందోళనలనకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అహంకారంతో వ్యవహరిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా 130 కోట్ల మంది ప్రజలు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్‌పై అనర్హత వేటు అనేది రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించడమే. ఈ అంశంలో చూపిన తొందరపాటు అత్యంత అప్రజాస్వామికం. దీన్ని నేను ఖండిస్తున్నాను అంటూ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. ప్రధాని మోడీ నవ భారతంలో బిజెపి ప్రధాన టార్గెట్ ప్రతిపక్ష నేతలే. నేర చరిత్ర కలిగిన నేతలకు కేబినెట్ పదవులిస్తూ ప్రతిపక్ష నేతలను వారి ప్రసంగాల కారణంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. మన ప్రజాస్వామ్యం నేడు మరింత పతనమవడాన్ని మనం చూస్తున్నాం పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని చంపేడయమే. అన్ని సంస్థలు కేంద్రం ఒత్తిడితో పనిచేస్తున్నాయి. దేశాన్ని దోచుకుంటున్న దొంగను దొంగ అని పిలవడం కూడా నేరమమైంది. నియంతృత్వ పాలనకు ముగింపు పలికే సమయం ఆరంభమైంది. ఈ పోరాటానికి ఇప్పుడు ఓ దిశ అవసరం అంటూ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ మాట్లాడుతూ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు నిర్ణయం రావడం ఆశ్చర్యకరం.

పైగా ఆ తీర్పుపై అప్పీల్ చేసేందుకుచర్యలు చేపడుతుండగానే ఆయనను అనర్హుడిగా ప్రకటించారు. నిర్ధాక్ష్య రాజకీయాలకు ఇదే నిదర్శనం. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అన్నారు.



# 2025 వరకెల్లా దేశంలో క్షయవ్యాధి నిర్మూలన :వన్ వరల్డ్ టిబి సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**వారణాసి, మార్చి 24:** క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటంలో భారతదేశం 'వసుధైక కుటుంబమ్' అన్న భావనతో పని చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దేశంలో 2025 వరకెల్లా క్షయవ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో ప్రధాని ప్రసంగించారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా ఈ సదస్సు జరిగింది. క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటానికి భారత్‌లోని శక్తిమంతమైన ఔషధ పరిశ్రమ గొప్ప బలమని ప్రధాని అన్నారు. ఈ వ్యాధిని నిరోధించే ఔషధాల్లో 80 శాతం భారత్‌లోనే తయారవుతున్నాయని ప్రధాని గుర్తు చేశారు. మన దేశంలో జరిగే ప్రతి నూతన ఆవిష్కరణ యావత్ ప్రపంచానికి మేలు చేయాలన్నది తన ఆకాంక్ష అని ప్రధాని అన్నారు. క్షయవ్యాధిని 2030నాటికి నిర్మూలించాలని ప్రపంచం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, ఈ వ్యాధిని 2025 వరకెల్లా తుదముట్టించాలన్నది భారత దేశ లక్ష్యమని ప్రధాని తెలిపారు. ఈ వ్యాధిపై పోరాటాన్ని 2014 నుంచి సరికొత్త ఆలోచనతో ప్రారంభించామని ప్రధాని తెలిపారు. క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రజల భాగస్వామ్యానికి పిలుపునివ్వగా అనూహ్య స్పందన లభించిందని ప్రధాని పేర్కొన్నారు. 10 లక్షలమంది టీబి రోగుల్ని సాధారణ పౌరులు దత్తత తీసుకున్నారని ప్రధాని తెలిపారు. టిబి రహిత భారత్ పేరుతో ఇచ్చిన ఆ పిలుపుతో 10, 12 యేళ్ల చిన్నారులు కూడా భాగస్వాములయ్యారని ప్రధాని తెలిపారు. 2018 నుంచి దాదాపు రూ.2000 కోట్లు నేరుగా టిబి బాధితుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు.75 లక్షలమంది బాధితులకు లబ్ధి చేకూరిందన్నారు.

# టిబి రహిత రాష్ట్రం దిశగా తెలంగాణ అడుగులు

## ప్రతిభ కనబరచిన రాష్ట్రానికి 4 జాతీయ అవార్డులు

### వైద్య సిబ్బందికి మంత్రి హరీశ్‌రావు అభినందనలు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** టిబి రహిత రాష్ట్రంగా ఏర్పడటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. టీబీ నియంత్రణలో ప్రతిభ కనబరచిన తెలంగాణకు చెందిన 4 జిల్లాలకు కేంద్రం జాతీయ అవార్డులు ప్రకటించింది. ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన జాతీయస్థాయిలో కార్యక్రమంలో తెలంగాణ టీబీ విభాగం అధికారులు ఈ అవార్డులను అందుకున్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల సూచికల ఆధారంగా తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం దేశంలోనే మూడవ ఉత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రంగా నిలిచింది. 2015 కేసులతో పోల్చితే తెలంగాణలో టీబీ కేసుల తగ్గింపు ప్రతిలక్ష జనాభాకు గణనీయంగా తగ్గింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం తగ్గింపు లక్ష్యం 80 శాతం కాగా, 60 శాతం తగ్గించిన నిజామాబాద్‌కు బంగారుపతకం, 40 శాతం తగ్గించిన భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండలకు వెండి, 20 శాతం తగ్గించిన ఖమ్మంకు కాంస్య పతకాలు వరించాయి. కార్యక్రమంలో భాగంగా అందించిన అవార్డులను రాష్ట్ర టీబీ విభాగం జేడీ డాక్టర్ ఏ రాజేశం, నిజామాబాద్ డీఎంహెచ్‌వో సుదర్శనం, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ శ్రీగణ, ప్లానింగ్ ఆఫీసర్ వాసు ప్రసాద్‌లు తెలంగాణ ప్రభుత్వం తరపున అందుకునానరు. రాష్ట్రంలో టీబీ వ్యాధిని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతుంది. ఇందులో భాగంగా టీబీ పరీక్షల సంఖ్య భారీగా పెంచడంతోపాటు వైద్య సహాయం తక్షణమే అందించేందుకు ఏర్పాట్లు చేసింది. కుటుంబంలో ఒక్కరికి టీబీ గుర్తిస్తే మిగతా సభ్యులకు కూడా పరీక్షలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రిని అపెక్స్ టీబీ ఆసుపత్రిగా గుర్తించడంతోపాటు మల్టీడ్రగ్ థెరపీ, డ్రగ్ రెసిస్టెన్స్ టీబీ చికిత్స పొందేవారి కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నది. టీబీ నోటిఫైబుల్ డిసీజ్ కాబట్టి ప్రైవేటులో గుర్తించిన కేసులకు కూడా పూర్తిగా ఉచితంగా అన్ని రకాల వైద్య, పరీక్షలతోపాటు వైద్యం కూడా అందిస్తున్నాము. ఈ మేరకు అన్ని కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులతో కలిసి పనిచేస్తున్నది తెలంగాణలో ప్రత్యేకంగా టీబీ నుంచి కోలుకున్న వారిని టీబీ ఛాంపియన్స్‌గా గుర్తించి శిక్షణ ఇచ్చి, వారి ద్వారా ప్రజల్లో అవగాహన తెస్తున్నాం ఈ టీబీ ఛాంపియన్స్ ప్రత్యేక మొబైల్ యాప్ దీక్ష ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. టీబీ నియంత్రణలో సత్తాచాటి అవార్డులు పొందిన జిల్లాలకు ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన వైద్యాధికారులను అభినందించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో తెలంగాణలో 2025 నాటికి పూర్తిస్థాయిలో క్షయ వ్యాధి(టీబీ) నిర్మూలనే లక్ష్యంగా నిర్ధేశించుకుని టీబీ పరీక్షలు, వైద్యం వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు.




# రైతుకు బ్రాండ్ అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి కెసిఆర్

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రైతుకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం కేసీఆర్‌ని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన చిరుధాన్యాల సదస్సులో మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఈ ఎనిమిదేళ్లలో 4.50 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రపంచానికి అవసరమైన ఆహారం తెలంగాణ ఇవ్వగలదని, అందుకే దీని మీద దృష్టిసారించామని తెలిపారు. పంట వైవిధ్యీకరణ, సాగు ప్రణాళిక, కొనుగోలు కేంద్ర, రాష్ట్రాల బాధ్యతని చెప్పారు. సమశీతోష్ణ మండలాలున్న తెలంగాణ ప్రాంతం చిరుధాన్యాల ఉత్పత్తికి అత్యంత అనుకూలమని తెలిపారు. తెలంగాణలో ఇక్రిశాట్ ఏర్పాటు చేయడానికి కారణం ఇక్కడి వాతావరణ పరిస్థితులేనని పేర్కొన్నారు. వేరుశెనగ, జొన్న, సజ్జ, రాగి వంటి పంటల ఉప ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ పెంచాలని సూచించారు. చిరుధాన్యాల విస్తృత వినియోగానికి ప్రభుత్వాలు, సాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.



బిసి భవన్‌లో దీక్ష చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

# బిసి కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలి

## ఐదేళ్లలో 5లక్షల 77వేల దరఖాస్తుదారులు పెండింగ్

### నిరాహారదీక్షలో ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** గత ఆరేళ్లుగా బిసి కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న 5లక్షల 77వేల మంది దరఖాస్తుదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో నిరాహార దీక్షకు దిగారు. దీనికి జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యూత్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ నాయత్వం వహించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సబ్సీడీ రుణాలకోసం ఐదు సంవత్సరాల క్రితం 5లక్షల 77వేలమంది దరఖాస్తు చేసుకున్నారని 2017లో ప్రతిదరఖాస్తు దారుడికి రుణాలు ఇస్తామని సిఎం వాగ్దానం చేశారని కానీ ఇప్పటివరకు ఎలాంటి నిధులు మంజూరు చేయలేదన్నారు. గత తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో 12బిసికుల ఫెడరేషన్లు, వడ్డెర, రజక, నాయి బ్రాహ్మణ, ఉప్పర, బట్రాజు, పూసల,విశ్వబ్రాహ్మణ ,శాలివాహన, మెదరి, దర్జీ, వాల్మీకి, గీత ఫెడరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఏవీ మంజూరు చేయలేదని ఈఫెడరేషన్లను ఉత్సవ విగ్రహాల వలే తయారు చేశారని విమర్శించారు. రుణాలు ఇవ్వకుండా పాలకమండళ్లు ఏర్పాటు చేయకుండా ఈకులాలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఓవైపు బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు కోట్ల రుణాలు ఇస్తున్న బ్యాంకులు ..బిసిలకు లక్షా 2లక్షలు రుణాలు ఇవ్వడానిని ముందుకు రావడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించిన బిసిలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతోపాటు ప్రతి ఏడాది బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా ఇచ్చే స్కీములకు గ్యారెంటీ ఇచ్చి రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈదీక్షలో నాయకులు లాల్‌కృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, రాజేందర్, వాణి,తార తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల స్థాపనలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- నార్సింగి పోలీసుస్టేషన్ నూతన భవనం ప్రారంభోత్సవంలో హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 24, ప్రభాతవార్త :** శాంతి భద్రతల స్థాపనలో తెలంగాణ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నార్సింగి పోలీసు స్టేషన్ కొత్త భవనాన్ని సిపి స్టీఫెన్ రవీంద్ర, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లతో కలిసి మహమూద్ అలీ ప్రారంభించారు. మంత్రి, అధికారులు, ప్రజాప్రతినిధులంతా అన్ని ఆధునిక హంగులతో నిర్మించిన కొత్త పోలీసుస్టేషన్‌లోని రెండు అంతస్థులు కలియతిరిగారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే వారమని, స్వరాష్ట్రం ఏర్పడ్డాక ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని సిఎం కెసిఆర్ ప్రోత్సహించారని తెలిపారు.

ఉత్తమ పోలీసింగ్ విధానంలో జపాన్ పోలీసులను మన తెలంగాణ పోలీసులు మించి పోయారని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. రూ.585.కోట్లు పెట్టి హైదరాబాద్‌లో కమాండ్ అండ్ కంట్రోల్ భవనాన్ని నిర్మించామని, దాని ద్వారా అవాంచిత సంఘటనలు జరిగితే వేగంగా ఘటనా స్థలానికి చేరుకొని, పరిస్థితులను అదుపు చేయడం వీలు పడుతుం దన్నారు. దేశంలో 64.శాతం సీసీ కెమెరాలు ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు తరువాతనే తెలంగాణలో క్రైమ్ రేటు, బందిపోట్లు, దొంగతనాలు వేగంగా తగ్గిపోయాయన్నారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి నేరాలు అదుపు చేయడంలో తెలంగాణ పోలీసులు ముందున్నారని వివరించారు. ముఖ్యంగా షి టీంలు ఏర్పాటు చేసి, మహిళల భద్రతకు కూడా సిఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. 33 శాతం మహిళలకు పోలీసు శాఖలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైబర్ నేరాలు పెరిగే ప్రమాదముందని, వాటిని పరిష్కరించే ఆధునిక సాంకేతికతను ప్రతీ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. గతంలో ఒకే పోలీసు కమిషనరేట్ ఉండేదని, ఇప్పుడు 9 పోలీసు కమిషనరేట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపి రంజిత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ అనితారెడ్డి, పోలీసు హౌసింగ్‌బోర్డు చైర్మన్ దామోదర్‌రెడ్డి, డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎసిపి రమణాగౌడ్, ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌లతో పాటు బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్‌ఛైర్మన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, మణికొండ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, గండిపేట మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సింహ, బి.శ్రీరాములు, సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు నాగరాజు, సాయిబాబాగౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నార



పోలీసుస్టేషన్ ప్రారంభోత్సవం తర్వాత మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

# అనర్హతే ఆయుధం కావొద్దు..

## అది ప్రజాస్వామ్యానికే ప్రమాదం: జయప్రకాశ్ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 24:** ప్రతి చిన్న అంశానికీ అనర్హతను ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తే ప్రజాస్వామ్యం క్రమంగా క్షీణించిపోతుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. పదవి కోల్పోయిన వ్యక్తిగా రాహుల్‌కు పైకోర్టులో అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉందన్న ఆయన... ఒకవేళ పైకోర్టులో శిక్షను తగ్గించినట్లయితే అనర్హత వేటును వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత,లాలూ ప్రసాద్ యాదవ్‌ల సభ్యత్వాన్ని కూడా రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు. వాళ్ల అనర్హతలపై బలమైన కారణాలు ఉన్నాయని కోర్టు తేల్చిందన్నారు. ఆ కేసులను రాహుల్ గాంధీ వ్యవహారంతో పోల్చడం సరికాదని చెప్పారు. ఏ ప్రజాప్రతినిధి అయినా ఉద్దేశం ఉన్నా లేకపోయినా ఓ కులం పేరు చెప్పి ఇంటి పేరు చెప్పి దూషించడం పొరపాటే, కానీ పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు చిన్న చిన్న కారణాలకే అనర్హత వేటు వేయడం సరికాదన్నారు. అలాగైతే నూటికి 99 మంది తమ పదవులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. రాహుల్‌గాంధీ విషయంలో చేసిన నేరానికి పడిన శిక్షకు చాలా వ్యాత్యాసం కనిపిస్తోందని తెలిపారు. ఓ వ్యక్తి పదవిలో కొనసాగుతున్నప్పుడు పై కోర్టు ఖరారు చేస్తే తప్ప మళ్లీ ఉప ఎన్నికకు దారి తీసేలా అనర్హత వేటు ప్రకటించడం మంచిది కాదన్నారు.

## రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: డికె అరుణ

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** దేశ అణగారిన వర్గాలపై కాంగ్రెస్ అహంకారానికి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు నిదర్శనం అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌కు పట్టిన శని అని, ఆయన ఉన్నంత కాలం పార్టీ బాగుపడదని ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తక్షణమే రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఒక్క తెలంగాణలోనే పెట్టుబడికి రూ.10వేలు

## పంట నష్టపోతే రూ.10వేలు: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 24:** బిఆర్ఎస్ అంటేనే భారతీయ రైతు సమితి' అని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో ఇటీవల వడగళ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు సహాయ పునరావాస చర్యల కింద సత్వరమే ఎకరాకు రూ.10వేల ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ' దేశంలో ఒక్క తెలంగాణలోనే మన అన్నదాతకు... పెట్టుబడి కోసం రూ.10వేలు,పంట నష్టపోతే రూ.10 వేలు.. అందుకే మన రైతన్న మనోగతం ఒక్క కెసిఆర్ సారు ఉంటే చాలు... మాకు అదే పది వేలు'. వేరేటోళ్లను పొరపాటున నమ్మినా... తెలంగాణ మళ్లీ వెనక్కి.. వందేళ్లు' అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# 31 నుంచి ఆన్‌లైన్‌లో గేట్ పరీక్ష

## గీతం ప్రొ. విసి డిఎస్ రావు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌తోపాటు, విశాఖపట్నం, బెంగళూరులోని ప్రాంగణాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే గీతం ప్రవేశ పరీక్షను ఈ నెల 31 నుంచి నిర్వహిస్తున్నట్టు గీతం డీమ్డ్ యూనివర్సిటీ ప్రో వీసీ ప్రొఫెసర్ డీఎస్‌రావు తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 3 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను గీత హైదరాబాద్ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్‌కుమార్, అడ్మిషన్స్ విభాగాధిపతి డాక్టర్ శివకుమార్‌తో కలిసి ప్రోవీసీ డీఎస్ రావు శుక్రవారం మీడియాకు తెలిపారు. దేశ వ్యాప్తంగా 48 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఏర్పాటు చేసిన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) గీతం డీమ్డ్ యూనివర్సిటీ పనితీరును విశ్లేషించి ఏప్లస్‌ప్లస్ గ్రేడ్‌ను కేటాయించిందని తెలిపారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్, పబ్లిక్ పాలసీ వంటి కోర్సులను యూనివర్సిటీలో 25 విభాగాల్లో మేజర్, మైనర్ సబ్జెక్టులను అందిస్తున్నట్టు తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షతోపాటు జేఈఈ మెయిన్, తెలంగాణ ఎంసెట్, ఏపీ ఈఏపీసెట్‌లతో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన అర్హులైన విద్యార్థులకు ఆకర్షణీయమైన స్కాలర్‌షిప్‌లను ఇవ్వనున్నట్టు తెలిపారు. గీతం ప్రవేశ పరీక్ష రుసుం రూ. 1200గా నిర్ణయించినట్టు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడల్లో రాణించిన వారికి గీతం డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశాల్లో ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తున్నట్టు ప్రొఫెసర్ డీఎస్ రావు తెలిపారు.

# కౌలురైతు గుర్తింపుపై విధాన నిర్ణయం ప్రకటించాలి

## రైతు స్వరాజ్య వేదిక డిమాండ్

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కౌలు రైతు లకు గుర్తింపుపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిం చాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక రాష్ట్ర సభ్యులు విశ్వ కిరణ్, కొండల్, కన్నెగంటి రవిలు మాట్లాడారు. రైతు ఉద్యమాల ఫలితంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మొదటిసారిగా కౌలు రైతులకు సహాయం చేస్తామని ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇది కేవలం నెలకే పరిమితం చేయకుండా శాశ్వతంగా కొనసాగిం చాలన్నారు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి కౌలురైతులను గుర్తించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని చివరకు పంట భీమా సైతం అవకాశం లేకుండా చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తనవైఖరి మార్చుకుని భూమిపై ఆధారడి జీవిస్తున్న కౌలురైతులను పరిగణలోకి తీసుకుని 2011లో చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ప్రతిసంవత్సరం జరిగే ప్రకృతి వైపరిత్యాలకు పదివేల చొప్పున విపత్తు సాయం అందించాలని గత మూడేళ్లలో నష్టపోయిన రైతులకు సహాయ సహకారాలు అందించడంతోపాటు ప్రభావవంతమైన రైతు అను కూలంగా ఉండే భీమా పథకాన్ని రూపొదించాలని డిమాండ్ చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న వేదిక ప్రతినిధులు

# పండ్లతోటలకు, కూరగాయల తోటలకు నష్టపరిహారం ఎంత ఇస్తారు?

## రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు పంట నష్టం విషయంలో పండ్ల తోటలకు,కూరగాయ తోటలకు ఎంత పరిహారం ఇస్తారో సిఎం కెసిఆర్ స్పష్టం చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. ఈ మేరకు శుక్రవారం మాట్లాడుతూ సిఎం కెసిఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో వడగండ్ల వానకు జరిగిన పంట నష్టంకు నష్టపరిహారం ఇస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ మొక్కజొన్న పంట పూర్తిస్తాయిలో నష్టపోయిన దానికి రూ. 10వేలు ఇస్తే పెట్టుబడి కూడా నిండదని, కనీసం రూ.15వేల ఇస్తే కొంత ఊరట లభిస్తుందన్నారు. కేంద్ర మీద రాష్ట్రం, రాష్ట్రం మీద కేంద్రం ఆరోపణలు చేసుకుంటూ రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గతంలో పంటల భీమా పథకంతో రాష్ట్ర వాటా కట్టకపోవడంతో రైతులకు పంటల భీమా పథకానికి దూరమైతే దీని గురించి కెసిఆర్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. కాళేశ్వరం, రామప్ప, ప్రాణహిత, పెనుగంగ, బ్యాక్ వాటర్‌తో యేటా పంటలు నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. వీటి గురించి ఎందుకు చెప్పలేదన్నారు.

# పడిపోయిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

## బడ్జెట్ అంచనాల్లో రూ.1.100 కోట్ల లోటు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ద్వారా అధిక ఆదాయం వస్తుందని ఆశలు పెట్టుకున్న ఆ శాఖ అంచనాలన్నీ తల్లక్రిందులయ్యాయి. లక్ష్యాలను అధిక మించాలన్న ఆశలు నీరుగారిపోయాయి. రానురాను రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే రెవెన్యూ క్రమేపీ పడిపోయాయి. భూముల విలువ పెంచడం, అనధికారిక కట్టడాలను క్రమబద్ధీకరించడం వంటి వాటితో భారీగా ఆదాయం వస్తుందని వేసుకున్న లెక్కలు ఫలితానివ్వలేదు సరికదా నెలనెల తగ్గిపోవడాన్ని అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, వ్యవసాయేతర భూముల ద్వారా 15,600 కోట్ల రూపాయలు వస్తాయని బడ్జెట్ అంచనాల్లో పేర్కొంది. అధికారవర్గాల సమాచారం ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెలలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 1,350 కోట్ల రూపాయల మేర మంచి ఆదాయాన్ని నమోదు చేసింది. ఈ ట్రెండ్ డిసెంబరు వరకూ కొనసాగింది. దీని ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబరు వరకూ మొదటి మూడు త్రైమాసికాల్లో 10,731 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు చేరాయి. అయితే జనవరి నుండి ఆస్తుల రిజిస్ట్రేషన్లు తగ్గుముఖం పట్టాయి. జనవరిలో 1,094 కోట్ల రూపాయలు మాత్రమే రాగా, ఫిబ్రవరిలో 1,072 కోట్ల రూపాయలు సమకూరాయి. ఈ నెల మరో వారం రోజుల్లో ముగియనుండగా, ఇప్పటి వరకూ కేవలం 900 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. మిగిలిన వారం రోజులకు అంచనా వేస్తే 1,000 కోట్ల రూపాయలకే పరిమితం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 14,500 కోట్ల రూపాయలు సమకూరుతాయని, ఇది బడ్జెట్ అంచనాల కన్నా 1,100 కోట్ల రూపాయల మేర లోటుగా ఉంటుందని లెక్కకడుతున్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

# సాక్షులుగా 19 మందిని చేర్చిన సిట్ అధికారులు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు ఈ కేసులో సాక్ష లుగా 19 మందిని చేర్చారు. ఇందులో ఎల్‌బి నగర్ వద్ద గల ఆర్ స్క్వేర్ లాడ్జ్‌కు చెందిన యజమాని, అందులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు వున్నారు. ఈ స్కాం కు సంబంధించి ముందుగా వెలుగు చూసింది ఏఈ పరీక్షల ద్వారానే అనడం తెలిసిందే. ఈ నెల ఐదవ తేదీన ఏఈ పరీక్షలు జరగగా అంతకు ఒకరోజు ముందు అం టే నాలుగవ తేదీన ఆర్ స్క్వేర్ లాడ్జ్‌కు డాక్యా నాయక్‌తో పాటు నీలేష్ నాయక్, గోపాల్ నాయక్‌లు ఈ లాడ్జికి వచ్చినట్లు తేలింది. వీరితో పాటు డాక్యా నాయక్ బా వ మరిది రాజేందర్ నాయక్ సహా మరికొందరు వచ్చినట్లు తేలింది. దీంతో లాడ్జి యజమాని, అందులోని ఇద్దరు ఉద్యోగుల వాంగ్మూలం నమోదు చేసిన సిట్ అధికారులు ఈ కేసులో వారిని సాక్షులుగా చేర్చారు. దీంతో పాటు టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకరలక్ష్మిని కూడా సాక్షిగా చేర్చారు. వీరితో పాటు టిఎస్‌పిఎస్‌సిలోని మరికొందరు ఉద్యోగులను సాక్షులుగా పరిగణించారు, కాగా ఈ కేసులో టిఎస్‌పిఎస్‌సిలో ఉద్యోగం చేస్తున్న నలుగురు నిందితులుగా తేలడం గమనార్హం.

ఇంతకు ముందు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌లను అరెస్టు చేయగా తాజాగా సెక్షన్ ఆఫీసర్‌గా వున్న షమీం అనే మహిళా ఉద్యోగిని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా డాటా ఎంట్రీ ఆపరేట ర్‌గా వున్న రమేష్‌లు అరెస్టయ్యారు. ఈ కేసును సిట్ అధికారులు భిన్న కోణాల్లో విచారిస్తుండడంతో మరికొందరు ఉద్యోగుల హస్తం వెలుగుచూసే అవకాశాలు కనిపి స్తున్నాయి. కాగా గత అక్టోబర్‌లో జరిగిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో టిఎస్‌పిఎస్‌సిలో శాశ్వతంగా, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న 20 మంది పరీక్ష రాయగా ఇం దులో ఎనిమిది మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు.

# నయా హిట్లర్‌లా నరేంద్ర మోడీ

## ప్రధాని ప్రతిపక్షాన్ని చూస్తే వణికిపోతున్న పిఎం : కూనంనేని

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం మోడీ ప్రభుత్వ ఫాసిస్టు, నిరంకుశ చర్యలకు నిదర్శనమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. ప్రతిపక్షాలు లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని హతమార్చే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని మండి పడ్డారు.
మోడీని ఉద్దేశించి ఎన్నికల ప్రచారంలో రాహుల్ వ్యాఖ్యలపై సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించినప్పటికీ, అప్పీలుకు నెల రోజుల సమయం ఇచ్చిందని, అయినప్పటికీ హడావుడిగా ఎంపీ పదవికి అనర్హునిగా ప్రకటించడం వెనుక కుట్ర గాది ఉన్నద న్నారు. గతంలో అసోం ముఖ్యమంత్రి అలాగే ప్రధాని మోడీ సైతం రాహుల్ గాంధీని, ఆయన కుటుంబం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేయలేదా?అని ప్రశ్నించారు.

# తొమ్మిదేళ్ల తరువాత డిఎంఇ పోస్టు మంజూరు

- మరో 7 పోస్టుల మంజూరుకు ఆర్థిక శాఖ అనుమతి
- డిఎంఇ కార్యాలయంలో 8 పోస్టుల మంజూరుకు వార్షం ప్రకటించిన టీచింగ్ వైద్యుల సంఘం

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత 9 సంవ త్సరాలకు వైద్యవిద్య విభాగానికి సంచాలకుల పోస్టును మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిఎంఇ పోస్టుతోపాటు మరో 7పోస్టుల మంజూరుకు రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమ తించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జారీ చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డిఎంఇ పోస్టు మంజూరు కావడంతో రాష్ట్రంలోని టీచింగ్ వైద్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు వైద్యవిద్య విభాగంలో పోస్టులను మంజూరు చేయాలని ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభు త్వం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) కార్యాలయంలో మొత్తం 8 పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్( డిఎంఇ) పోస్టుతోపాటు డిఎంఇ(అకడమిక్) అడిషనల్ డిఎంఇ, అడిషనల్ డైరెక్టర్(అడ్మిన్), జాయింట్ డైరెక్టర్(అడ్మిన్), జాయింట్ డైరెక్టర్(మెడికల్), డిప్యూటీ డైరెక్టర్(నర్సింగ్), అసిస్టెంట్ డైరెక్టర్(నర్సింగ్) పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతించింది. త్వరలోనే వీటిలో రెగ్యులర్ అధికారులను నియమించనున్నారు.

**పోస్టుల మంజూరుపై తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం హర్షం**

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాల తరువాత వైద్య విద్య విభాగానికి సంచాలకులు, ఉపసంచాలకులు, అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ పోస్టులు జారీ చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. డిఎంఈలో పోస్టుల మంజూరుతో పరిపాలన సులభతరం అవుతుందన్నారు. ప్రభుత్వం కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థాపిస్తున్న నేపథ్యంలో ఈ ఉత్తర్వులు రావడం శుభసూచక మన్నారు. ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి నిర్ణయం వలన ప్రజలకు మారుమూల ప్రాంతాల్లో స్పెషాలిటీ వైద్య సేవలు చేరువైతాయని తెలిపారు.



## ప్రపంచ శాంతి హైదరాబాద్ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి సుస్థిర భవిష్యత్ హైదరాబాద్ లక్ష్యంగా ఓక్ ఆర్ట్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 5వ తరగతి విద్యార్థులు నడుంకట్టారు. వై వైరాధ్య, ఎస్ రోహిత్‌సాయి, ఎస్ అవ్యుక్త్, ఎల్ అగర్వాల్ వంటి వారు బయోవెపన్స్‌పై అవగాహన కలిగించేందుకు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రపంచ వ్యాప్తంగా శాంతి వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కమ్యూనిటీలలో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చారు. శాంతి, సామరస్యాన్ని ప్రోత్సమించడానికి బాధ్యత కలిగిన యువ నాయకుల పాత్రను నొక్కిచెప్పారు. ఈ ప్రపంచంలో అనేక మంది ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ముందుకు నడిపించాలన్నారు. జీవ, టాక్సిన్ ఆయుధాలు వైరస్, బ్యాక్టీరియా లేదా శిలీంద్రాల వంటి సూక్ష్మ జీవులు మానవులు, జంతువులు, మొక్కల్లోన వ్యాధులు, మరణం కలిగించేందుకు ఉద్దేశ్య పూర్వకంగా ఉత్పత్తి చేసిన మరియు విడుదలయ్యే విష పదార్థాలుగా పేర్కొన్నారు. చేతితో తయారు చేసిన కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా హైదరాబాద్‌లోని అనేక వర్గాలకు బయో వెపన్స్ నుండి తమను తాము ఎలా నివారించుకోవాలో అవగాహన కల్పించేందుకు సృజనాత్మక నైపుణ్యాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రపంచ శాంతి వ్యాప్తి చేయడానికి ముందుకు రావాలని, ఇందుకు వివిధ దేశాల శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులకు లేఖలు రాయాలని కోరారు. ప్రపంచ శాంతి వ్యాప్తికి ఇతర విద్యార్థులు చేతులు కలపడానికివారి పాఠశాలలోని రన్ క్యాంపెయిన్ వంటి వాటిని అమలు చేసి తమ లక్ష్యాన్ని చేరుకునే వారకూ ఈ డ్రైవ్‌న కొనసాగించాలని వారు నిర్ణయించారు.

## ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు: మాణిక్‌రావు ఠాక్రే

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యానికి ఇవి చీకటి రోజులు అని, పార్లమెంటు ప్రక్రియలకు చీకటి రోజులు వచ్చాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే అని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు మధుయాష్కిగౌడ్, మహేష్‌కుమార్‌గౌడ్, రోహిత్‌చౌదరి, కోదండరెడ్డి, నిరంజన్, అజ్మత్ ఫేహీంలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ రాహుల్‌గాంధీ లోకసభ సభ్యత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# ఎన్నికల్లో పోటీకి సిద్ధం.. గల్ఫ్ జెఎసి వ్యూహాలు

## అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా నామినేషన్లకు ఎత్తులు

### గ్రామాలలో రాజకీయ మంతనాలు


**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నికలలో గల్ఫ్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం కావడంతో గల్ఫ్ కార్మికులు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మొత్తంలో నామినేషన్లు వేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. అటు గల్ఫ్ దేశాలలోని ప్రవాసి సంఘాలు, ఇటు తెలంగాణలోని వలస కార్మిక సంఘాలు కలిసి తమ హక్కుల సాధనకు గల్ఫ్ జెఏసిగా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. గల్ఫ్ కార్మికులకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు గత ఎనిమిదన్నర ఏళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. అధికార బిఆర్‌ఎస్ పార్టీ గల్ఫ్ కార్మికుల వారి కుటుంబ సభ్యుల దృష్టిలో మోసం చేసిన పార్టీగా భావిస్తున్నారు. గల్ఫ్ ప్రభావితం ఉత్తర తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు గల్ఫ్ కార్మికుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకొని వ్యూహాత్మకంగా ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు.

**ఉత్తర తెలంగాణలో గల్ఫ్ గాలి వీస్తున్నది..**

తెలంగాణలోని ప్రతి పక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ, వైఎస్సార్‌సిపి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ప్రజాక్షేత్రం నుండి వెళ్లి పాదయాత్రలు, ప్రజల వద్దకు మంచికి, చెడుకు వెళ్లడంతో పాటు ఇతర కార్యక్రమాలు ఎంతగానో చేస్తున్నాయి. మీ జీవితంలో ప్రతీది రాజకీయమే నిర్ణయిస్తున్నప్పుడు మీ భవిష్యత్తు రాజకీయాలు ఎలావుండాలో నిర్ణయించుకోండి అనే నినాదం స్ఫూర్తితో గల్ఫ్ కార్మిక కుటుంబాలు ముందుకు వస్తున్నారు. ఖరీదైన కార్పోరేట్ రాజకీయ శక్తులను అడ్డుకొని సామాన్యులు అధికారం పొందే దిశగా కనీస ఖర్చుతో రాజకీయ అధికారం కోసం ఆలోచన చేస్తున్నారు. పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీ, సాధన కోసం ఎన్నికలను ఎత్తుగడగా ఉపయోగిస్తూ గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీగా నామినేషన్‌లు వేయాలని గల్ఫ్ వర్కర్స్, పొలిటికల్ ఫోరం సమాలోచన చేస్తున్నది. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలో గల్ఫ్ కార్మిక నేతలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చే ఆలోచనను ఉన్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నారై సెల్ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, కోరుట్ల లేదా వేములవాడ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. అలాగే తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిలీస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు జగిత్యాల నియోజకవర్గం నుండి బిజెపి టికెట్టుకై పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

**గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలు 32 వరకు**

గల్ఫ్ వలసలు ఎక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలను గల్ఫ్ కుటుంబాల ఓట్ల ప్రభావాన్ని కొన్ని రాజకీయ పార్టీలు సర్వే ద్వారా గుర్తించాయి. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ టీమ్ ఇందులో ముందు వరుసలో ఉంది. పొలిటికల్ కన్సల్టెంట్ సునీల్, రేవంత్‌రెడ్డి(ఆర్‌ఆర్) టీమ్‌లు గల్ఫ్ ప్రభావాన్ని అంచనా వేసినట్లు సమాచారం. పోలీస్, ఇంటలిజెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వివరాలు సేకరించినట్లు సమాచారం. అన్ని రకాల సర్వేలు గల్ఫ్ కార్మికుల సంఘాల ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలంగాణలో గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలు 32 వరకు ఉన్నాయని తెలిసిందని గల్ఫ్




వలస వ్యవహారాల పర్యవేక్షకులు మంద భీమరెడ్డి తెలిపారు. ఇందులో గ్రేటర్ హైదరాబాద్, ఓల్డ్ సిటీని పరిగణలోకి తీసుకోలేదు. ఓటర్ల సంఖ్య ప్రభావ తీవ్రతను బట్టి నియోజకవర్గాలను రెండు క్యాటగిరీలుగా వర్గీకరించారని ఆయన తెలిపారు. క్యాటగిరీ ఎ లో 14 నియోజకవర్గాలు (25 నుండి ముప్పై ఓటర్ల ప్రభావం) నిర్మల్, ముథోల్, ఖానాపూర్(ఎస్టీ), వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి(ఎస్సీ), ఎల్లారెడ్డిపేట, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్. క్యాటగిరీ బి లో 18 నియోజకవర్గాలు (10 నుండి 20 వేల ఓట్ల ప్రభావం) అదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్ (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, ముక్తాల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలు ఉన్నాయి.

**గల్ఫ్ కుటుంబాల కోటి ఓటు బ్యాంకు**

గల్ఫ్ కార్మికులను మచ్చిక చేసుకోవడానికి ఈ మధ్యకాలంలో తెలంగాణ రాజకీయ నాయకులు గల్ఫ్ దేశాల పర్యటనలు ఎక్కువగా పెరిగినాయి. తెలంగాణ జిల్లాల నుంచి యుఎఈ, కత్తర్, ఓమాన్, బేరేన్, సౌదీ, కువైట్, జిసిసి (గల్ఫ్ కో ఆప్సన్ కౌన్సిల్) గల్ఫ్ దేశాలకు ఉపాధి పొందుతున్న వారు 15 లక్షల నుండి 20 లక్షల మంది ఉంటారు. గత 20 ఏళ్లలో 30 లక్షల మంది గల్ఫ్ నుంచి వాపసు వచ్చి గ్రామాలలో స్థిరపడ్డారు. వీరి కుటుంబ సభ్యులు కలుపుకుంటే ఒక కోటి వరకు ఓటు బ్యాంకు ఉంటుంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చివరి బడ్జెటులోనూ ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. పంజాబ్ రాష్ట్రంలో చనిపోయిన రైతులకు ఆర్థిక సాయం చేసిన సిఎం కెసిఆర్, స్వరాష్ట్ర గల్ఫ్ మృతులకు ఎలాంటి సహాయం చేయలేదు. గల్ఫ్ సంక్షేమ బోర్డుతో పోలిన సమగ్ర ఎన్నారై పాలసీ సంక్షేమానికి ఏటా రూపాయలు 500 కోట్ల బడ్జెటు గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం అనే ప్రధాన హామీలను సిఎం కెసిఆర్ విస్మరించారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ లోక్‌సభ సిట్టింగ్ స్థానాలను 2019లో బిఆర్‌ఎస్ కోల్పోయింది. 2019 నిజామాబాద్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో ఓడిపోవడానికి గల్ఫ్ సమస్యనే ఒక ప్రాధాన కారణమని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 9 ఏండ్లు గడుస్తున్నా సిఎం కెసిఆర్ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతోనే గల్ఫ్ కార్మికులు గల్ఫ్ జేఏసిగా ఏర్పడి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ మంది నామినేషన్లు వేసి పోటీ చేసే ఆలోచనలో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## సంబంధిత పత్రాలతో డిసిపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి

### 27న కోర్టుకు హాజరు కావాలి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై ఎన్నికల పిటిషన్‌ను అమలు చేయడంలో విఫలమైనందుకు తెలంగాణ హైకోర్టు మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) సమన్లు జారీ చేసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి భిక్షపతి ప్రస్తుతం పదవి విరమణ చేసినా ఎన్నికల పిటిషన్‌పై సాక్ష్యాలను నమోదు చేసేందుకు హాజరుకాకపోవడంతో ఆయనపై అరెస్ట్ వారెంట్ అమలు చేయాలని గతంలో జస్టిస్ కె.లక్ష్మ పోలీసులను ఆదేశించారని డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయిన జగిత్యాల నుండి కాంగ్రెస్ అభ్యర్థి, రిటర్నింగ్ అధికారి బిఆర్‌ఎస్ మంత్రికి అనుకూలంగా ఫలితాల షీట్‌ను మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి తరపున న్యాయవాది ధర్మేష్ వాదిస్తూ రిటర్నింగ్ అధికారి రెండుసార్లు హాజరైనప్పటికీ సంబంధిత పత్రాలు సమర్పించడంలో విఫలమయ్యారని మరో రెండు సందర్భాల్లో గైర్హాజరయ్యారని మరోరెండు సందర్భాల్లో గైర్హాజరయ్యారని వాదించారు. పోలీసుల వైఫల్యంపై అసంతృప్తి వ్యక్తంచేసిన న్యాయమూర్తి మల్కాజిగిరి డిసిపితో పాటు సంబంధిత పత్రాలతో మార్చి 27న కోర్టుకు హాజరుకావాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారని తెలిపారు.

### రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దుపై

## భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

### ఇది బిజెపి, మోడీ కుట్ర

### గాంధీభవన్ ముందు మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోకసభ అనర్హత వేటు వేయడంపై నేతలు భగ్గుమన్నారు. గాంధీభవన్ వద్ద ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వంపై, ప్రధాని నరేంద్రమోడిపైనేతలు మండిపడ్డారు. తమ నేతల రాహుల్‌గాంధీకి ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని, అందుకే ఇలాచేస్తున్నారన్నారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారంటూ మండిపడ్డారు. మోడి ప్రభుత్వ దోపిడిని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారన్నారు. రాహుల్‌గాంధీ అనర్హత వేటును సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, సీతక్క, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, మల్లు రవి, మధుయాష్కిగౌడ్, పొన్నంప్రభాకర్, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్‌లు ఖండించారు. ఉదయం సీనియర్ నేత వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో పాటు పలువురు నేతుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఇది ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్‌డే అని, ఇది బిజెపి, మోడిల కుట్రలు అన్నారు.

## ఎసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

### సిసి రోడ్డు బిల్లు చెక్కు గురించి డబ్బులు డిమాండ్

### ఎసిబిని ఆశ్రయించిన గ్రామ సర్పంచ్ భర్త

**సారంగాపూర్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి గ్రామ సర్పంచ్ భర్త ఎడమల లక్ష్మారెడ్డి నుండి రూ.10 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ కె.భద్రయ్య తెలిపారు. రేచపల్లి గ్రామ సర్పంచ్ ఎడమల జయ భర్త లక్ష్మారెడ్డి



పంచాయతి కార్యదర్శి మార విజయలక్ష్మి

ఉపాధిహామీ పథకం కింద గ్రామంలోని తుర్కాశ కాలనీలో రూ.5 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం చేసినారు. నెల రోజుల క్రితం బిల్లుల చెక్కు కోసం పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మిని ఎన్నిసార్లు విన్నవించిన ఆమె నిరాకరించింది. ఇదే విషయంపై అధికారులకు చేరవేసిన ఫలితం లేకపోవడంతో ఈనెల 17వ తారీఖు ఏసిబి డిఎస్పీ భద్రయ్య కలిసి సమస్యను తెలిపారు. డబ్బుల డిమాండ్ విషయం నిజ నిర్ధారణ చేసుకున్న ఏసిబి డిఎస్పీ భద్రయ్య, ఏసిబి అధికారులతో శుక్రవారం ఉదయం 11.00 గంటల ప్రాంతాన లక్ష్మారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.10 వేలు పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మికి ఇస్తుండగా ఏసిబి భద్రయ్య ఆకస్మాత్తుగా విజయలక్ష్మి చేతులో పది వేల రూపాయలు స్వాధీనం చేసుకొని కెమికల్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ రిపోర్ట్ వచ్చినట్లు ఏసిబి డిఎస్పీ భద్రయ్య తెలిపారు. అక్రమంగా రూపాయలు డిమాండ్ చేయడంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటంతో అరెస్టుచేసి కరీంనగర్ ఏసిబి స్పెషల్ కోర్టులో హాజరు పరుస్తామని ఏసిబి డిఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈ ఏసిబి దాడులలో ఏసిబి ఇన్స్పెక్టర్‌లు తిరుపతి, జాన్‌రెడ్డి, రవీంధర్ ఉన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మిని వివరణ అడుగగా సర్పంచ్ భర్త లక్ష్మారెడ్డిని డబ్బులు డిమాండ్ చేయలేదని బలవంతంగా అతను డబ్బులు చేతిలో పెట్టారని ఆమె తెలిపారు. నన్ను కావాలనే చేసారని ఆమె తెలిపారు.

## ట్రూఅప్ చార్జీల భర్తీకి ముందుకొచ్చిన ప్రభుత్వం

### టిఎస్ ఇఆర్సీ చైర్మన్ శ్రీరంగరావు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఏప్రిల్ నెల నుండి అమలయ్యే 2023-24 ట్రూ అప్ చార్జీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్‌ఈఆర్సీ) చైర్మన్ శ్రీరంగరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలకు సంబంధించి 12,718 కోట్ల రూపాయలను వడ్డీతో సహా ఐదు సంవత్సరాల పాటు అందించనుందన్నారు. ఇక నుండి తమ అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకునేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కృషి చేయాలన్నారు. ఇదే సమయంలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం నుండి ఏమీ ఆశించవద్దని చెప్పారు. కాగా అన్ని మతాలకు చెందిన ఆలయాలకు విద్యుత్ బిల్లులు తగ్గించినట్లు వెల్లడించారు. సగటున విద్యుత్ కొనుగోలు 4.39 రూపాయల నుండి 4.29 రూపాయలకు 10 పైసలు తగ్గించామన్నారు. అలాగే అడిషనల్ సర్ చార్జి 9.86 రూపాయలకు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనలు ఇస్తే తాము దాన్ని 0.39 పైసలు మాత్రమే పెంచుకోవాలని ఆదేశించినట్లు తెలియచేశారు. మరోపక్క 16 వేల మెగావాట్ల విద్యుత్‌ను అందించడం మంచిదే కాని, పొదుపుగా వాడుకునేలా వినియోగదారుల్లో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యుత్ వినియోగానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు స్పష్టం చేశారు.

## ఎన్టీపిసిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న తెలంగాణ ప్రాజెక్ట్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ మేరకు శుక్రవారం తెల్లవారు జామున విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. తొలిరోజు ఉదయం వరకూ 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. కొత్తగా నిర్మిస్తునన 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి ఒకటో యూనిట్‌లో సింక్రనైజేషన్ పూర్తి చేశారు. 2017 సంవత్సరంలో దీని నిర్మాణం పనులు మొదలు పెట్టగా, దాదాపు ఐదేళ్ల తర్వాత మూడు రోజుల క్రితం వీటి పనులు పూర్తయ్యాయి. బాయిలర్ లైటప్ చేసిన అనంతరం విద్యుత్ ఉత్పత్తి దశలోకి తీసుకొచ్చారు.

## తెలంగాణలో మరో ఫస్ట్‌ఎయిడ్ శిక్షణా కేంద్రం ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభమైంది. డైరక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ విభాగం దీన్ని మంజూరు చేసింది. ఈ ట్రైనింగ్ సెంటర్ తొలి బ్యాచ్‌ను శుక్రవారం మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ నాయకులు ప్రారంభించారు.

## మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉంటాం: మాణిక్‌రావుఠాక్రే

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** మత్స్యకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రే అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మత్స్యకారుల నేతలతో సమావేశం అయ్యారు. రాష్ట్ర ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు మాకు తెలుసునని అన్నారు. కాంగ్రెస్ కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కాగా మత్స్యకారులకు తెలంగానలో వచ్చే ఎన్నికలలో పది టికెట్లు ఇవ్వాలని మెట్టుసాయికుమార్ ఠాక్రేనుకోరారు.

## సంగారెడ్డి డిఇఒ కార్యాలయంలో ఎసిబి దాడి

### రూ. 50వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన డిఇఒ రాజేష్

**సంగారెడ్డి బ్యూరో మార్చి 24, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా విధ్యాధికారి నాంపల్లి రాజేష్ లంచం తీసుకుంటూ శుక్రవారం అవినీతి నిరోధకశాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మధ్యాహ్నం ఒంటి గంటప్రాంతంలో సంగారెడ్డిలోని డిఇఒ కార్యాలయంలో ఏసిబి అధికారులు పథకం ప్రకారం వల్లపన్ని పట్టుకున్నారు. ఒంటి గంటకు ప్రారంభమైన ఎసిబి అధికారుల తనిఖీలు సాయంత్రం వరకు సాగాయి. ఎసిబి డిఎస్పీ అనంద్ కుమార్



డిఇఒ రాంపల్లి రాజేష్ (ఫైల్)

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డిజిల్లా రాంచెంద్రాపురం మండలంలోని ఒకప్రైవేటు పాఠశాలను ఐసిఎస్‌సి కోరకు ఎన్ఓసి అవసరం ఉండగా, ప్రైవేటు పాఠశాల యామాన్యం దరఖాస్తు చేయగా. ఎన్ఓసి ఇవ్వడానికి డిఇఒ నాంపల్లి రాజేష్ 1లక్ష 10వేలు డిమాండ్ చేయగా, ఇష్టంలేకపోయినా సదరు యజమాన్యం అంగీకరించి, ఎసిబి అధికారులను సంప్రదించిందని డీఎస్పీ తెలిపారు. ఒప్పందం ప్రకారం మొదటి విడతగా 50వేలు ఇవ్వడానికి పాఠశాల ప్రతినిధులు శుక్రవారం డిఇఒ కార్యాలయానికి వెళ్ళీ డిఇఒ అసిస్టెంట్ రామకృష్ణకు ఇవ్వగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రాంపల్లి రాజేష్, అసిస్టెంట్ రామకృష్ణలను నిందితులుగా చేర్చి, కెసునమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలపారు. ఇంకాపూర్తి విచారణ చేయాల్సి ఉందని అన్నారు. ఎసిబి దాడులలో డిఎస్పీ అనంద్‌కుమార్‌తో పాటు ఇన్‌స్పెక్టర్లు నాగేష్, వెంకట రాజు, రమేష్ సిబ్బంది పాల్గోన్నారు. ఎసిబి అధికారుల తనిఖీలు జరుగు తున్న సమయంలో ఆర్‌జెడి విజయలక్ష్మి సంగారెడ్డి డిఇఒ కార్యాలయంలోనే ఉన్నారు. పదవ తరగతి పరీక్షలు వారం అనంతరం జరుగనున్న తరుణ లలో జిల్లా విద్యాధికారి అవినీతి అధికారులకు పట్టుబడటం విషేశం. ఎసిబి తనిఖీలు జరుగుతున్న విషయం తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయులు డిఇఒ కార్యాలయానికి చేరుకొని ఆరాతీయడం కనిపించింది. ఎసిబి దాడులపట్ల అక్కడ ఉన్న ఉపాధ్యాయులు కొందరు స్పందిస్తూ డిఇఒపై చాల అభియోగాలు ఉన్నాయని, ఇప్పుడు సమయం వచ్చిందని పేర్కొనడం విశేషం.

# కమిటీలతో కాలయాపన వద్దు

### పాత పెన్షన్ స్కీమ్ ముద్దు

### పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలి

### కేంద్ర ప్రభుత్వానికి ఎన్ఎంఒపిఎస్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కమిటీలతో కాలయాపన చేయకుండా పాత పెన్షన్ పథకాన్ని అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఎన్ఎంఓపీఎస్) డిమాండ్ చేసింది. కేంద్రం పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు.

శుక్రవారం హైదారాబాద్‌లో తెలంగాణ సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌లతో కలిసి కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం లోక్‌సభలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని 84 లక్షల సీపీఎస్ ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ అమలుపై వచ్చిన వినతుల పట్ల స్పందిస్తూ.. ఆర్థిక బిల్లులో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు నూతన పెన్షన్ విధానంపై ఆర్థిక కార్యదర్శి అధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించడం అనేది కేవలం సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను కమిటీలతో మోసం చేయడమేనని మండిపడ్డారు.

ఈ నెల 16న రాజ్యసభలో ఎంపీ దీపేందర్ సింగ్ హుడా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ కూడా ప్రభుత్వ పరిశీలనలో లేదని లిఃతపూర్వకంగా తెలిపిన కేంద్ర.. ఇప్పుడు సీపీఎస్ ఉద్యోగుల పట్ల కమిటీ ప్రాతిపాదించడం అనేది హాస్యాస్పదంగా ఉందని స్థితప్రజ్ఞ అన్నారు. ఈ ఏడాదిలోనే కర్ణాటక, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, హర్యానాలో పాతపెన్షన్ అమలును పునరుద్ధరించకుంటే తమ పార్టీ ఓడిపోతుందని తెలిసి.. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన తీర్పే వస్తుందని ఊహించి.. ఇప్పుడు కంటితుడుపు చర్యగా కమిటీని ప్రతిపాదించిందని ఆందోళన వ్యక్తం చేశారు.

మొన్న కేంద్ర ప్రభుత్వం డీవోపీటీ అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలంటూ జరుగుతున్న నిరసనల్లో పాల్గొనకూడదని.. నిరసనల్లో పాల్గొన్న ఉద్యోగుల వేతనాల్లో కోతతోపాటు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ప్రకటించిన కేంద్రం.. నేడు సీపీఎస్ ఉద్యోగుల సంక్షేమం కోసం కమిటీని వేయడం హాస్యాస్పదంగా ఉందని స్థితప్రజ్ఞ విమర్శించారు.

పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసి, కార్పొరేట్ల చేతుల్లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షన్ ఫండ్‌ను, రాష్ట్ర ప్రభుత్వాల వాటా, ఉద్యోగుల వాటా కలిపి రూ. 9 లక్షల కోట్ల ఫండ్‌ను తిరిగి చెల్లించాలని ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు.

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే నా దగ్గరున్న సమాచారాన్ని అందిస్తా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే నా దగ్గరున్న సమాచారాన్ని అందిస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. సిట్ విచారణకు సంబంధించి బండి సంజయ్ సిట్ అధికారులకు లేఖ రాసారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో సిట్ ఎదుట శుక్రవారం తాను హాజరు కాలేనని అన్నారు. అతేకాకుండా సిట్ కార్యాలయం నుంచి తనకు ఎలాంటి నోటీసులు రాలేదని పేర్కొన్నారు. ఎంపిగా పార్లమెంటుకు హాజరు కావాల్సిన బాధ్యత తనకు ఉందని, సమావేశాల దృష్ట్యా తాను హాజరు కాలేదన్నారు. సిట్‌పై నాకు నమ్మకం లేదని, సిట్‌ను తాను విశ్వసించడం లేదన్నారు.

నా దగ్గరున్న సమాచారాన్ని సిట్‌కు ఇవ్వదలుచుకోవడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే తన దగ్గరున్న సమాచారాన్ని అందిస్తానన్నారు. మాకు నమ్మకం ఉన్న సంస్థలకే సమాచారం అందించనున్నట్లు తెలిపారు. మీడియా ద్వారా తెలిసిన సమాచారం మేరకు తాను అందిస్తున్నట్లు తెలిపారు.

# భారతదేశంలో చీకటి రోజు

### రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దుపై ఆగ్రహం

### ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారనడానికి ఇదే నిదర్శనం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** భారతదేశంలో ఈరోజు చీకటి రోజు అని రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు సమంజసం కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారం కోసం కులాల పేరిట, మతాల పేరిట చీల్చాలని ప్రయత్నం చేస్తుంటే రాహుల్ గాంధీ భారత జాతికి ఏకం చేసేందుకు భారత జోడో యాత్ర చేపట్టారన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టిన నీవర్‌మోడీ లలిత్‌మోడీని విదేశాల నుంచి వెనక్కి రప్పించడంతో ప్రభుత్వం విఫలమైందని పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దుచేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభు త్వాన్ని ప్రశ్నించే ఎవరికైనా వ్యక్తిగత కక్షలతో ఏ విధంగా ఇబ్బందులకు గురిచేస్తారో చెప్పడానికి రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు నిదర్శనం అన్నారు. వేల కోట్ల రూపాయల కుంభకోణంలో అధికారులు నేరం మోడీ లలిత్‌మోడీలను వెనక్కి రప్పించడంతో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందడంతో పాటు అండగా నిలుస్తున్నారనే భావన వచ్చేలా వ్యాఖ్యలు చేసిన



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో పాటు పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని అన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వ రద్దు చేయడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పొలాస నందయ్య, సీనియర్ నాయకులు గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, రాదాకిషన్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ జీవిగా జన్మించినా నవ్వించే వరమివ్వమని దేవుణ్ణి కోరుకుంటా

2023 నూతన తెలుగు సంవత్సరం శోభకృత్ ఉగాది సందర్భంగా ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు... ఎఫ్ఎన్‌సిసి స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందంను ఘనంగా సత్కరించారు.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య

## 'హాస్యబ్రహ్మ' బ్రహ్మానందం

అతిథులుగా పాల్గొన్నారు.. తొలుత ఎఫ్ఎన్‌సిసి అధ్యక్షుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్, కమిటీ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈసందర్భంగా బ్రహ్మానందంను శాలువా, గజమాలతో సత్కరించారు.. ఈసందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ, ఇవాళ జరిగిన సన్మానంతో హృదయం మొత్తం సంతోషంతో నిండిపోతే... నోరు మూగబోతుంది.. అనే సామెత గుర్తుకొస్తుందన్నారు .ఒక కళాకారుడు రంగస్థలంపై ఎపుడూ అబద్ధాలు చెప్పకూడదని, అంతకు మించిన దుర్మార్గం ఇంకోటి ఉండదన్నారు. నాకు జరిగిన సన్మానం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ఈ వేదిక నుంచి మనస్ఫూర్తిగా చెబుతున్నానని అన్నారు. ఇంత భారీగా ఈ కార్యక్రమం ఉంటుందని అస్సలు అనుకోలేదన్నారు. మన పండగలు పూర్వాపరాలు, హిందువుల సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తూ కళాకారులు చేసిన నృత్యప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.. ఇన్ని కోట్ల మందిని నవ్వించటం నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతం అన్నారు. అందరూ మోక్షం కోరుకుంటారని, అంటే జన్మరాహిత్యం, మరో జన్మ ఉండకూడదు అని. కానీ నేను దేవుడ్ని మోక్షం వద్దు. మళ్లీ మళ్లీ జన్మించాలని, ఆ జన్మల్లో నేను ఏ



జీవిగా పుట్టినా సరే నా తోటి జీవులను నవ్వించే వరం ప్రసాదించమని కోరుకుంటాను అన్నారు. ఉత్తేజ్ రాసిన సన్మానపత్రం చాలా గంభీరంగా ఉందన్నారు. నా హృదయాన్ని తాకిందన్నారు. ఇంతమంది మహామహుల మధ్య గడిపిన ఈ క్షణాలు నాకు ఎప్పటికీ మర్చిపోలేని తీపిగుర్తు అన్నారు.. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. మంత్రి తలసాని మాట్లాడుతూ, గిన్నిస్ బుక్ రికార్డు సాధించి కోట్లాది ప్రేక్షకుల హృదయాల్లో బ్రహ్మానందంగారు స్థానం సంపాదించుకున్నారని అన్నారు.. బ్రహ్మానందంగారు మన తెలుగు చిత్ర పరిశ్రమకు చెందినవారు కావటం మనందరికీ గర్వ కారణం అన్నారు.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, మనకు భౌతికంగా కన్పించే బ్రహ్మానందంవేరు, మానసికంగా శిఖరాగ్రానికి చేరిన బ్రహ్మానందం వేరని అన్నారు. ఆయన చాలా లోతైన వ్యక్తి అన్నారు.. ఎంతో విజ్ఞానం ఉన్న ఉత్తములు అన్నారు.. మానసికంగా ఆయన స్థాయి నుంచి ఎన్నో మెట్లు దిగి ఈ కమెడియన్ పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తుమ్మల రంగారావు, ముళ్లపూడి మోహన్, పి.రాజశేఖరరెడ్డి, కాజా సూర్యనారాయణ, వివిఎస్ఎస్ పెద్దిరాజు, తమ్మారెడ్డి భరద్వాజ, మురళీమోహన్ రావు, శైలజ జుజాల, బాలరాజ్, ఎ.గోపాల్‌రావు, ఏడిద రాజా, వడ్లపట్ల మోహన్, సామ ఇంద్రపాల్‌రెడ్డి, సిహెచ్ వరప్రసాదరావు, సురేష్ కొండేటి, వైవిఎస్ చౌదరి, వేణురాజు, చాముండేశ్వరీనాథ్, ప్రణీత్ గ్రూప్ చైర్మన్ నరేంద్ర, రాహుల్ సిప్లిగంజ్, నటుడు కృష్ణుడు, హైపర్ ఆది, శివారెడ్డి, డాక్టర్ కెవిఆర్ , ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నటి రాగిణి, వందేమాతరం శ్రీనివాస్, ఎఫ్ఎన్‌సిసి పర్చేజ్ కమిటీ చైర్మన్ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'ఏజెంట్' నుంచి 'ఏందే..ఏందే' పాట

యంగ్ అండ్ డైనమిక్ హీరోఅఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ కాంబినేషన్ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'.. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. భారీస్థాయిలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. హిప్ హాప్ తమిళ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఫస్ట్ సింగిల్ మళ్లీ మళ్లీ పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. శుక్రవారం ఈచిత్రం నుంచి 'ఏందే ..ఏందే' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు.ఈ పాట లవ్లీగా రొమాంటిక్‌గా ఉంది.. ఆస్కార్ విజేత చంద్రబోస్ ఈపాటను రాశారు.. తెలంగాణ నుడికారం ఉట్టిపడేట్టు రాసిన పదాలు అద్భుతమైన సొగసును తీసుకొచ్చాయి.. అఖిల్ ఈ పాటలోన కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పిం చారు. అఖిల్ , సాక్షివైద్య కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది..అందమైన విదేశీ లొకేషన్స్‌లో రూపొంది చాలా వండర్‌గాఉంది.. ఈచిత్రం మమ్ముట్టి కీలకపాత్రలోకన్పించనున్నారు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## నందమూరి కళ్యాణ్‌రామ్‌కు ఉత్తమ నటుడిగా ఉగాది పురస్కారం

మహాపురుషుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆరాధ్య దైవం ..తాతగారిలాంటి వారితో నన్ను పోల్చవద్దు..ఆయన స్థాయిని నేను చేరుకోలేను..అని ఎన్టీఆర్ మనుమడు, నందమూరి హరికృష్ణ కుమారుడు నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు.. శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో25వ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం చెన్నై మ్యూజిక్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.. కళ్యాణ్‌రామ్, హాస్యనటుడు ఆలీ, డివివి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.. సంస్థ వ్యవస్థాపకుడు బేతిరెడ్డి శ్రీనివాస్ స్వాగతం పలికారు.. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్



నరసింహన్ పాల్గొన్నారు.. విశిష్ట అతితులుగా ప్రముఖ గాయని పి.సుశీల, నిర్మాత మైత్రి రవి శంకర్, వ్యాపారవేత్త మువ్వా పద్మయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత బాపుబొమ్మ పురస్కారాన్ని నటీమణి ఈశ్వరీరావు, బాపూరమణల పురస్కారాన్ని సినీ దర్శకుడు హన రాఘవపూడి, మహిళా రత్న పురస్కారాన్ని వైద్యరంగానికి చెందిన స్వర్ణలత, నృత్యకారిణి మేనకా పిపి బోరా అందుకున్నారు... ఉత్తమ నటుడి అవార్డును బింబిసార చిత్రానికిగానూ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అందుకున్నారు.. ఉత్తమ నటి అవార్డును నటీమణి సమంత తరపున ఆమె బంధువులు అందుకున్నారు. ఉత్తమచిత్ర అవార్డును బింబిసార ప్రతినిధులు అందుకున్నారు. లతా మంగేష్కర్ పురస్కారాన్ని శ్రీలేఖ, విఎస్ఆర్ స్వామి పురస్కారాన్నా సినిమాటోగ్రాఫర్ వంశీ పచ్చిపులుసు స్వీకరించారు. ప్రముఖ వ్యాపారవేత్త వల్లేపల్లి శశికాంత్, సుభాష్‌చంద్రబోస్ విశిష్ట అవార్డులు, ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ ప్రధాన నిర్వాహకులు రమేష్ జీవిత సాఫల్యపురస్కారాన్ని అందుకున్నారు..

## 'ఏందిరా ఈ పంచాయతీ'



సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు. సరా అండ్‌రస్టిక్ కంటెంట్‌తో వచ్చే సినిమాలకు ఇపుడు ఫుల్ డిమాండ్ ఉంది.. ప్రస్తుతం మేకర్లంతా కూడ తమత మూలాల్లోకి వెళ్లి కథలు రాసుకుంటున్నారు. గ్రామీణ వాతావరణాన్ని తెరపైచూపించేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.. ఆడియెన్స్ సైతం అలాంటి సినిమాలను ఆదరిస్తున్నారు. కమర్షియల్‌గా విజయాన్ని కూడ అందిస్తున్నారు.. ఈ క్రమంలోనే 'ఏందిరా ఈ పంచాయతీ' అనే సినిమా రాబోతోంది.. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్.ఎం నిర్మిస్తున్నారు. ఈ మూవీతో గంగాధర్.టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రంతో భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరోహీరోయిన్లుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ లోగో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ టైటిల్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. ఊరి వాతావరణం, అందులో ఉండే గొడవలు, రకరకాల మనుషుల గురించి ప్రతీకంగా చూపించినట్టు అన్పిస్తోంది.. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్లు, మనుషులు పరిగెత్తటం , వంటివి టైటిల్ పోస్టర్‌లో కన్పిస్తున్నాయి. అంటే ఒక ఊళ్లో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నట్టు తెలుస్తోంది.. కాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్‌సాగర్, సమీర్,విజయ్, చిత్తూరు కుర్రాడు తేజ తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఈవెంట్‌లుక్: తాజాగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కార్యక్రమంలో సౌత్‌స్టార్ భామ హనీ రోస్

## అదే అంతిమ లక్ష్యం

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది. ఈసందర్భంగా కథ, డైలాగులు అందించిన రచయిత శ్రీకాంత్ విస్సా మీడియాతో మాట్లాడారు..



**ఎక్కువగా రవితేజ సినిమాలకే పనిచేస్తుంటారు.. ఆ కిటుకు ఏంటి?**

కిటుకు లేదండి.. మా వేవ్ లెంగ్త్ మ్యాచ్ అవుతుందని అనుకుంటా.. నేను చెప్పే కథ ఆయనకునచ్చుతుంది.. ఇక టైగర్ నాగేశ్వరరావు విషయానికొస్తే..రవితేజగారు ప్రాజెక్టులోకి రాకముందే దర్శకుడు వంశీతో కలిసి ఈ ప్రాజెక్టుకు పనిచేస్తున్నాను.. దానికి నేను మాటల రచయితను.. అంతకు ముందు ఖిలాడి చిత్రంతో రవితేజగారితో కలిసిపనిచేశాను.

**ఇప్పటికే చాలా సినిమాలు రాశారు.. మీ బలం ఏంటి? మీ జర్నీ గురించి ?**

నాకు సినిమాపై మొదటి నుంచి ఇష్టం ఉండేది.. రైటింగ్ అంటే ప్యాషన్ .సినిమాలకు రాకముందే నేను రాసిన రెండు నవలలు పబ్లిష్ అయ్యాయి... ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత కొన్నాళ్లు ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లాను.. తర్వాత సినిమాల్లో పనిచేయాలని హైదరాబాద్‌కు వచ్చాను.. మొదట కొండా కృష్ణంరాజు గారికి ఒక కథ చెప్పాను.. ఆయనకు నచ్చింది. ఆయన చైతన్య దంతులూరి గారికి విన్పించారు.. ఆయనికీ నచ్చింది.. ముందు ఆయన రాసుకున్న కథకి డైలాగులు రాయమన్నారు. అలా బసంతి మూవీకి రాశాను.. అక్కడి నుంచి ప్రయాణం మొదలైంది..

**రావణాసుర జోనర్ ఏంటి? ఎలాంటి కథ?**

రావణాసుర థ్రిల్లర్ మూవీ.. రవితేజగారిసినిమాలో ఉండే ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ,. సాంగ్స్, ఫన్, అన్నిఎలిమెంట్స్ ఉంటూనే మరో డిఫరెంట్ ఎలిమెంట్ ఉంటుంది.

**రావణాసురుడు కొందరు దృష్టిలో హీరో..ఇందులో రవితేజ నెగిటివ్ షేడ్ ఉన్న హీరో అనుకోవచ్చా?**

రావణాసురుడు కొన్ని మంచి లక్షణాలు ఉన్నాయి... అతను తపసున చేశాడు.. వీణ విద్వాంసుడు.. చెల్లెలు అంటే చాలా ఇష్టం.. తన రాజ్య ప్రజలను బాగాచూసుకున్నాడు.. కాంచన లంకను కట్టాడు.

**రవితేజ రచయితకి ఇచ్చే సలహాలు ఎలా ఉంటాయి? ఎలా హెల్ప్ అవుతాయి?**

రావణాసుర కథ ఐడియా రవితేజగారితో డిస్కస్ చేస్తున్నపుడే వచ్చింది. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్ వలనే ఫారియా, రవితేజ గారి మధ్య వచ్చే సీన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చాయి..

**దర్శకత్వం చేయాలని ఉందా?**

దర్శకత్వం చేయాలని ఉంది. అదే అంతిమ లక్ష్యం కదా... కానీ అపుడే కాదు..రచయితగా చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయి.. ప్రస్తుతం రచనపై దృష్టిపెట్టాను.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

కళ్యాణ్‌రామ్‌గారి 'డెవిల్' విడుదలకు రెడీ అయ్యింది.. టైగర్ నాగేశ్వరరావు కి మాటలు రాశాను.. పుష్ప2 కోసం వర్క్‌చేస్తున్నా.. ఇంకొన్ని సినిమాలు చర్చల్లో ఉన్నాయి.

## డాక్టర్ నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా తాజాగా గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఈచిత్రంలో నరేష్‌కు జోడీగా పవిత్రా లోకేష్ నటిస్తున్నారు. మెగా మేకర్ ఎంఎస్ రాజు ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. తెలుగు, కన్నడ, భాషల్లో రూపొందుతున్న ఈచిత్రంలో లెజండరీ ప్రొడక్షన్ బ్యానర్ విజయ కృష్ణ మూవీస్‌ను నరేష్ పున:ప్రారంభించారు.. ఈచిత్రం టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనంగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మళ్లీ పెళ్లి అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఓ అందమైన ఇంటిముందు పవిత్ర లోకేష్ ముగ్గు వేస్తుండగా, సాంప్రదాయ దుస్తుల్లో నరేష్ ఆ ముగ్గు వేయటానికి అనందంగా చూస్తూ కన్పిస్తున్నారు.. ఈ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది.. సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది.. నరేష్,పవిత్ర అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోంది.. సీనియర్ నటి జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. ఈ వేసవిలో సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

## 'యమ డ్రామా' టైటిల్ ఆవిష్కరణ



యముడి పాత్రను సెంటరన ఆఫ్ అట్రాక్షన్‌గా చేసుకుని సోసియో ఫాంటసీ కథాంశంతో వచ్చిన చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి.. ఆ కోవలో అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునేలా యమ డ్రామ చిత్రాన్ని మలిచిన యూనిట్‌కు అభి నందనలు తెలియజేస్తున్నానని ప్రముఖ నటి విజయశాంతి అన్నారు.. ఫిల్మీ మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య , సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ, నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటిస్తున్నారు. టి.హర్షచౌదరి దర్శకత్వం వహిస్తున్నారు.. తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈసినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది.. ఈచిత్రం టైటిల్ లోగోను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీనటి విజయశాంతి ఆవిష్కరించారు.. అనంతరం ఆమె మాట్లాడారు. నేటి ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని యూత్‌ఫుల్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టుగా తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు హర్షచౌదరి, నిర్మాత టి.శివరామకృష్ణారావు మాట్లాడారు. సాయికుమార్, పోసాని, శివన్నారాయణ, వేణు వండర్స్, జెన్ని, గౌతంరాజు నటిస్తున్నారు.

## యూత్‌ను టార్గెట్ చేస్తూ ' రేవ్ పార్టీ'



సినిమాకు నేడు గ్లోబల్ మార్కెట్ ఓపెన్ అయ్యింది.. పాన్ ఇండియా స్థాయి నుంచి పాన్ వరల్డ్ స్థాయికి ప్రాంతీయ సినిమా ఎదిగింది.. దానికి తగ్గట్టుగానే ప్రేక్షకుడి ఆలోచన మారింది.. సినిమాను చూసే కోణం మారింది... మూవీ లవర్స్ అభిరుచికి తగ్గట్టుగానే నేటి తరం దర్శకుడు తెరకెక్కించే చిత్రాల్లో ఆ వైవిధ్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది.. వినూత్నమైన సినిమాను అలరించే ప్రేక్షకుల కోసం వస్తున్న సినిమా రేవ్ పార్టీ.. బోనగాని ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బోనగాని దర్శకత్వ సారథ్యం లో పాన్‌ఇండియాస్థాయిలో తెరకె క్కుతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో చిత్రీకరణ జరుపుకోవటానికి సిద్ధ మైంది.. ఉగాది సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, టైగర్‌నాగేశ్వర్ దర్శకుడు వంశీ, మేజర్, గూఢచారి డైరెక్టర్ శశికిరణ్ తిక్కా, యుఎఫ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ చిత్రంతో క్రిష్ సిద్ధిపల్లి హీరోగా నటిస్తున్నారు.. దర్శకుడు రాజు మాట్లాడుతూ, ఒకే షెడ్యూల్‌లో ఈచిత్రాన్ని పూర్తిచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

## 'నారాయణ అండ్ కో'

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల ప్రస్తుతం చిన్న పాపిశెట్టి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం టైటిల్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి నారాయణ అండ్ కో అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హీరో, అతని కుటుంబాన్ని పరిచయం చేస్తోంది. ఇది ఒక విలక్షణ మైన కుటుంబ కథా చిత్రం.. ఆమని, దేవిప్రసాద్ ఇద్దరు అబ్బాయిల తల్లిదండ్రులుగా నటించారు. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ పార్ట్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది..



# మురికివాడ పిల్లలకు చదువు బాట..



వలసొచ్చిన కుటుంబాలకు నీడనిచ్చే బస్తీలవి.. ఇక్కడ కనీస సౌకర్యాల సంగతి సరేసరి. చాలా మందికి సరైన ధృవీకరణ పత్రాలుండవు.. ఆధార్ కార్డులంటే అసలే తెలియదు.. దాంతో బడికి దూరమై, భవిష్యత్తు భారమై.. సాగిపోతున్న బాలల్ని గుర్తించి చదువు బాట పట్టిస్తోంది చైల్డ్ రైట్స్ అండ్ యూ(క్రై) సంస్థ.

అది హైదరాబాద్ గబ్బిలాలపేట బస్తీ. మొన్నటివరకూ అక్కడి పిల్లలు బడికెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వచ్చేది. దాంతో చదువు ఆపేసి తల్లిదండ్రులతో పాటే పిల్లలూ చెత్త ఏరడానికి వెళ్లేవారు. ఆ పరిస్థితిని గుర్తించారు చైల్డ్ రైట్స్ అండ్ యూ(క్రై) సంస్థ వాలంటీర్లు హిమబిందు, మంజుల, సునీల్.. చిన్నారుల పరిస్థితిని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇరవై మూడేళ్ల తర్వాత అక్కడో పాఠశాలను ప్రారంభించేలా చేశారు. ఉపాధి కోసం పక్క రాష్ట్రాల నుంచి వలసొచ్చిన కుటుంబాలెన్నో హైదరాబాద్‌లోని గబ్బిలాలపేట, జవహర్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్, గిరిప్రసాద్ నగర్, శాంతి నగర్ వంటి మురికివాడల్లో నివసిస్తున్నాయి. ఈ కుటుంబాల్లో పిల్లల సంఖ్య ఎక్కువే. వీరిలో చాలామంది పది పన్నెండేళ్లు నిండినా బడి మొహం చూసింది లేదు. ఆధార్‌తో సంబంధం లేకుండా స్కూల్ అడ్మిషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నా వారిని ఏ పాఠశాలా చేర్చుకోలేదు. ధ్రువపత్రాలూ, ఆధార్‌కార్డులూ లేకపోవడం వల్లే వారికి అడ్మిషన్ దొరకలేదని తెలిసి హిమ బృందం ఓ చిన్నపాటి సర్వే చేస్తే.. అలాంటివారు చాలామందే ఉన్నట్లు తేలింది. రోజు కూలీపై ఆధారపడేవారు.. ఆఫీసుల చుట్టూ తిరగలేక వాటినే వద్దనుకోవడంతో వచ్చింది సమస్య అని గుర్తించి.. అధికారుల సాయంతో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించారు. బస్తీ నుంచి ఉన్నత పాఠశాలలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు తిరిగేలా తోడ్పాటు అందించారు. ఈచర్యల వల్ల బడిమానేసిన యాభై ఒక్కమంది చిన్నారులు మళ్లీ చదువుకోగలుగుతున్నారు. ఇది కేవలం ఒక బస్తీ కథ మాత్రమే. ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో హిమబిందు లాంటి వాలంటీర్లు నలభై ఆరువేలమంది దేశవ్యాప్తంగా క్రై కార్యకలాపాల్లో పనిచేస్తున్నారు.

**పాలసీల రూపకల్పనలో....** బాల్యవివాహాలకు బలైపోతున్న బాలికల్నీ, బాలకార్మికులుగా బతుకీడుస్తున్న పసివాళ్లనీ, చెత్త కుప్పలమధ్యే జీవితాన్ని వెళ్లదీస్తున్న చిన్నారుల జీవితాల్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా సాగుతోంది క్రై సంస్థ. ఎయిర్‌లైన్స్‌లో పనిచేసే రిప్పన్ 1979లో తన ఆరుగురు స్నేహితులతో యాభై రూపాయల పెట్టుబడితో ఈ సంస్థని ప్రారంభించారు. క్రైకు గత పదేళ్లుగా పూజా మార్వా సిఇఒ. ప్రస్తుతం 19 రాష్ట్రాల్లో 102 స్థానిక ఎన్జీవోలతో కలిసి పనిచేస్తోందీ సంస్థ. 1991లో ఈ సంస్థ కార్యకలాపాలు తెలంగాణలో ప్రారంభమయ్యాయి. ఇది బాలల హక్కులు రక్షణకోసం పనిచేసే అంతర్జాతీయ సంస్థలతోనూ కలిసి నడుస్తోంది. ఉచిత నిర్బంధ విద్యను అందించే వాయిస్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో కీలకభాగస్వామం తీసుకుంది. నీతి ఆయోగ్, చిన్న పిల్లల హక్కులు రక్షణపై వేసిన సబ్‌కమిటీలోనూ, మరికొన్ని సెంట్రల్ అడ్వైజరీ బోర్డుల్లోనూ పనిచేస్తూ.. ప్రభుత్వాలు పిల్లలకోసం తీసుకొచ్చే పాలసీల రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తోంది.



**విజయగాథలెన్నో...** క్రై ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా చిన్నారుల జీవితాలను తీర్చిదిద్దింది. తెలుగు రాష్ట్రాల్లో ఆ సంఖ్య వేలల్లో ఉంది. వారిలో కోల్‌కతాకు చెందిన పాయల్ ఒకరు. చదువు మధ్యలో మానేసిన ఆమెను బడిలో చేర్చడమే కాదు. తన ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించింది ఈ సంస్థ. అదే ఆమెను కుంగ్‌ఫూ ఛాంపియన్‌గా మార్చింది. ఆర్థిక పరిస్థితులు కుమార్‌ని చదువు మధ్యలో మానేసేలా చేస్తే క్రై సంస్థ ఇచ్చిన భరోసా మిలటరీ పోలీస్ క్యాడెట్‌గా ఎంపికయ్యేలా చేసింది. ఆడపిల్ల ఇంటికి భారమంటూ చదువు వద్దన్న తల్లిదండ్రులను ఒప్పించి ఆ అమ్మాయిని చదివించే బాధ్యత తీసుకుంది క్రై సంస్థ. అప్పటి ఆ చిన్నారి ఇప్పుడు ఏరోనాటికల్ ఇంజినీర్‌గా మరెంతో మందికి స్ఫూర్తినిస్తోంది. లాతూర్‌కి చెందిన చిన్నారి పెళ్లికూతురు ఆశ.. క్రై ఇచ్చిన మద్దతుతో తనలాంటి బాలికా వధువు భవిష్యత్తుకి రక్షణ కల్పించే పోలీసుగా ఎంపికైంది. ఇలాంటి విజయగాథలెన్నో ఈ సంస్థ ఖాతాలో లెక్కలేనన్ని ఉన్నాయి. మరి ఇవన్నీ చేయడానికి నిధులెలా అంటారా? మంచి పని చేసేటప్పుడు అందరి మద్దతూ తప్పక ఉంటుందంటారు పూజ.

**ప్రముఖ సంస్థలతో కలిసి...** ఈ సేవా కార్యక్రమాల నిర్వహణ నిధులెలా అంటారా? మంచి పని చేసేటప్పుడు అందరి మద్దతూ తప్పక ఉంటుందంటారు పూజ. ప్రాంతాల వారీగా పిల్లల సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రాజెక్టులను రూపొందిస్తారు. ఈ కార్యక్రమాల అమలుకి అవసరమైన నిధుల సేకరణకోసం.. ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లూ, సోషల్ వెంచర్లూ, కార్పొరేట్ సంస్థల సాయం తీసుకుంటారు. అలా.. హీరో, హెచ్‌డిఎఫ్‌సీ, మార్క్స్ అండ్ స్పెన్సర్స్, పిఎన్‌బి మెట్‌లైఫ్, మైక్రోసాఫ్ట్ వంటి ఎన్నో సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. ❑

# రోమాలకు లేజర్ ట్రీట్‌మెంట్ !



ముఖం మీద అవాంఛిత రోమాలు ఉంటే ముందుగా అవి ఎంత మందంగా ఉన్నాయో చూడాల్సి ఉంటుంది. సాధారణంగా మహిళల్లో పై పెదవి పైనా, బుగ్గలపైనా, గడ్డంపైనా, పొత్తి కడుపుపైనా దట్టంగా వెంట్రుకలు ఉంటే దానిని 'హిర్సుటిజం' అంటారు. వీటినే మనం అవాంఛిత రోమాలుగా పిలుస్తుంటాం.

అయితే దీనికి తగిన చికిత్స తీసుకునే ముందు ఆ సమస్య ఎలా వచ్చిందో తెలుసుకోవాలి. సాధారణంగా పిసిఓఎస్, హార్మోన్ల అసమతుల్యత వల్ల సమస్య వస్తుంటుంది. కాబట్టి థైరాయిడ్ టెస్ట్, అల్ట్రాసౌండ్ స్కాన్. హార్మోన్లకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా అసలు కారణం తెలుసుకోవచ్చు. ఒకవేళ హార్మోన్ల అసమతుల్యత వల్ల సమస్య వచ్చిందంటే ఒకవైపు అందుకు సంబంధించిన చికిత్స తీసుకుంటూనే అదే సమయంలో లేజర్ హెయిర్ రిమూవల్ పద్ధతిని ఆశ్రయించవచ్చు. అవాంఛిత రోమాలు తొలగించుకోవడానికి లేజర్ హెయిర్ రిమూవల్ అనేది సురక్షితమైన పద్ధతి.

అయితే లేజర్ ట్రీట్‌మెంట్ ద్వారా వెంట్రుకలను ఒక్కసారి తొలగించుకునే వీలుండదు. ప్రతి సెషన్ 20 మంది 30 శాతం హెయిర్ పోతుంటుంది. అలా పలు సెషన్లు చేయించుకున్న తర్వాత దట్టంగా ఉన్న హెయిర్ కాస్తా పలుచగా మారుతుంటుంది. అలాగే హెయిర్ మొత్తం పోయి షేవ్ చేసినట్టుగా మారే అవకాశం ఉండదు. సెషన్స్ అన్నీ అయిపోతే బేబీ మొత్తం పోయి షేవ్ చేసినట్టుగా మారే అవకాశం ఉండదు. సెషన్స్ అన్నీ అయిపోతే బేబీ హెయిర్‌లాగా ఉంటుంది. హార్మోన్ల అసమతుల్యత ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం లేజర్ ట్రీట్‌మెంట్ చేయించుకోవడం వల్ల ఉపయోగం ఉండదు.

ఇక అవాంఛిత రోమాలు తొలగించుకోడానికి ఉన్న మరొక పద్ధతి ఎలక్ట్రాలసిస్. ఈ పద్ధతిలో ఎలక్ట్రిక్ కరెంట్ సన్నటి వైర్ ద్వారా వెంట్రుక మొదట్లోకి చొప్పిస్తుంటారు. దాంతో ఆ వెంట్రుక నశిస్తుంది. కానీ, దీని ద్వారా నొప్పి ఉండడంతో పాటు చర్మ రంధ్రాలు వాపుకి గురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, లేజర్ హెయిర్ రామూవల్ అనేది సురక్షితమైన పద్ధతి. ❑

ఆరోగ్య భాగ్యం

# ఆస్థా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇది దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి. దీన్నే 'ఉబ్బసం, చైల్డ్‌హ్యుడ్ ఆస్థా అని అంటారు. (జాంఖియల్ ఆస్థా ప్రపంచవ్యాప్తంగా 262 మిలియన్స్ ప్రజలు ఆస్థాతో ఎఫెక్ట్ అయినారు. యు.ఎస్‌లో 7 మిలియన్ల మంది, ఇండియాలో 1.5-2 కోట్ల మంది ఆస్థా బాధితులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 12% మంది ఆస్థాబాధితులే ఇది నూటికి 5-15 సంవత్సరాలలోపు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. జనాభాలో వీరి శాతం 15.20% ఉంది.

శ్వాస నాళాలు ఇన్ఫెక్షన్, వాపు మూలంగా పూర్తిగా సంకోచించి శ్లేష్మం (కఫం) ఎక్కువగా తయారై ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా మారడాన్ని 'ఆస్థా' అంటారు.

**కారణాలు :** 1. జెనిటిక్ కారణాలు : ఇంట్లో కాని, వంశంలో కాని ఎవరికైనా ఆస్థా ఉంటే పిల్లలకి వచ్చే అవకాశముంది. 100 రకాలే జీన్స్ ముఖ్యంగా 2,5,6,12,13 క్రోమోజోమ్‌ల వల్ల జెనిటిక్ ఆస్థా, ఎలర్జీస్ వస్తాయి.

2. ఎలర్జీస్ : దుమ్ము, ధూళి, పూల పుప్పొడిలు, జంతువుల వెంట్రుకలు, మలమూత్రాఉ, నల్లులు, టిక్స్, ఆహార పదార్థాలు, ఘాటైన వాసనలు, పరిశుభ్రత, బూజులు మొదలైనవి.

3. ఇన్ఫెక్షన్స్ - సైనసైటిస్, జలుబు, చెవి, ముక్కు, గొంతువ్యాధులు, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్, ఫ్లూజ్వరం అంటువ్యాధులు.

4. వృత్తులు : కొన్ని బొగ్గు, ఆస్‌బెస్టాస్, గనుల్లో పనిచేసే కొన్ని వృత్తి పనివారిలో సామాన్యంగా కన్పిస్తుంది.

5. పారిశ్రామీకరణ : అర్బన్ ఏరియాలో లైఫ్ స్టయిల్ ఫ్యాక్టర్స్, వాయు, శబ్ద కాలుష్యాలు, పేదరికం, జనసమర్థ్యమున్న మురికి వాడలు, గాలి వెలుతురు లేని ఇరుకైన ఇండ్లు, పరిశ్రమల కాలుష్యం.

6. ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్ : పొగ త్రాగడం, పీల్చడం, వాతావరణంలో మార్పులు, చల్లని వాతావరణం, వర్షాలు, మురికి కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడం, అధిక ఉష్ణోగ్రత, వ్యర్థపదార్థాలు, చెత్త చెదారాలు మొదలగువి.

7. మానసిక వత్తిళ్ళు, శ్రమ, స్ట్రెస్, మానసిక వ్యాధులు

8. పోషకాహారలోపాలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల్లో ఆస్థా వచ్చే అవకాశముంది.



9. కొన్ని రకాల మందుల వల్ల ముఖ్యంగా ఆస్పిరిన్, పెయిన్ కిల్లర్స్, కార్టికో స్టీరాయిడ్స్, మందుల రియాక్షన్స్, కొన్ని రకాల మందులు పడకపోవడం వల్లకూడా ఆస్థా వస్తుంది. ❑

# ఆహ్లాదకరమైన ఇండోర్ మొక్కలు



పని ఒత్తిడి నుంచి దూరం కావడానికి చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే బాగుంటుంది. ప్రస్తుతం ఏ ఆఫీస్ డెస్క్ చూసినా మొక్కలతో అందంగా అలంకరించేస్తున్నారు. ఈ క్రమంలో తక్కువ నీటిని పీల్చుకుంటూ, సూర్యరశ్మి అవసరం లేని ఇండోర్ మొక్కలకు ఉన్న ప్రాధాన్యతైతే చెప్పనవసరం లేదు. వాటికి మరింత సొబగుల్ని అద్దుతూ ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు కుండీలను తయారీదారులు తీసుకువస్తున్నారు. బుజ్జిబుజ్జి సైజుల్లో బాతులు, కుందేళ్లు, ఏనుగుల ఆకారంలో ఉన్న ఈ కుండీలు చూడముచ్చటగా ఉన్నాయి కదూ. ఆఫీసు డెస్కులను తగ్గట్టుగా వస్తున్న ఈ మీనియేచర్స్ మిమ్మల్నీ ఆకట్టుకున్నాయా మరి..















చెలి చిట్కా

వంకాయరంగు.. కూర పూర్తయ్యే సరికి మారి పోతుంది. అలా కాకూడదంటే రెండు చుక్కల నిమ్మరసం పిండండి. రంగు మారదు, అదనపు రుచి కూడా. ❑

# చైత్రం నిత్య నూతనం

అన్నీ మాసాలలో మొదటిది చైత్రమాసం 'ఋతూనాం కుసుమాకరాం' అని భగవానుడు స్వయంగా తానే వసంత ఋతువునని భగవద్గీతలో చెప్పుకున్న వసంత ఋతువులో తొలిమాసం చైత్రమాసం. సంవత్సరానికి తొలి మాసం కూడా. చైత్రమాసం అనగానే మనకి ఉగాది 'శ్రీరామనవమి గుర్తుకొస్తాయి. అవే కాదు, దశావతారాలలో మొదటిది అయిన 'మత్స్యావతారం, యజ్ఞ వరాహమూర్తి జయంతి, సౌభాగ్యగౌరీ వ్రతం వంటి విశిష్టమైన రోజులెన్నో ఈ మాసంలోనే ఉన్నాయి. అలా చైత్ర మాసం సంవత్సరానికి మొదటి నెలగా మాత్రమే కాక, అనేక ఆధ్యాత్మిక, పౌరాణిక విశిష్టతలు కలిగిన మాసం కూడా. ఈ మాసంలో చంద్రుడు పౌర్ణమి నాడు చిత్ర నక్షత్రంతో కూడి ఉంటాడు. సూర్యుడు కూడా మొదటిరాశియైన మేషరాశిలో సంచరిస్తున్నాడు. చైత్ర శుద్ధ పాడ్యమి-ఉగాది నుంచి చైత్ర శుద్ధనవమి వరకూ వసంత నవరాత్రులు. సంవత్సరంలో మనం మూడుసార్లు నవరాత్రులు జరుపుకుంటాము. మొదటిది చైత్రమాసంలో వచ్చే వసంత నవరాత్రులు, రెండవది భాద్రపదమాసంలో వచ్చే గణపతి నవరాత్రులు, సంవత్సరంలో మొదటగా వచ్చే వసంత నవరాత్రులని ప్రజలంతా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. ఈ నవరాత్రులలో లలితాదేవిని కూడా ఆరాధించాలి. అంతేకాకుండా ఈ తొమ్మిది రోజులూ రామాయణాన్ని పారాయణ చేసి, నవరాత్రుల చివరి రోజున సీతారాముల కళ్యాణం ఎంత వైభవంగా చేసి చూసి తరిస్తారు. రామాయణానికి ఈ వసంత నవరాత్రులకి ఎంతో అవినాభావ సంబంధం వుంది. రామాయణంలోని ఎన్నో ముఖ్యఘట్టాలు ఈ తొమ్మిది రోజులలో జరిగాయి. రాముడు జన్మించినది మొదలు, వనవాసానికి వెళ్లటం, దశరథుని మరణం, సీతాపహరణం, రావణుని సంహారానంతరం సీతారాములు అయోధ్యానగరానికి చేరటం, శ్రీరామపట్టాభిషేకము వంటి ఎన్నో ముఖ్యమైన సంఘటనలు ఈ చైత్రమాసంలో జరిగాయి. 'చైత్ర శుద్ధ విదియ' నాడు బాలచంద్రుడిని బాలేందు వ్రతం అని పూజిస్తారు. చంద్రునికి నూలుపోగు అని విదియనాటి బాలచంద్రునికి కొత్త నూలుపోగు అని సమర్పిస్తారు. చంద్రుడు జ్ఞానప్రదాత ఆయనకీ నూలుపోగు సమర్పించి మనకి జ్ఞానాన్నిమ్మని కోరుతారు. 'చైత్ర శుద్ధ తదియ' డోలాగౌరీ వ్రతం,, సౌభాగ్య శయన వ్రతం, ఆ రోజున పార్వతీపరమేశ్వరులను దమనంతో పూజించి, డోలోత్సవం నిర్వహిస్తారు. చవితితో కూడిన తదియ రోజున ఈ ఉత్సవం చేస్తారు. పార్వతీ దేవి శివుడిని భర్తగా పొందటం కోసం తపస్సు చేసినప్పుడు , చైత్ర శుద్ధ తదియనాడు ఆ తపస్సు ఫలించింది. సీతాదేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్టు తెలుస్తోంది సౌభాగ్యాన్ని, పుత్రపౌత్రాదులను, భోగభాగ్యాలను ప్రసాదించే ఈ వ్రతాన్ని స్త్రీలు ఆచరిస్తారు. ఈ రోజు మత్స్య జయంతి కూడా - శ్రీ మహావిష్ణువు మత్స్యావతారమెత్తి సోమకుణ్ణి వధించి, వేదాలను రక్షించిన రోజు. 'చైత్ర శుద్ధ పంచమి' లక్ష్మీదేవి భూలోకానికి వచ్చిన రోజు మరియు నాగులను కూడా ఈ రోజు పూజించాలి. అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, శంఖ, కులిక, పద్మ, మహాపద్మ అనే మహానాగులను పూజించి, పాలు, నెయ్యి, నివేదించాలి. అశ్వములను కూడా ఈ రోజు పూజించాలి. శ్రీ మహావిష్ణువు అవతారాలలో హయగ్రీవావతారం కూడా ఒకటి. ఈ రోజు శ్రీరామ రాజ్యోత్సవం అనగా రాముల వారికి పట్టాభిషేకము జరిగిన రోజు. శ్రీరామ పట్టాభిషేకము చేయించిన మంచిది. ఒకవేళ చేయలేకపోయినా, శ్రీరామాయణంలో రామపట్టాభిషేకము ఘట్టము పారాయణము చేయడం మంచిది. 'చైత్ర శుద్ధ నవమి' శ్రీరామనవమి శ్రీమహావిష్ణువు తన పూర్ణావతారము అయిన శ్రీరామునిగా అవతరించిన రోజు. ఈ రోజు ఊరూరా, వాడవాడలా శ్రీసీతారాముల కళ్యాణం చేస్తారు. నూతన సంవత్సరంలో సీతారాముల కళ్యాణం జరిగిన తరవుతాతే ప్రజలు తమ ఇంట వివాహాది శుభకార్యాలు తలపెడతారు. వాల్మీకి రామాయణం ప్రకారం జన్మించిన సంత్సరం వికంబినామ సంవత్సరం. 'చైత్ర శుద్ధ ఏకాదశి' వరూధిన్యేకాదశి, కామద ఏకాదశి అని అంటారు.

- నెట్లట్ల సునీత

ఆధ్యాత్మికం

# కుటుంబ నియమాలు కావాలి !

ప్రతి కుటుంబానికి కొన్ని నియమాలుండాలంటున్నారు నిపుణులు. వీటిని అందరూ పాటించేలా అలవాటు చేసుకొంటే.. పెద్దవాళ్లు మాత్రమే కాదు. పిల్లలకూ క్రమశిక్షణ అలవడుతుంది. కుటుంబ విలువలనూ నేర్చుకొని పాటించడం మొదలుపెడతారు.



కొన్ని కుటుంబాల్లో పెద్దవాళ్లు నిద్రలేచిన వెంటనే పక్క దుప్పట్లు మడతపెట్ట కుండానే పడకగది నుంచి బయట కొస్తారు. వారిని పిల్లలు అనుసరి స్తారు. ఆ తర్వాత వీటిని యథావిధిగా సర్దడానికి ఆ ఇంటి ఇల్లాలికి మరో పది నిమిషాలు కావాల్సి వస్తుంది. మరికొందరు ఉదయం నేర్చుకుంటారు. ఇది పలు అనారోగ్యాలకు దారి తీస్తుంది. అందుకే ప్రతి కుటుంబానికి కొన్ని నియమాలుండాలి. వాటిని అందరూ పాటించడానికి ప్రయతినస్తే చాలు.

**వీటిని :....** నిద్ర లేచిన వెంటనే దుప్పట్లు మడిచి, బెడ్‌సర్దాలి. ఉదయాన్నే కాలకృత్యాలు తప్పనిసరి. పెద్దవాళ్లకు మర్యాద ఇవ్వాలి. గట్టిగా అరిచి మాట్లాడం, గొడవలు పెట్టుకోవడం వంటివి ఉండకూడదు. భోజనం అందరూ కలిసి చేయాలి. ఒకరికొకరు సాయం చేసుకోవాలి. బెడ్‌పై ఆహారాన్ని తీసుకోకూడదు. ఫోన్, లాప్‌టాప్ వంటివాటిని రాత్రి తొమ్మిది తర్వాత వినియోగించకూడదు. సమయంలోపు హోంవర్క్ పూర్తిచేయాలి. భోజనం చేసే సమయంలో గ్యాడ్జెట్స్‌కు దూరం సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. టివి చూడటానికి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకోవాలి. పెద్దవాళ్లు చెప్పే ఆలోచన, సలహాలను చిన్నవాళ్లు వినాలి. పిల్లలకు తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించాలి. అందరూ తీసిన వస్తువు తీసిన చోట పెట్టాలి. వీలైనంతవరకు ఎవరి పనులు వాళ్లు సొంతంగా చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఈ నియమాలను ముందు గదిలో ఛార్ట్‌గా తయారు చేసి అంటించండి. ఇంటిల్లపాది వీటిని కఠినంగా కాకుండా అందరూ సమానంగా, ఇష్టంగా అము చేసేలా చూస్తే చాలు. మార్పు సాధ్యమే. ❑

# ముత్యాలు మెరుపు నిలిచేలా !



కాలంతో పాటు ఫ్యాషన్లు మారడం సహజం. కానీ, ఎన్నేళ్లు గడిచినా వన్నె తరగని ట్రెండ్ ముత్యాలదే. మగువల మనసు దోచే వీటిని భద్రంగా ఉంచుకోవడ మెలానో చూద్దామా!

- కొనేటప్పుడు నాణ్యమైన ముత్యాలను ఎలానూ ఎంచుకుంటారు. అప్పుడే వాటిని ఎలా భద్రపరచాలో దుకాణదారుల్ని అడిగి తెలుసుకోగలిగితే మేలు. ముత్యాల నగలు వాడకం అయ్యాక.. వాటిని కొన్నప్పుడు ఇచ్చే వెల్వెట్ బాక్సులోనే భద్రంగా పెట్టేస్తే సరి. అయితే వాటిని లోపల పెట్టే ముందు మెత్తటి పొడివస్త్రంతో తుడవాలి. దీనివల్ల తేమ, కనపించకుండా పేరుకున్న దుమ్ము వంటివి పోతాయి. తిరిగి వాటిని ఉపయోగించేప్పుడు కూడా సిల్క్ వస్త్రంతో ఓ సారి పాలిష్ చేయాలి. అప్పుడే అవి కాంతిమంతంగా కనిపిస్తాయి.
- మేకప్ ఇతర అలంకరణ పూర్తిగా అయ్యాకే ముత్యాల నగల్ని వేసుకోవాలి. లేదంటే పరిమళాలు, ముఖానికి రాసుకునే క్రీముల్లోని రసాయనాల ప్రభావం ముత్యాలపై పడుతుంది. దాంతో అవి వాటి సహజ మెరుపుని కోల్పోతాయి.
- అతివేడి ముత్యం తన సహజత్వాన్ని కోల్పోయేలా చేస్తుంది. వీటిని నీటితో శుభ్రం చేయాలనుకున్నప్పుడు క్లోరిన్ కలిపిన నీటిని ఉపయోగించొద్దు. పూర్తి ముత్యాల నగలు కాకుండా బంగారం, వెండి నగల డిజైన్లలో అమరి ఉన్న ముత్యాలను శుభ్రం చేసేప్పుడు అమోనియాతో తయారు చేసిన క్లీనర్‌లను ఉపయోగించొద్దు. ఇవి ముత్యాలకు మెరుపునే కాదు.. నాణ్యత కోల్పోయేలా చేస్తాయి. ❑







BREZZA

E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS:** TELANGANA STATE: **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: **ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: **ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: **SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.